

# ఎదగని మనసులు

## మాదిరెడ్డి సులోచన

Y.M.R.C.
SULLURPET.
A87

లక్ష్మీసదన్ దేదీప్యమానంగా వెలుగుతోంది. చిన్న చిన్న బల్బులు వెలిగి, ఆరి పోతున్నాయి. బయటికంటే ఇంట్లో ఇంకా ఆడంబరముగా ఉంది. హాల్లో వందమంది ఒకేసారి భోజనాలుచేసే ఏర్పాటు చేశారు. హాలు మధ్యగా బల్లలువేసి తెల్లటి దుప్పట్లు పరిచారు. తళతళలాడే గాజు పాత్రలు అమర్చారు. చిన్న గరిటలు, కత్తులు, ఫోర్క్‌లు అమర్చారు. తెల్లని యూనిఫారమ్ ధరించిన యువకులు నిశ్శబ్దంగా తమ పనులు చేసుకు పోతున్నారు.

పై అంతస్తులో హిమబిందు ముస్తాబవుతోంది. బొట్టు సరిదిద్దుకుంటుండగా, హేమలత వచ్చింది గదిలోకి.

"బిందూ! ఇంకా నీ ముస్తాబు పూర్తి కాలేదా?"

"మమ్మీ! నేను నలుపు, ఈ పింక్ కలర్ చీర కట్టుకుంటే ఇంకా నల్లగా కనిపిస్తాను కదూ!"

హేమలతకు పద్దెనిమిదేళ్ళ కూతురు పసిపిల్లలా కనిపించింది. వంగి నుదురు ముద్దు పెట్టుకుంది.

"ఎవరన్నారే నువ్వు నలుపని!"

"పోమ్మా! నాకు తెలియదా? నీ ముందు చూడు నల్లగా, అందవిహీనంగా కనిపిస్తానో" అన్నది తన చేతిని తల్లి చేతికి ఆన్చి.

పక పక నవ్వింది హేమలత.

"పిచ్చి తల్లీ అందం అంటే ఒక రంగేనేమిటే?"

"కాదా మరి! నీకే రంగు కట్టుకున్నా బావుంటుంది." బుంగమూతి పెట్టింది.

"నీ ఫీచర్స్ యెంతో బావుంటాయంటారమ్మా. రంగు చూడ

గానే కొట్టవచ్చినట్టు కనిపించే మాట నిజమే. కాని మనిషి అందం మనసు, ప్రవర్తనలో కూడా కనిపిస్తుంది."

"పోమ్మా. నన్ను మరిపించాలని చూస్తావు."

"లేదమ్మా! నిన్ను నువ్వు యెప్పుడూ న్యూన పరుచుకోకు. ఇప్పుడు బాధ దేనికి? పెళ్ళికొడుక్కు నచ్చావు." అన్నది కొంటెగా.

"ఊ...." సిగ్గు పడింది.

"హేమా! తల్లి, కూతుళ్ళ ముస్తాబు ముగిసిందా, లేదా?" రాజారామ్ వచ్చాడు గదిలోకి.

"రాజా! మీ అమ్మాయితో యెలా? ఎక్కడయినా స్కిన్ డ్రై చేస్తే బిందుకు చేయించండి." అన్నది నవ్వుతూ భర్త కోటు అందకుని.

"మా అమ్మాయికేం బంగారు బొమ్మ. నువ్వే పిం ముద్దవు." అతను దగ్గరగా వచ్చి కూతురిని చూచి తృప్తిగా త వంకించాడు.

"బిందూ! యు అర్ మార్వలెస్."

అప్పుడు కాస్త తృప్తి చెందింది హిమబిందు. రాజారామ్ షర్టు, టై స్టాండ్‌పై వేశాడు.

"హేమా! బుష్‌షర్టు ఉంటే ఇలా ఇవ్వు."

"లేచి ముఖం కడుక్కోండి."

"ఏం? నేను ఫ్రెష్‌గా లేకపోతే పిల్లనివ్వరా?" లేచి అతన సింక్ దగ్గరకు వెళ్ళాడు. టవల్ బుష్‌షర్టు తీసుకుని అతని వెనుకా వెళ్ళింది. సింక్ ముందున్న అద్దములోంచి వారి ప్రతిబింబాలు క పించాయి, బిందుకు.

"ఎంత అందమైన జంట." అనుకుంది. మళ్ళీ ఆ ముఖాన్ని మేఘచ్ఛాయలు ఆవరించాయి. పిల్లలు తల్లి తండ్రుల ఉంటారంటారు. తనకు యెవరి పోలిక రాలేదు.

"అమ్మా!"



"ఏమిటి బిందూ?" అక్కడినుండే అడిగింది.

"నువ్విలా రా."

షర్టు, టవల్ భర్త భుజంమీద వేసి వచ్చింది. బిందు కళ్ళల్లో యెన్నో సంశయాలు.

"అమ్మా! నాకు ఒక్కమాట నిజం చెబుతావా?"

"నీ దగ్గర అబద్ధం యెందుకు చెబుతాను తల్లీ."

"నేను నిజంగా మీ స్వంత బిడ్డనేనా?"

ఈసారి నవ్వలేక పోయింది. కూతుర్ని పరీక్షగా చూచింది. చటుక్కున మరోసారి ఆమె బుగ్గలు ముద్దు పెట్టుకుంది.

"రంగు రానంత మాత్రాన ఇంత సంశయిస్తారా? పిచ్చి తల్లీ." ఆప్యాయంగా భుజాలు పట్టి దగ్గరకు లాక్కుంది.

"నా డ్రస్సు నలిగిపోతుంది." తల్లిని దూరం త్రోసి మళ్ళీ అద్దముముందు వెళ్ళి నిల్చుంది. హేమలత క్రిందికి వచ్చింది. ఆమె మనసు ఆరాటంగా ఉంది. కూతురి మనసులో నుండి ఈ కాంప్లెక్స్ యెలా తీసి వెయ్యాలో అర్థం కావటం లేదు.

"హేమా!" భుజంమీద చెయ్యి పడేసరికి భర్త వంకకు తిరిగింది.

"అమ్మాయి మళ్ళీ ఏమయినా అన్నదా?"

"ఊ...." అన్నది.

"హేమా! ఈ పెళ్ళి ఇంత త్వరగా నిశ్చయము యెందుకు చేశానో తెలుసా?"

"మంచి సంబంధం పోతుందని."

"ఉహూ....ఇలారా...." డ్రాయింగ్ రూమ్‌లోకి లాక్కుపోయాడు ఆమెను. అతని ముఖం గంభీరంగా ఉంది. కళ్ళల్లో నీళ్ళు సుడులు తిరుగుతున్నాయి.

"రాజా!"

"విను హేమా! నాకో చెల్లి ఉండేది చనిపోయిందని చెప్పాను గుర్తుందా?"

"అదేమిటండీ జమున ఫొటోలు చూశాగా."

"అ జమున చచ్చిపోలేదు...." అతని కంఠము రుద్ధమయింది.

"బతికే ఉందా?"

"అ....దానికిదే కాంప్లెక్స్. తన నలుపు నాణ్యమయిందా, కాదా, మొగవారిని ఆకర్షిస్తుందా, లేదా అనే అన్వేషణలో దాని జీవితమే ఫక్కదారులు పట్టింది. అందుకే బిందు మనము చెప్పినట్టు వినే తరుణంలో పెళ్ళి చేస్తున్నాను."

"రాజా...." ఏమో అడగబోయింది.

"అమ్మగారు లేరా?" బయట యెవరిదో మాట వినిపించింది. చటుక్కున భర్త కళ్ళు ఒత్తింది.

"సావకాశంగా మాట్లాడుకుందాము. గెస్ట్స్ వస్తున్నారు. మీరు ఆప్‌సెట్ అవకండి." అప్యాయంగా అతని భుజము నిమిరి బయటకు వచ్చింది.

"ఏమే....మీ కింకేం పని దొరకలేదా? అ పసిదానికి పెళ్ళేమిటే?" కుశల ప్రశ్నలు లేకుండానే విరుచుకుపడింది కళమ్మ.

"పోట్లాడటానికి చాలా సమయముంది. ప్రయాణం కులాసాగా సాగిందా అక్కా?"

"ఏం ప్రయాణమో....హర్షవర్ధన్ మద్రాసునుండి వచ్చాడు. చెల్లికి వివాహము నిశ్చయమయింది రారా అంటే 'నాన్‌సెన్స్ పిన్నికి మతిలేదు.' అన్నాడే." మళ్ళీ మొదటికే వచ్చింది.

"అబ్బో! అప్పుడే అంత పెద్దవాడయ్యాడా? ఎనిమిదేళ్ళ క్రితం చూచిన చూపే."

"సామాను యెక్కడ పెట్టిస్తావే?"

"మీ కూతురి గదిలోనే పెట్టిస్తానే అక్కయ్యా. నాపై అది పోసుకుందురు." అన్నది నవ్వుతూ.

"బిందు గదిలో పెట్టండిరా...." నౌకరుతో చెప్పింగి హేమ.



"మీ అయన లేడా?"

"నేను లేకుండా పార్టీ యెలా అవుతుంది వదినా!" రాజారామ్ బయటికి వచ్చాడు.

"ఏమయ్యో! నిన్ను చూస్తేనే పెళ్ళికొడుకులా ఉన్నావు. ఇప్పుడే అ పసిపిల్లకు పెళ్ళేమిటి!"

"ఏదో మంచి సంబంధం వచ్చింది. అనుకున్నప్పుడు మనకు అనుకూలమయినవి దొరకవద్దా? అన్నయ్య రాలేదేం?" ఇద్దరూ అక్కడే ఉన్న కుర్చీలు లాక్కుని కూర్చున్నారు!

"అయన నన్ను పెళ్ళి చేసుకోలేదు, అ బిజినెస్‌ను పెళ్ళి చేసుకున్నాడు. ఇంతకీ పెళ్ళికొడుకు యెలా ఉంటాడు?"

"అందుకే ఈ పార్టీ ఏర్పాటు చేశాను. మన వారందరూ చూస్తారనే. హేమా మీ అక్కయ్యకు టీ, కాఫీ...."

"ఏమొద్దు, కాస్త ముఖం కడిగి, తల దువ్వుకుంటాను." పైకి వెళ్ళిపోయింది.

"అతిథులు వచ్చే వేళయింది. మరోసారి అన్నీ చూడు, నేను పోర్టికోలో ఉంటాను." రాజారామ్ వెళ్ళిపోయాడు బయటికి.

హేమలత ఆలోచిస్తూ నిలబడి పోయింది. తనకు బిందు ఒక్కర్తే కూతురయితే, తన అక్కకు హర్షవర్ధన్ ఒక్కడే కొడుకు. తమ తండ్రికి తామిద్దరే కూతుర్లు. అయన యాత్రలు చేస్తున్నారు. అంటే ఈ వివాహము తలపెట్టినందుకు యెంత గోల చేసేవాడో. అయనకు బిందు అంటే పంచప్రాణాలు.

మరి అందరు అన్నారంటే ఆశ్చర్యం ఏముంది. పదిహేడు పూర్తి అయి పద్దెనిమిదిలో అడుగుపెట్టిన బిందు, ఇంకా పసితనము వదలనట్టే ఉంటుంది. బిందు లేకుండా రాజారామ్ దంపతులు బయటికి వెడితే, పెళ్ళయి, రెండు మూడేళ్ళు గడిచాయేమో అనుకుంటారు. ఇద్దరూ పసిమి ఛాయతో మిస మిసలాడుతూ ఉంటారు. రాజారామ్ అందగాడు. హేమను చూడగా, చూడగా రంగు తప్పితే ఏంలేదు

అనిపిస్తుంది. ఆ దంపతుల అనురాగపు పంట బిందు. సా ఛాయలో, తండ్రి అందాలు పునికి పుచ్చుకుంది. ఆ పిల్ల తల్లి, తం లను చూచి, తన అందం వారితో పోల్చి బాధ పడుతుంది. నిజా బిందు చాలా అందమయింది. స్వీట్ సెవెంటీన్ అంటారే, ఆ వ సులో ఉందేమో, మరింత ఆకర్షనీయంగా కనబడుతుంది.

# 2

బంధువులూ, వరుని తరపు వారు భోజనాలు కాగానే వె ళ్ళిపోయారు. వధూ వరులు, ఇంటివారు మిగిలిపోయారు.

"ఇక వస్తానండీ...." వరుడు మురళీకృష్ణ రాజారామ్ ద రకు వెళ్ళాడు.

"తొందరేం? నా పని అయ్యాక డ్రాప్ చేస్తాను. పై కూర్చుని విశ్రాంతి తీసుకో." అన్నాడు.

దూరమునుండి హిమబిందు తండ్రిని, మురళీకృష్ణను చూ ఒక నిట్టూర్పు విడిచింది. అందగాడు, అజానుబాహుడు అయి మురళీ కూడా తండ్రిముందు వెల వెల బోతున్నాడు అనుకుం మురళిది ఒక ఛాయ తక్కువే.

"బిందూ! మురళికి ఒక్క కాండీ, ఏదిష్టమో కనుక్కు ఇవ్వమ్మా." హేమ హెచ్చరించింది. బిందు పైకివెడుతూ, ఒకసా పైకి రమ్మన్నట్టు అతని వంక చూచింది. అతను మెల్లగా ఆమె అనుసరించాడు.

"అబ్బాయిది మంచి కళగల ముఖమే." అన్నది కళమ్మ.

"మీ అమ్మాయితో చెప్పు." నవ్వింది హేమ. ఆఖరి మె మీద నిలబడి వెనక్కి తిరిగి తల్లిని చురుకుగా చూసింది బిందు. వె కాల మురళి ఉండటమువల్ల ఏమనలేక పోయింది. ఇద్దరూ బిం కోసము ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డ్రాయింగ్ రూమ్‌లోకి వెళ్లార



"మీ ఉడ్ బిని చూస్తే అసూయగా ఉందే." అన్నారు స్నేహితురాండ్రంతా.

"ఐ. ఏ. ఎస్. అంటే మాటలా!"

"కలుపుగోలుగా మాట్లాడుతాడే."

"ఒక సంవత్సరం ఢిల్లీలో ట్రైనింగ్ అవ్వాలట కద."

"పెళ్ళి ట్రైనింగ్ తరువాతటనా!"

రక రకాల ప్రశ్నలు వేశారు.

"ఒక్క కాండీ....ఏదిలేదే."

తలెత్తి చూచింది. మురళి నవ్వుతున్నాడు. అతని నవ్వులో ఏదో ప్రత్యేకత కనిపిస్తుంది.

"ఏం కావాలి?" అన్నది.

"నేను అడిగింది ఇస్తారా?"

అతని వంక చురుగ్గా చూచి, కళ్ళు దించుకుని అతని యెదురుగా సోఫాలో కూర్చుంది.

"మీరు ఇవ్వకపోయినా తీసుకునే హక్కు నాకుందనుకుంటాను." లేచి వచ్చి, చటుక్కున ఆమె ముఖం, చేతులలోకి తీసుకుని పెదవులు, నుదురు, కళ్ళు చుంబించాడు. ఆమె శరీరం కంపించసాగింది. అతను ఆమె ప్రక్కనే కూర్చున్నాడు. ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుని, తన జేబులో ఉన్న చిన్న ఉంగరము తీసి ఆమె వ్రేలుకు పెట్టాడు.

"థాంక్స్."

"ఎందుకు?"

తలెత్తి చూచింది. అతని కళ్ళు కొంటెతనముతో మిల మిలలాడుతున్నాయి.

"మీరు అని యెందుకంటారు?"

"మనది కొద్దిపాటి పరిచయమేగా."

"కొద్దిపాటి పరిచయముతోనే కొంటెపనులు చేస్తారా!"

"అప్పే కొంటె పనులకు పురికొల్పింది మీ....సారీ. నీ

"నేనా?"

"ముమ్మాటికి నీవే. మీనాల్లా కదలాడే ఆ కళ్ళూ, దొ
పండ్లలాంటి ఆ పెదవులు."

రెండు చేతులతో ముఖం దాచుకుంది.

"ఇదిగో....ఇలా చూడు." ఆమె చేతులు మృదువుగా
పించాడు. అతని మోచేతిలో ముఖం దాచుకుంది.

"షర్టుకంతా బొట్టు అంటుకుంది. అందరూ...." టక్కు
అతని నోటిపై చేయి మూసింది. అతనా చేతిని అలాగే పట్టు
పెదవులకు తాకించుకున్నాడు.

"ఉత్తరాలు రాస్తావు కదూ?"

"చదివే తీరిక ఉంటుందా?"

"నేను తీరికలేని పనులు చేస్తానని చెప్పానా?"

"మీరు చెప్పలేదు. మీ అక్క ఒకటే పొగడ్త, మా తమ్ము
యెప్పుడూ చదువుతూ ఉంటాడని" అన్నది. ఆ మాటలలో అసూ
కనిపించింది. 'చిన్నది' అనుకున్నాడు.

"ఇక ముందు నీ ఉత్తరాలకే మొదటి ప్రాముఖ్య
ఉంటుంది."

"రోజు కొకటి రాస్తాను."

"థ్యాంక్స్." అన్నాడు. మళ్ళీ ఓ రెండు నిమిషాలు ఇ
మధ్య మౌనంగా దొర్లిపోయాయి.

"మరి నాకేం బహుమతి లేదా?"

"మీరు అడుగుతారని నాకేం తెలుసు! నా ఉంగరాల
చిన్నవి. మీ చిటికెన వ్రేలుకు కూడా సరిపోవు."

"ఉంగరమే ఇవ్వాలా?"

ఇద్దరి కళ్ళు కలుసుకున్నాయి. అతని కళ్ళల్లో కదిలే భావా
ఆమెను కదిలించి వేశాయి. అతని కళ్ళల్లోని అభ్యర్థనను గు



చింది. నెమ్మదిగా లేచి, అతని బుగ్గమీద అంటీ, అంటినట్టు తన పెదవుల్తో తాకి, తన గదిలోకి పారిపోయింది. మురళి నవ్వుకున్నాడు. అయిదు నిముషాలు చూచాడు. ఆమె రాలేదు. మెల్లగా లేచాడు.

"బిందు లేదా మురళీ?" హేమలత వచ్చింది.

"గదిలో ఉంది."

"మంచి పిల్లే. ఒంటరిగా వదిలి వెళ్ళిందా?"

"ఇప్పుడే వెళ్ళింది ఆంటీ." అన్నాడు.

"మురళీ...." ఆమె కంఠము బొంగురు పోయింది.

"ఏమిటి ఆంటీ?" ఆదుర్దాగా అడిగాడు మురళి.

"బిందుకు ఏం తెలియదు మురళీ. ఒక్కతే కావటం వల్ల దాన్ని గట్టిగా బెదిరించలేక పోయాము. కొంచెము పెంకితనము, మరికొంత అమాయకత్వము...."

"మరేం పరవాలేదు ఆంటీ. వీళ్ళే రేపు మనకు జీవితసత్యాలు చెబుతారు. అంకుల్ పని అయిపోయిందా?"

"అయినట్టే. వేడి కాఫీ కావాలట. నువ్వూ తీసుకుందువురా."

"నో థాంక్స్."

హేమలత వెళ్ళిపోయింది. అతను నెమ్మదిగా హిమబిందు గదిలోకి వెళ్ళాడు.

"హిమా...."

ఆమె నవ్వుతూ యిటు తిరిగింది. ఆమెకు ఏదో కొత్తగా ఉంది. అందరూ బిందే అంటారు.

"నాకు క్రొత్త పేరు పెట్టారే."

"అందరు పిలిచే పేరుతో పిలువటం నా కిష్టము లేదు."

"మీరు మళ్ళీ యెప్పుడు వస్తారు?"

"........................"

"వినిపించ లేదా?"

"నా పేరు 'మీరు' కాదు."

ఆమె కొద్దిగా తల వంచింది. అతను దగ్గరగా వెళ్ళి, గడ్డం పట్టి పైకి యెత్తాడు ముఖం.

"ఏది పిలువు ...."

"ఉహూ...."

"పిలిచేవరకు ఇక్కడే ఉంటాను."

"ఊ....కృష్ణా...."

అమాంతము ఆమెను రెండు చేతులతో లేపి, అర్ధంగ యెత్తుకున్నాడు.

"అమ్మో—" కేక వేసింది.

గదిలోకి రాబోయిన రాజారామ్ నవ్వుతూ వెనక్కు తిరిగాడు.

"మురళీ...."

మురళీకృష్ణ బయటికి వచ్చాడు. అందరూ అతన్ని సా నంపుతూ బయటికి వచ్చారు. తల్లి, పెద్దమ్మ మధ్యలో నిల్చుని కాస్త వెనక్కు జరిగి మూతి ముడిచి వెక్కిరించింది. అతను త నట్టే జవాబు చెప్పేవాడు. అందరూ తన వైపే చూడటంతో వె బోయాడు. కారు కదిలాక చెయ్యూపాడు. కారు కనుమరుగు అయ్యే వరకు అక్కడే ఉన్నారు. కారు వెళ్ళిపోగానే వెనుతిరిగారు. హేమ లత ముఖంలో అలసట కనిపిస్తూంది.

"అక్కా! కబుర్లు రేపటికి వాయిదా వేద్దాం, నాకు చా నిదుర వస్తుందే." అవులిస్తూ వెళ్ళిపోయింది.

కళమ్మ, బిందు గదిలోకి వెళ్ళారు. ఆమె బట్టలు మార్చుకు రాగానే ఆమె వడిలో వాలిపోయిండి బిందు.

"పెద్దమ్మా! హర్షను తీసుకు రావద్దూ!"

"రేపు వెళ్ళి పంపిస్తానులే. మీరు ఒక్కొక్కరే ఉండి కోర రాని కొయ్యలుగా తయారవుతున్నారే."



"హర్షను కొరుకుతావా పెద్దమ్మా."

"ఈ మాటలనే కొరుకరాని కొయ్యలంటారు." వంగి నుదురు ముద్దు పెట్టుకుంది.

"పెద్దమ్మా! మీ ఊళ్ళో క్లబ్బుందా?"

"ఉన్నా వెళ్ళే తీరిక యెవరికి ఉంటే, మీ పెదనాన్నకు ఇల్లు పట్టదు. అన్నీ చూచుకు రావాలి." అన్నది తన శ్రమనంతా మాట లలో వ్యక్తం చేయాలని చూస్తూ.

"పెదనాన్న మీ అత్త కొడుకా పెద్దమ్మా?"

"కాదమ్మా, మా మేనమామ కొడుకు."

"మరి మొన్నో పుస్తకము చదివాను పెద్దమ్మా. రక్తసంబం ధము ఉన్నవారితో దాంపత్య జీవితము సుఖంగా ఉండదట కద."

"ఏమోనే తల్లీ కలికాలము. మేము ఆనందంగానే ఉన్నాము."

"మీది ఎక్సెప్షన్ కావచ్చుగా."

"చాల్లేవే. మన దక్షిణాదిన, ప్రతివారు మేనరికం చేసేవారు. ఇప్పుడు డబ్బుతో ముడిపడుతున్నాయి బంధాలు. కట్నాల గోల వచ్చి మేనరికాలు మరుగున పడ్డాయి."

"అది కాదు...."

"ఏది కాదు. నిద్రొస్తుందే...." అవులిస్తూ నిదురలోకి జారి పోయింది.

దుప్పటి లాక్కుని తనూ పడుకోబోయింది. డ్రస్సు మార్చు కోలేదని గుర్తుకు వచ్చింది. బద్దకంగా ఉంది. కాని తల్లికి కోపం వస్తుందని లేచి చీర, జాకెట్టు విప్పేసి; నైట్‌గౌన్ వేసుకుని పడు కుంది.

హేమలత, కళ అక్క, చెల్లెండ్లే కాదు. ప్రాణ స్నేహితులు కూడా. వారికి తల్లి చిన్నప్పుడే పోయినందుకు చాలా దగ్గరయ్యారు. మేనమామ కొడుకును చేసుకుని, తండ్రి దగ్గరే ఉంటుంది కళ. హేమలత ఎం. ఏ. పాసయి లెక్చరరుగా చేస్తూంది. ఆమె భర్త

రాజారామ్‌ది పెద్ద కుటుంబము. అతను ఆఖరివాడు. అతని తరువాత
పుట్టిన అమ్మాయి చనిపోయిందని అత్తగారు కంట తడిపెట్టుకోవటం
హేమకు బాగా గుర్తు. అక్కకో కొడుకు, చెల్లికో కూతురు. అందుకే
అపురూపము. రాజారామ్ చాలా ప్రోగ్రెసివ్‌గా ఆలోచిస్తాడు. ఆచరణలో
చూపిస్తాడు. కూతురి పెళ్ళి యెందుకో త్వరగా చేయాలని పట్టు
పట్టాడు. హేమలతకు అతనికి యెదురుచెప్పే అలవాటు లేదు. అతను
చేసిన పనులేవి ఇంతవరకు అవక, తవకగా లేవు. అతను చేసిన ఏ
వ్యాపారములోను ఇంతవరకు నష్టము రాలేదు. అదికాక ఆమెకు
గృహ నిర్వహణ విషయాలలో చాకచక్యం లేవు. నల్గురు అతిథులు
వస్తున్నారంటే ఆయనను అడగంది ఏమీ చేయలేదు. పుట్టింట్లో
చదువు, షికార్లు, అత్తింట్లో ఉద్యోగము, భర్తతో తిరగడం అంతే.
అన్ని విషయాలు అతనే చూచుకుంటాడు. కొందరాడవాళ్ళు ఇంటి
పనులు చేసుకోక పోయినా, చీరలు, నగలు కొనమంటే బ్యాంకులు
ఖాళీ చెస్తారు. ఈమెకు అదీ రాదు. కొత్త బట్టలు, నగలు వస్తు
ఆయనే యెన్నిక చేసి తెస్తాడు. తెచ్చినప్పుడు మాత్రము 'బాగున్నాయి
రాజా.' అని ఓ కాంప్లిమెంటు పారేస్తుంది.

పుట్టింటికి వెడితే కళమ్మ కొంటుంది. అది హేమల
సంసారము.

* * *

ఉదయము లేవగానే విజయవాడకు ఫోన్ చేసి ఉన్నపళంగ
రమ్మని హర్షవర్ధన్‌కు చెప్పింది హేమలత.

"అక్కా! నీకూతురికి సెలవులే. ఇద్దరూ సినిమాకో, సి
చూడటానికో వెళ్ళండి. నాకు స్పాట్ వ్యాల్యుయేషన్ ఉంది." ముఖ
కడుగుతూ చెప్పింది హేమలత.

"నీకు తీరికెప్పుడని...." విసుక్కుంది. చెల్లెలు వెళ్ళిపోయా
ఇంట్లో సామాన్లు అస్తావిస్తంగా పడి ఉన్నాయని ఓ మారు కలయ
చుట్టింది.



"పెద్దమ్మా! అవన్నీ పనివారు చేస్తారు. మనము సినిమాకు
దదాము పదవే." బిందు మారాము మొదలు పెట్టింది.

"పనివారు చేస్తారని ఇదిగో ఇల్లు అడవిలా పెట్టింది మీ అమ్మ.
ంత సంపాదిస్తేనేం ఆడదానికి ఇల్లు దిద్దుకోవటం తెలియకపోయాక.
ప్పుడా ఉద్యోగం లేకపోతే బ్రతుకలేరా!" మధ్యాహ్నము వరకు
దో ఒకటి గొణుగుతూనే ఉంది.

"హేమలతమ్మ దగ్గర కాబట్టి చేశాము. ఈ అమ్మదగ్గర
క్క రోజు చెయ్యలేం" అనుకున్నారు పనివారు.

"వదినా! ఇంకా స్నానము కాలేదా?" భోజనానికి వచ్చి
డిగాడు రాజారామ్.

"ఇదిగో, నీకు డబ్బు తేవడం తెలుసు. హేమకు ఉపయోగం
లియదు. ఈ కొంప బాగుపడేది యెప్పుడు? ఓ మొగ నలుసుంటే
దలు వస్తుందన్న ఆశ ఉండేది."

రాజారామ్ నవ్వేశాడు. అతనికి తెలుసు భార్య బలహీనత.
మెను అన్నా లాభం ఉండదని తెలుసు. మిగతా విషయాలలో
మెకు ఆమే సాటి.

"పోనీ లెండి వదిన అభిరుచి, ఆసక్తి లేని విషయాలు ఆమె
త్తిన యెందుకు రుద్దాలి? త్వరగా స్నానము చేసి రండి. నాకు
ంపు ఆకలిగా ఉంది. బిందు లేదా?"

"పైనుందేమో...."

అతను పైకి వెళ్ళాడు. ముఖాన పుస్తకం పెట్టుకుని హాయిగా
దురబోతూంది. వెళ్ళి దగ్గరగా కూర్చున్నాడు. నిజంగా పసితలము
వలని కూతుర్ని చూస్తే ప్రేమ పెల్లుబికింది. ఆప్యాయంగా తల
మురుతూ కూర్చున్నాడు.

"నాన్నా! నేనెవరి పోలిక! మీఇద్దరిలా లేను." బుంగమూతితో
శ్నించినట్టు ఫీలయి ఉలికి పడ్డాడు. ఆలోచనలు సుళ్ళు తిరిగాయి.
"అన్నయ్యా! నేను యెవరి పోలిక! మీరంతా పచ్చని పసిమి

చ్ఛాయలో ఉన్నారు నేనెందుకు నల్లగా ఉన్నాను?" జడలు వెనక్కు వేసుకుని వచ్చింది జమున.

"నువ్వు నలుపని యెవరన్నారు?" నవ్వుతూ తీసివేయాల చూచాడు.

"ఒకరనాలా చూడు...." తన చేతిని తెచ్చి అతని చేతి పెట్టింది.

"అది కాదు జమునా! నీ అంత పొడువు జుట్టు యెవరికయి ఉందా? మనిషికో అందము ఇస్తాడు...."

"చాల్లే అన్నయ్యా. జుట్టు లేకపోతే సవరము కొంటాని రంగు యెలా?"

"ఇప్పుడు దానికి బాధ లేదు. ఎన్నో అలంకార సాధ లున్నాయి."

"అన్నయ్యా! నిజంగా నాకు పెళ్ళి కాదా!"

"ఎవరన్నారు?"

"అత్తయ్య అంటుంది."

"అంతా అబద్ధం. నీకేమమ్మా అందంగా ఉన్నావు. నే అత్తను అడుగుతాను ఉండు." అన్నాడు రాజారామ్. ఆ తరువా అత్తను కోప్పడ్డాడు. పిల్లలతో క్రూరమైన పరిహాసము ఆడవ హెచ్చరించాడు.

"అత్తను అంటావుగాని, నా స్నేహితురాళ్ళు కూడా అం రన్నయ్యా."

"వాళ్ళకు అందమంటే ఏమిటో తెలియదు జమునా. న నాణ్యమయింది అంటారు." అని ఓదార్చాడు. ఆ తరువాత విషయాలే మరిచి పోయాడు. జమునకు సంబంధాలు రాసాగే ఒక్కటీ ఇష్ట పడదు జమున. ఆమె అంతర్యము అర్థం కాలేదు.

రాజారామ్ తన స్నేహితుడిని తీసుకు వచ్చాడు. అ మంచి పర్సనాలిటీతో, చూపరులనిట్టే ఆకర్షిస్తాడు. పి. ఏ. చేసి



పెద్ద ఫర్మ్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. అందరికి నచ్చింది. జమున యెప్పటి పాటే మొదలు పెట్టింది. తల్లి, తండ్రి విసుక్కున్నారు. అప్పటికే ఇరవై నాల్గో ఏడు నడుస్తూంది.

"నాతో చెప్పు జమునా! అతనికేం తక్కువ?" లాలనగా అడిగాడు రాజారామ్.

"రంగు తక్కువ!"

"జమునా!"

"అవునన్నయ్యా! నాకు పచ్చని పసిమిచ్ఛాయగల వరుడు లభి స్తేనే పెళ్ళి చేసుకుంటాను."

"ఏమిటే ఆ పొగరు! అబ్బాయి నీ కంటే తెలుపే. నల్లని దానవు నువ్వే ఒంకలు పెడితే వాళ్ళేమనాలి!" తల్లి గంయామంది.

"నువ్వూరుకో అమ్మా...." తల్లిని ఊరడించబోయాడు.

"ఏమిటిరా, ఊరుకో-ఊరుకోమంటావు. జయంతుడు దిగి వస్తాడు నీచెల్లెలి కోసము." ఆమె విసురుగా వెళ్ళిపోయింది.

తల్లి బాధ తెలుసు. రోజుకు, రోజు జమున ముఖంలో మృదుత్వము, ఆకర్షణ తగ్గి పోసాగింది. ముఖం ముదురుగా కనిపి స్తోంది. మెల్లిగా నచ్చ చెప్ప వచ్చు అనుకున్నాడు.

వీరందరూ ఆలోచనల్లో ఉండగానే ఒక రోజు ఇంట్లో ఉన్న నగలన్నీ తీసుకుని పారిపోయింది జమున. పరువు అంటే ప్రాణం పెట్టేతండ్రి జమున చచ్చిపోయిందని బంధువులకు చెప్పి, కర్మకూడా చేశారు. వెళ్ళుతూ జమున రాజారామ్‌కు ఉత్తరం రాసింది.

అన్నయ్యా!

నా కోర్కె పిర్రిగా ఉండొచ్చుకాని, దాన్ని జయించ లేక పోయాను. నన్ను తెల్లని వాడు వరించడా అన్న బాధ ఉండేది. అది హాస్పేన్ తీర్చాడు. అతను నన్ను హృదయ పూర్వకంగా ప్రేమించాడు. మేం బొంబాయి వెడుతున్నాము. నాకు కట్నం ఇచ్చేవారుగా, అందుకని నగలు తీసుకు పోతు

న్నాను. హాస్పేస్‌ను చూస్తే నా నిర్ణయము తప్పు కాదని నువ్వే అంగీకరిస్తావు. నన్ను అర్థం చేసుకో.

పీ

ప్రియమైన చెల్లి,

తల్లి, తండ్రి ఆ మనోవ్యాధితోనే పోయారు. రెండు, మూ
పార్లు బొంబాయి వెళ్ళి జమున కోసము ప్రయత్నము చేశాడు. లా
లేకపోయింది.

ఆ తరువాత హేమలతతో అతని వివాహము జరిగిం
హేమబిందు పుట్టింది. పోలికలు అచ్చు జమునవే. అతను చలి
పోయాడు. తదేకంగా చూచుకునేవాడు కూతుర్ని.

"ఇంత చదువుకున్న వారు, నలుపంటే ఏవగింపా
హేమలత అడిగేది.

"ఛ....అదేం కాదు హేమా! ఇది నా బంగారు తల్లి
కూతుర్ని హృదయానికి హత్తుకునేవాడు. ఓసారి బిజినెస్ టూర్
పూనా వెళ్ళాడు. పని చూసుకున్నాక, అతనితో వచ్చిన పార్టనర్
సౌతిండియన్ రెస్టారెంట్‌కు తీసుకు పోయాడు. అక్కడ కా
చవగ్గా, మంచి భోజనము దొరుకుతుందట. ప్రొప్రయిటర్ స్వయం
వచ్చి వడ్డించాడు. పచ్చని పసిమిచ్ఛాయతో, ఆజానుబాహుడు, తెల్ల
పైజామా లాల్చి వేసుకుని వచ్చాడు.

"మనది ఆంధ్రా సర్...."

"అవును. మీది అటు సైడా?"

"అవును సర్, అందుకే అభిమానముతో నేను వచ్చా
ఆ ప్రాంతము వారిని చూస్తే ప్రాణం లేచి వస్తుంది...."

అతను మాట్లాడుతుండగానే, హిందీ, మరాఠిలో ప
బూతులు వినిపిస్తున్నాయి. అదో స్త్రీ గొంతుక.

"ఈ ముండకి సమయము, సందర్భము తెలియవు." అత
వెళ్ళిపోయాడు.



అక్కడే ఉన్న ఇద్దరు సర్వర్లు నవ్వుకున్నారు. 'మళ్లీ పెళ్ళాము, ఉంచుకున్నది పోట్లాడుకున్నారేమో.' అనుకున్నారు.

ఆ తరువాత దబ, దబ దెబ్బలు పడ్డాయి. స్త్రీ ఆర్తనాదం వినిపించాయి.

రాజారామ్ భోజనము ముగించి, బయటికి వచ్చాడు.

దూరంగా చెట్టు క్రింద ప్రొప్రయిటర్ నిల్చున్నాడు. అతని కాళ్ళా, వేళ్ళా పడి బ్రతిమాలుతుందో స్త్రీ. మహారాష్ట్రులు కట్టే ముతక చీర, మట్టి గాజులు కనిపిస్తున్నాయి.

"యెక్కడికి వెళ్ళమంటారు? నాకున్నది మీరే...."

"నాతో వచ్చినట్టే మరెవరితోనయినా వెళ్ళు. రోజూ ఈ గొడవలు భరించలేక పోతున్నాను. బద్మాష్ కహీంకా!"

కీల్లీ కొంటూ అటు చూచాడు రాజారామ్. అతని కాళ్ళ క్రింద భూమి తిరిగినట్టు, ఆకాశము కూలి మీదపడ్డట్టు, సముద్రముప్పొంగి అతన్ని ముంచేసినట్లు అనుభూతి చెందాడు. ఒక్క పరుగున వెళ్ళి ప్రొప్రయిటర్ చేతిలో దెబ్బలు తింటున్న స్త్రీకి అడ్డు నిల్చున్నాడు.

"మీరు....మీరు యెందుకు వచ్చారు?" తెల్లబోయాడు ప్రొప్రయిటర్.

అతనికి జవాబు ఆ స్త్రీ ఇచ్చింది. "అన్నయ్యా!" అని రెండు కాళ్ళు పెనవేసుకు పోయింది.

"జమునా!....లేమ్మా, లే...."

"ఏమండీ....ఇక వెడదామా?" రాజారామ్‌తో వచ్చినతను కేక వేశాడు.

"మీరు వెళ్ళండి. ఇక్కడ నాకు పని ఉంది." రాజారామ్ రుద్ధ కంఠముతో చెప్పాడు. ఆ స్త్రీని జాలితో కాపాడుతున్నాడనుకుని అతను వెళ్ళిపోయాడు.

జమున నిల్చున్నాక ఒకసారి తేరి పార చూశాడు. చామన ఛాయతో ఉండే మనిషి నలుపు తేలి పోయింది. అలంకారము లేదు.

ఆడంబరము లేదు. ఎప్పుడూ ఫ్రెష్‌గా కల, కల లాడుతుండే ముఖం జిడ్డు కారుతున్నట్టుంది.

"జమునా!" అతని కళ్ళమ్మట నీరూరింది.

"జరీనా అను అన్నయ్యా...." అన్నది బాధగా నవ్వుతూ.

"ఎంత పని చేశావు తల్లీ...."

నవ్వింది. కళ్ళు ఒత్తుకుంది. హుస్సేన్ సిగ్గుతో తల వంచుకున్నాడు.

"అన్నయ్యా! గతం ఆలోచిస్తే లాభం ఉండదని చెప్పే వాడివిగా...."

అతనికి నోట మాట రాలేదు. ఆమె భుజం చుట్టూ చేయి వేశాడు. ఆమె కళ్ళు ఒత్తుకుని నవ్వింది.

"అన్నయ్యా! పెళ్ళి చేసుకున్నావా? వదినెలా ఉంది! అమ్మా నాన్న బావున్నారా?"

"అమ్మా, నాన్న అదృష్టవంతులమ్మా! నిన్ను ఈ స్థితిలో చూడకుండానే వెళ్ళిపోయారు. నా పెళ్ళి అయింది. వదినె యెలా ఉందో వచ్చి చూడు...."

"నాకా అర్హత లేదు."

"నన్ను మన్నించి ఇంట్లోకి రండి. అందరు ఇటే చూస్తున్నారు." హుస్సేన్ అడిగాడు.

"రా, అన్నయ్యా." అప్పటివరకు జరిగిందేం గుర్తు లేనట్టు లోపలికి దారి తీసింది జమున. అనుసరించక తప్పలేదు. ముస్లిమ్ కళాహృదయాలను, శృంగార హృదయాలను అర్థం చేసుకోవటానికి హాలు అలంకరణ చాలు.

"థాంక్యూ హుస్సేన్, మా అన్నయ్యను ఆహ్వానించి మర్యాద చేస్తున్నందుకు...." జమున అతని వంక చూచి నవ్వింది.

"నువ్వు కాస్సేపు సీ ధోరణి కట్టిపెడతావా?.... మీరు మాట్లాడుతుండండి. ఇప్పుడే వస్తాను." అతను వెళ్ళిపోయాడు.



అన్నా, చెల్లెండ్లు మౌనంగా ఒకరిని, ఒకరు చూచుకున్నారు.

"నీకో మేన కోడలుందమ్మా."

"అన్నయ్యా!"

"అచ్చు నీ పోలికే—"

"నా పోలికా!" అదిరి పడ్డట్టు చూచింది.

"అవునమ్మా...."

"వద్దన్నయ్యా! రూపంలో వస్తే ఫరవాలేదు. నాగుణం దానికి రాకూడదు." అన్నది తలాడిస్తూ.

"మనము అనుకున్నట్టు ఏమీజరుగదు." అన్నాడు. క్లుప్తంగా తన గురించి చెప్పింది జమున. పారిపోయి వచ్చి, రెండేళ్ళు ఆనందంగా గడిపారట. ఆమె తెచ్చిన నగలతో, హోటల్ పెట్టుకుని హాయిగా గడిపే సమయాన వాళ్ళ బంధువులు వచ్చి మరో ముస్లిమ్ యువతితో పెళ్ళి జరిపించారట. వాళ్ళ మతములో బహు భార్యాత్వం ఆమోదమే కాబట్టి అతను అంగీకరించాడట.

"అన్నయ్యా! అది నేను సహించలేక పోతున్నాను. రోజూ తగవులే. అతను కసి కొద్ది నా స్థానము మార్చివేస్తూ, నౌకరుగా చేశాడు...." అన్నది.

"నౌకరుగా పడి ఉండే ఖర్మ నీకేం పట్టిందమ్మా. మనింటికి వెళదాము పద."

"భలేవాడివి అన్నయ్యా! మాచెల్లెలు బ్రతికి వచ్చిందని యెలా చెబుతావు? నా స్నేహితురాలు రాసిందిలే. నేను చచ్చిపోయానని చెప్పారట కదా...."

"నాన్నగారు కోపములో అలా చెప్పారు. ఇప్పుడు ఊరు మారింది. ఎవరు పట్టించుకోరు."

"నా రాత మారలేదు. నేను ప్రాణంలో కొనవూపిరి ఉన్నంత వరకు హుస్సేన్‌ను ఆరాధిస్తాను...." రాజారామ్ స్థాణువులా చూస్తూ ఉండిపోయాడు.

"ఖాయిసాబ్ ఛాయ్ తీసుకోండి...." తలెత్తి చూచాడు. ముస్లిమ్ యువతి, తలమీది ముసుగుతో, ట్రే పట్టుకుని నిల్చుంది. అప్రయత్నంగా అందుకున్నాడు.

"బచ్చోం....అప్ మాముకు సలామ్ కరో...." ఇద్దరు అబ్బాయిలు వచ్చి నమస్కరించారు. రాజారామ్ తల పంకించాడు. సాయంత్రము వరకు యెన్నో విధాలుగా చెప్పినా జమున రానన్నది. చేసేది లేక, ఓ అయిదు వందల రూపాయలు చేతిలో పెట్టి బయలుదేరాడు. అతని బలమంతా హరించుకు పోయినట్లు, తన సంతోషమంతా కరిగి పోయినట్టు అనిపించింది. భారంగా అడుగులు వేస్తు బయటికి వచ్చాడు.

"అన్నయ్యా!"

"ఏమిటి?"

"ఒక్క మాట. నావిషయములో ఆసక్తిచూపి, అభిమానము చూపుతూ ఇంట్లో అశాంతి రేపకు. నావిషయము యెవరితో చెప్పకు."

"జమునా!"

"అవసరమైనప్పుడు నేనే రాస్తాను. హుస్సేనిది తాత్కాలిక కోపమే. పో....పో అంటాడు. ఒకరోజు కనిపించకపోతే పిచ్చివాడవుతాడు."

"సరే....నీ ఇష్టం...." కన్నీరు బిగ బట్టి బయలుదేరాడు. సాగనంపుతూ టాక్సీ వరకు సాగనంపాడు హుస్సేన్.

"మిస్టర్ హుస్సేన్! జమునను అన్యాయం చేశావని అనటం లేదు....కాని మానవత్వంగల మనిషిగా...." మాట పూర్తి చేయలేక పోయాడు.

"నన్ను మన్నించండి. ఎప్పటికప్పుడు జమునను కష్టపెట్ట కూడదు అనుకుంటాను. తను రెచ్చగొడుతుంది. నాఅధికారమంతా చూపి తనను దారికి తేవాలనుకుంటాను...."

"అందుకేనా పని మనిషి హోదా ఇచ్చావ్. నెలకు యెంత



అవుతుందో చెప్పు! జమునను వేరుగా ఉంచితే ఆ ఖర్చు నేను భరిస్తాను...."

"వద్దండీ....ఈ హోటల్ ఆమెదే....ఇక ముందు అలా జరుగదు." అన్నాడు. అంతకంటే యెక్కువ మాట్లాడలేక పోయాడు.

"విష్ యు బెస్టాఫ్ లక్...." టాక్సీలో కూర్చున్నాక అతని కళ్ళు అవిరళంగా వర్షించాయి. టాక్సీ డ్రైవర్ చిత్రంగా చూచేసరికి కళ్ళు ఒత్తుకున్నాడు. ఇంటికి వచ్చి నాల్గురోజులు అన్యమనస్కంగా, పడక గదిలోనే గడిపాడు. హేమలత ఆందోళన ఇంతా అంతా కాదు. నాల్గోరోజు ఆఫీసుకు వెళ్ళాడు. అతని పార్టనర్ వచ్చాడు.

"పూనా నుండి రెండు, మూడు సార్లు టెలిఫోన్ వచ్చింది. వాళ్ళ ఫోన్ నంబర్ తీసుకున్నాను. మీరు రాగానే చెయ్యమని చెప్తానని మాటిచ్చాను." రాజారామ్ చేతులు వణికాయి. పూనాలో తన రక్తం పంచుకున్న చెల్లెలుంది. రాగానే ఫోను. అతని మనసు అశుభాన్ని శంకించసాగింది.

వెడుతూనే ట్రంక్ కాల్ బుక్ చేశాడు. ఓ రెండు గంటలు తరువాత పలికారు. ఈ రెండు గంటలు క్షణ మొక యుగంగా గడిపాడు. అతవల జమున కంఠము వింటూనే తేలికగా, గుండెనిండుగా గాలి పీల్చాడు.

"హలో....నే నన్నయ్యా....ఆఫీసుకు సెలవెందుకు పెట్టావు ఆరోగ్యం బావుంది కదా! నా మేనకోడలికి నా ముద్దులు అందచేయి. హుస్సేన్ యెంత మంచివాడని....నాకోసం వేరే ఇల్లు తీసుకున్నాడు....చాలా ఆనందంగా ఉన్నాము."

"చూడు జమునా మంచికో-చెడుకో అతన్ని కోరావు. అతన్ని విడువలేనంటావు. అతన్ని అర్థంచేసుకోవటానికి ప్రయత్నించు...." అన్నాడు రుద్ద కంఠముతో.

ఆనాటినుండి నెలకు-రెండు నెలలకు ఆమె క్షేమ సమాచారాలు తెలుపుతూనే ఉంది. ఆమె పోలికలే హిమబిందులో స్పష్టంగా కనిపి

స్తున్నాయి. అందుకే....అతను యెవరితోను చెప్పలేనిది మరొకటి, జమునకున్నట్టే, బిందుకు కూడా విపరీతమైన కాంక్ష ఉన్నట్టు పసిగట్టాడు. ఈ విషయాలన్నీ సైకియాట్రిస్ట్‌తో చెబితే, ఆమెకు పెళ్ళి త్వరగా చెయ్యటం ఉచితం అని సలహా ఇచ్చాడు.

# 3

"రాజా....ఏం జరిగింది?" ఆదుర్దాగా పిలిచింది హేమ. కళ్ళు విప్పాడు. కళమ్మ, బిందు కూడా కలవరపాటుగా చూస్తున్నారు.

"అఁ....ఏం లేదు." లేవబోయాడు.

"ఇంకా కళ్ళమ్మట నీరు కారుతుంటే ఏమీ లేదంటావేం?" కళమ్మ దబాయించింది.

"జమున గుర్తుకు వచ్చింది వదినా!" లేచి ముఖం కడుక్కొని వచ్చాడు.

"హేమా! నీ పని అయిపోయిందా?"

"మురళీకృష్ణ సాయంత్రము బండికి మద్రాసు అక్కదగ్గరకు వెడుతున్నాడుకదా. స్టేషన్‌కువెడదామని, పర్మిషన్ తీసుకుని వచ్చాను."

"రండి ఆలస్యం అయింది, భోజనాలతరువాత మాట్లాడవచ్చు." అందరూ భోజనాలు చేశారు. కళమ్మ నిదురపోయింది. రాజారామ్ మేనువాల్చాడు. హేమవచ్చి అతనిదగ్గర కూర్చుంది.

"జమున యెక్కడ ఉంది?"

"పూనాలో"

"ఇన్నాళ్ళు చెప్పలేదేం?"

"అది ఇష్టపడలేదు...." జరిగిన వివరాలు చెప్పాడు.

"భలేవారేనండీ. మనము వెళ్ళి పిలుచుకువద్దాము."

"వద్దు హేమా! మనము క్షమించినా చుట్టూఉన్నవారు క్షమించలేరు, బిందువివాహం అయ్యాక ఒకసారి వెడదాము." అన్నాడు.



"ఈ విషయము బిందు కాబోయే అత్తవారికి తెలియజేస్తే!"

"అవసరము లేదేమో. మురళికి చెప్పాను." అన్నాడు అతను ఆవులిస్తూ అటు తిరిగాడు. హేమలతకూడా ఒక ప్రక్కన పడుకుని పేపర్ తీసుకుంది.

మూడు గంటలకు స్టేషన్‌కు వెళ్ళటానికి అందరు తయారయ్యారు.

"అమ్మా. నాన్నా మీరు రావద్దు స్టేషన్‌కు."

ఇద్దరు తెల్లబోయినట్టు చూచారు. బిందు మరోసారి బొట్టు సరిదిద్దుకుంది.

"యెందుకమ్మా?"

"అబ్బ! అన్నీ చెప్పాలి. మీ ఇద్దరిముందు నేను అనాకారిగా కనిపిస్తాను. అందుకని తెలిసిందా?"

రాజారామ్ బాధగాచూచాడు, హేమ కూతురుదగ్గరగా వెళ్ళింది.

"బిందూ! క్షణక్షణము ఆత్మ న్యూనతతో కృంగిపోవటం నాకేం నచ్చలేదు. ఈ పిల్ల పిచ్చి యెలా వదులగొట్టాలో నాకు అర్థం కావడం లేదు."

"ఇందాకా పెద్దమ్మకూడా అంది కావాలంటే అడుగు...."

"ఏమన్నది?"

"ఎఱ్ఱ చీర యెందుకు కొన్నావే. నీకేం బావుంటుంది. అని అన్నది."

"ఓహ్! చూడు బిందూ! కొందరికి అడిగినా, అడగకపోయినా ఏదో తమ విలువయిన సలహా ఇవ్వాలనే తాపత్రయము ఉంటుందమ్మా, అవి లెక్కచేయకూడదు. నా కంటికి నచ్చింది కట్టుకుంటాను అను. మళ్ళీ నీజోలికి రారు."

హేమలత మనసంతా చేదు మింగినట్టుంది: ఆమె నీరసంగా కుర్చీలో కూర్చుండిపోయింది. బిందు తల్లివంక చూచి తనెంత అనాలోచితంగా ఆమె మనసు గాయపరిచిందో అర్థం అయింది.

"అమ్మా! వెడదాము పద. తమాషా చేశాను," అన్నది.

ఆమె లేచింది. రాజారామ్ వారిని అనుసరించాడు. కళమ్మ నిదురపోతూంది.

స్టేషన్లో అసలు మురళితో మాట్లాడే అవకాశమే కలుగలేదు. అతని బంధువులంతా ఉన్నారు. పెద్దవారికి నమస్కరించి, బిందువంక చూచి చిన్నగా నవ్వాడు.

"అమ్మా! సూటుకంటే మామూలుపేంటు, బుష్షర్టులోనే బాపున్నాడు కదూ...." తల్లిని పొడిచింది బిందు. ఆమె నవ్వింది.

"యెవరు?"

"పోమ్మా.... తెలియనట్టు." బుంగమూతి పెట్టింది.

"మురళా?" అన్నది. ఒకటే సంతాన మున్నవాళ్ళకు ఇదే చిక్కు. సినిమా చూచినా, ఆ చర్చ తల్లితోనే జరుపుతారు. దెబ్బలాట. పోటీ అన్నీ తల్లితోనే.

"అతనికి ఆ క్రీమ్‌కలర్ బాగా నప్పింది కదూ."

"ఊ...." అన్నది యెటో చూస్తూ. అతని స్నేహితులు కూల్‌డ్రింక్స్ తెచ్చి ఇచ్చారు. అందరూ గోలగా మాట్లాడుతున్నారు. ఆమెను గమనించనట్టే, మురళి వారితో మాట్లాడటం ఏ మాత్రము నచ్చలేదు. మెల్లగా అతనికాలు తొక్కింది. అతను ఉలిక్కిపడ్డట్టు ఇటు తిరిగాడు. స్నేహబృందంలో యెవరయినా చూచారేమోనని గాబరాగా చూచాడు. వాళ్ళధోరణిలో వారున్నారు.

"థాంక్యూ!" అన్నాడు బిందువైపు తిరిగి.

"ఏం మహాశయా! ఏం బహుమతి పొందావు. ఇంతమంది చుట్టూ ఉండగానే...." ఒకతను అడిగాడు.

"ఏమిట్రా?" మరో ఇద్దరు అతన్ని అడిగారు.

"శ్రీ మురళికృష్ణగారు, కుమారి హిమబిందుగారికి థాంక్స్ చెప్పాడంటే ఆవిడ ఏదో బహుమతి ఇచ్చిందన్న మాటేగా...."



"ఇంక అన్నమాట ఏమిట్రా! ఉన్నమాట. ఆ బహుమతేదో మాకు చూపాలి."

"చూపలేనిదయితే..." మురళి నవ్వాడు.

"మై గాడ్...." ఒకతను గుండెలమీద చెయ్యి వేసుకున్నాడు. అందరూ నవ్వారు.

"చెబితే విని సంతోషిస్తాము."

"ఇచ్చినవారి అనుమతి అయితే...." హిమబిందు వంక చూచాడు. ఆమెతల సిగ్గుతో వంగిపోయింది.

"తల వంచుకుంటే వదలిపెట్టమందోయ్. మా వాడు ఇక వివాహమయితే మమ్మల్ని గేటుదగ్గరే ఆపి 'మా బెటర్ ఆఫ్ పర్మిషన్' కావాలంటా డేమో....పోనీ ఇప్పటికి అనుమతించండీ." అన్నాడు ఒకతను.

బిందు అతనివంక కొర, కొర చూచింది, క్రింది పెదవిపంటి క్రింద నొక్కిపట్టి, మురళి ముంజేతిని గిల్లి, వెనక్కు వెళ్ళి తల్లి చాటున నిల్చుంది.

అందరూ పక్కున నవ్వారు. పెద్దవారు ఏమిటన్నట్టు వారి మాటలు వదిలి ఇటు తిరిగారు.

"ఇందాకటి బహుమతి ఇలాంటిదేనా!"

"దాదాపు...." బిందువంక చూచి నవ్వాడు.

"గార్డ్ పచ్చజెండా చూపుతున్నాడు రోయ్!" స్నేహితుల అల్లరికి నవ్వుతూ కంపార్ట్‌మెంటులో యెక్కాడు. బిందు అతన్ని చూడాలని ఈ సారి ముందుకు వచ్చింది. ఆమె కళ్ళనిండుగా నీళ్ళున్నాయి. మురళికి క్రిందకుదిగి, ఆమెను హృదయానికి హత్తుకుని, కళ్ళు ఒత్తాలని ఉంది, కాని అది పడకగది కాదే. పబ్లిక్ ప్లేస్. ధైర్యంగా తనలా చేసినా, అందరూ మెంటల్ హాస్పత్రినుండి తప్పించుకు వచ్చాడని అంటారు, అందుకే కళ్ళతోనే ఏడ్వవద్దని వారించాడు. అతను చెయ్యూపుతుండగానే బండి కదిలింది. అందరు నిలబడి

పోయారు. బిందు ముందుకు పోబోయింది, హేమలత ఆమెచెయ్యి పట్టి ఆపింది. బండి కనిపించనంత దూరము వెళ్ళగానే అంద భారంగా వెనుదిరిగారు.

"వస్తాము బావగారు." మురళీకృష్ణ తండ్రి రాజారామ్ చే నొక్కాడు.

"నిన్ననే కదా వచ్చింది. ఆదివారము మీరు మా ఇంటి రావాలి. తెలిపిందా...." వాళ్ళు వెళ్ళిపోయారు. బిందు తల్లి తండ్రి మధ్యన కూర్చుంది.

"అమ్మా! మురళిజుట్టు పొట్టిగా లేదూ!"

హేమ నవ్వింది, రాజారామ్ కూ తురిభుజాలు ఆప్యాయం నిమిరాడు.

"వివాహం కాగానే మొదట మురళితో ఈ మాటే చెప్ప ఓ నెలరోజుల్లో పెరుగుతుంది" అన్నాడు.

"ఊ...." అన్నది. మళ్ళీ ఆలోచనలో మునిగిపోయింది.

# 4

ఇంట్లో అడుగుపెట్టిన హర్షవర్ధన్‌నుచూచి అలాగే నిలబడిపోయిం హిమబిందు. తను చూచిన హర్షవర్ధన్ ఇతనేనా! మాటిమాటి ముక్కు భుజాలకు తుడుచుకుంటూ, బరికాళ్ళతో తిరుగుతూ, రా రామ్‌చే చీవాట్లుతింటూ. 'చూడు పిన్నీ!' అని చాడీలు చెప్పే కుర్రా ఇతనేనా! అచ్చం దొరబాబులా. అంటే ఇంగ్లీషుదొరలా ఉన్నా మిసమిసలాడే గులాబిరంగు, చెవులక్రిందికి దిగిన సైడ్‌లాక్స్, ఒ యిన జుట్టు భుజాలను తాకుతూంది. చక్కగా, తీరుగా కత్తిరించి మీసము, తెల్లని ప్యాంటు, పెద్దపువ్వులున్న లాల్చీ, చేతికి బంగా గొలుసు, అతని స్వరూపమే మారిపోయింది!

"హాయ్ బిందూ...."ముందుకువచ్చి బిందుచెయ్యి నొక్కాడు



"హాయ్!....నువ్వేనా హర్షా! నేను వసంతుడో, జయంతుడో అనుకుంటున్నాను," అన్నది బిందు.

"వా దెవడు!"

అందరూ నవ్వారు, బిందు పడీ, పడీ నవ్వింది.

"ఏరా! పిన్ని గుర్తుందా?" హేమ అప్యాయంగా అతని భుజాలు చుట్టింది.

"ఓ మై గాడ్! నీ టోంగులు (మొట్టికాయలు) పరోజన్మలో కూడా మరిచిపోను పిన్నీ. ఏమిటి బాబాయ్, పిన్ని మారిందా, ఇంకా స్టోర్‌రూమ్ మీచేతే క్లీన్ చేయిస్తుందా!"

"ఒరేయ్....ఒరేయ్ మరోటోంగు తింటావురా."అన్నది.

"చూడమ్మా...." అని వెక్కిరించింది బిందు.

"ఓయ్....బిందూ! ఇంకా నేను చాడీలు చెబుతా ననుకుంటున్నావా? బాబాయ్, దీని మాచాయణం యెలా ఉంది?"

"స్టడీగా...."

"నాన్నా!"

"హియర్....హియర్!"చప్పట్లుకొడుతూ నవ్వాడు. "అవును కాని పిన్నీ నా అలవాటు దీనికెలా ట్రాన్స్‌ఫర్ అయింది?"

"కబుర్లతోనే కడుపునింపుకుంటారా?" కళమ్మ అదిలించింది అందరిని.

"మమ్మీ! ఇక్కడ నీ డామినేషనేనా!"

"మరి పెద్దది మమ్మేకదరా. దా, కాళ్ళు, చేతులూ కడుక్కో-" అందరూ ఫలహారానికి కూర్చున్నారు.

"హైద్రాబాద్‌లో కూడా ఈ మద్రాసు సరుకేనా. పిన్నీ?"

"నీకు ఏంకావాలో చెప్పరా?"

"నీకు తెలియదా?"

"ఆరోగ్యానికి మంచిది...." కళమ్మ మాట పూర్తికాక పూర్వమే బిందు అందుకుంది.

"వాడండి లైఫ్ బాయ్."

"బిందూ! నిన్ను....నిన్ను...."

"పెద్దమ్మా! నన్ను ముద్దుపెట్టుకోవా లనిపిస్తుందా?"

"మరే....బంగారుబొమ్మవు. నోరుమూసుకుని తినండి" ఇడ్లీలు అందరి ప్లేట్లలో వేసింది.

"పిన్నీ! ఇది నీ ఇల్లు."

"అది నా చెల్లెలు."

"చంపావు. బాబాయ్...."

"ఇప్పటికి మాట్లాడక తిను. మరో అరగంటఅయితే బయటి వెళ్ళాము," నెమ్మదిగా చెప్పాడు రాజారామ్.

"ఇదిగో రాజా, నాకు నీ సంగతి తెలియదా! హోట పేరెత్తావో....అ...."

"కొడతావా పెద్దమ్మా!"

"షటప్."

"అమ్మా! పెద్దమ్మ మెట్రిక్ పాసయిందా!"

"హర్షా! బిందూ! ఈ పూటకు మాట్లాడక తినండి. లంచ్ మీ కిష్టమైనవి చేస్తుంది." హేమలత హామీ ఇచ్చింది. మరో అ గంటలో భార్యాభర్తలు వెళ్ళిపోయారు.

"కార్డ్స్ ఆడదామా బిందూ," హర్ష అడిగాడు.

"ఓ యస్," ఇద్దరూ పైకి వెళ్ళారు. బిందు కార్డ్స్ తె లోపల హర్ష సిగరెట్టు వెలిగించాడు.

"నువ్వు సిగరెట్టు కాలుస్తావా?"

"ఏం తప్పా?"

"ఉహూ...." అన్నది పేక కలుపుతూ.

"ఐ హేట్ ఓల్డ్ మెంటాలిటి! ప్రస్తుత పరిస్థితుల్లో స్మోకింగ్ డాన్సింగ్, డ్రింకింగ్...."

"ప్యాషను....కాని కార్డ్ తీసుకో."



"ష్యూర్...." అతను పెదిమలతో సిగరెట్టు పట్టుకొని. కార్డ్ పేర్చుకున్నాడు. సిగరెట్టు చేతికి తీసుకుని,

"థాంక్యూ డియర్. ఒన్ కార్డ్ ఐ నీడ్." అన్నాడు.

"బబ్బాయ్...." దిగులుగా ముఖం పెట్టింది. రెండు మూడు ఆటలు వరుసగా అతనే గెలిచాడు. బిందుకు ఉక్రోషంగాఉంది. కార్డ్స్ విసిరి నేలకు కొట్టింది.

"వ్హాట్ ఈజ్ దిస్!" ఆశ్చర్యంగా చూచాడు.

"నేను ఆడను."

"ఈజీగా తీసుకోవాలి డియర్....ట్రై....ట్రై...." అన్నాడు చేయిచాపుతూ. అప్రయత్నంగా అతనిచేతిలో చేయివేసింది. నొక్కి వదలబోయాడు. గట్టిగా పట్టుకుంది.

"అబ్బ! నీ చేతులు యెంత అందంగా ఉన్నాయి హర్షా!"

"నిజమా!"

"చూడు.... కొందరికి వెంట్రుకలుంటే గుట్టలుగుల్లా అసహ్యంగా ఉంటారు. నీ చేతిమీద అవి అందంగానే ఉన్నాయి."

అతను నవ్వాడు. అతను నవ్వినప్పుడు లేత గులాబివర్ణం బుగ్గలు, చివర్లలో యెరుపుగామారుతాయి, అప్పుడు మరింతఅందంగా కనిపిస్తాడు.

"హర్షా! నీ ఉడ్ బి వైఫ్ లక్కీ."

"నా దప్పుడు బాడ్ లక్ అవుతుంది."

"అంతా హాస్యమే. నేను నిజంగా చెబుతున్నాను.

నేను విజంగా చెబుతున్నాను" నీలా చిన్నవయస్సులో పెళ్ళిచేసుకోను."

"యెందుకో!"

"ఐ వాంట్ ఎంజాయ్...."

అర్థంకానట్టు చూచింది. బిందు.

"ఓ....ట్వ్యాట్లైట్వి. పెళ్ళి అవగానే మనస్వేచ్ఛ అరికట్ బడుతుంది."

"అది నిజమే."

"మరి యెందుకు అంగీకరించావు?"

"మంచి సంబంధం అని నాన్నగారు...."

"మన పర్సనల్ విషయాలలో నో అమ్మ, నో నాన్న. మనల్ని పెంచటం వరకే వాళ్ళ డ్యూటీ."

"ఆడ పిల్లను...."

"స్టాపిట్. మొగ, ఆడ అంటూ నా ముందు మాట్లాడకు."

"ఏం?"

"ఐ హేట్ ద ఐడియా. అందరము ఒక్కటే. ఏం మంచి సంబంధం అంటున్నావు. అబ్బాయి జయంతుడా, వసంతుడా!"

"వాళ్ళు తెలియదన్నావుగా!"

"నువ్వు, నాకు ఉపయోగించావు. నా కంటే అందగాడా! పోనీ ధనవంతుడా!...."

ఉలిక్కిపడింది, కృష్ణను ఏవిధంగాను పోల్చలేదు. ఇద్దరికి చాలాభేదం ఉంది. తనేకాదు గుడ్డివాడుకూడా అంగీకరిస్తాడు కృష్ణ కంటే అన్నివిధాలా హర్ష అర్హుడని.

"మాట్లాడవేం బిందూ?"

"ఏమో.... అమ్మ వాళ్ళు అంగీకరించారు"

"అమ్మ అతన్ని వద్దంటే మానుతావా?"

"ఇంతకీ నువ్వనేది ఏమిటి?"

"నీకోసం నువ్వు బ్రతుకాలి బిందూ! అమ్మకోసం, నాన్న కోసము కాదు." మరో సిగరెట్టు వెలిగించాడు. బిందు పేక పారేసి ఆలోచిస్తూ కూర్చుంది.

"అమ్మగారు బోర్నవీటా పంపారు." పనివాడు ట్రే తెచ్చి వారిముందు పెట్టాడు. చెరొకటి తీసుకున్నారు.

"ఇంట్లో కూర్చోవటం బోరుగా ఉంది బిందూ."

"మరేం చేద్దామంటావు?"



"పేపరిలా పట్రా. ఏదయినా మార్నింగ్ షో ఉందేమో చూద్దాం."

"మా ఇంటికి వచ్చే పేపర్లలో సినిమాప్రకటన లుండవు." లేచి నౌకరును కేకవేసింది. వాడు వచ్చాడు.

"వెళ్ళి ఒక ఇండియన్ హెరాల్డ్ పట్రారా."

"అలాగే."

వాడు వెళ్ళిపోయాడు. హర్షలేచి అక్కడే ఉన్న టేప్‌రికార్డర్ ఆన్ చేశాడు.

జీసెస్ క్రైస్ట్.... సూపర్ స్టార్!

దానికి అనుగుణంగా స్టెప్స్ వేయసాగేడు. బిందు విల్చింది అలాగే.

"నీకు పాప్ సాంగ్స్ ఇష్టమా.... బట్ ఐ హేట్ అవర్ మ్యూజిక్," అన్నాడు తలాడిస్తూ. అతనితల ఊగినప్పుడల్లా ఒత్తయిన జుట్టు అటు, ఇటు కదలసాగింది, బిందు అతని ఒత్తయిన కనుబొమ్మలు తదేకంగా చూడసాగింది.

"మాట్లాడవేం బిందూ,"

"ఏంలేదు, నాకు ఏ మ్యూజిక్కుపై మక్కువలేదు."

"ఓహో.... యు ఆర్ ఎ స్టుపిడ్ చైల్డ్."

నౌకరు పేపరు తేవటంతో సంభాషణ ఆగిపోయింది. ఇద్దరూ పేపరు చూచారు. ఒక్క మార్నింగ్ షో కూడా నచ్చలేదు,

"వ్హాట్ షల్ వుయి డూ నౌ?"

"సమయము కూడా లేదు. భోజనముచేసి మ్యాట్నీకి వెడదాము," అంది.

"ఏ పిక్చర్‌కు?"

"ప్రేమ్‌శాస్త్రకు వెడదాము. ఐ అడ్మైర్ దేవానంద్."

"యు అడ్మైర్ ద ఓల్డ్ గయ్.... అంతకంటే గొప్పనటుడు రాజేష్ ఖన్నా." అన్నాడు.

"ఏమో మరి....'' తల్లి, తండ్రిని ఆడించినట్టు హర్షను ఆడించలేకపోయింది బిందు.

ఇద్దరు క్రిందికి వచ్చి భోజనానికి కూర్చున్నారు. "హర్షా! మళ్ళీ మూడునామాలే, వెజిటేరియన్ ఫుడ్."

"నీకు పొగరే. హర్షా అనకపోతే అన్నయ్యా అని పిలువ లేవు, వాడు నీకంటె రెండున్నర సంవత్సరాలు పెద్ద."

"యెలా పిలిస్తే ఏముంది మమ్మీ. ఈ వరుసలు. గిరుసలు నాకు ఇష్టముండవు."

"మీ రున్నదే ఇద్దరురా. వరుసలు పెట్టుకుంటే మాకు అదో ఆనందం," అన్నది.

"నిన్ను పిలుస్తున్నాను! చాల్లే పెద్దమ్మా" అన్నది. భోజనము చేసేటప్పుడు కూడా మాట్లాడకుండా ఉండలేదు. ఏదోచెప్పి నవ్వించ డము-కళమ్మ విసుకోవటము, ఒకదానివెంట ఒకటి పోటీగా నడు స్తున్నాయి.

"అమెరికాలో ఈ పేరెంట్స్‌ను ఏమంటారో తెలుసా?"

"ఏమంటారు...."

"వెయిట్ ....'' తల్లి వంటింట్లోకి వెళ్ళగానే చెప్పాడు.

"ఓల్డ్ పీపిల్,"

"ఒబ్బాయ్...." ఇద్దరు మరోసారినవ్వారు. ఈ సారి బిందుకు పొల మారింది.

"పెద్దవారు యెందుకు చెబుతున్నారో కాస్త వినిపించుకో వాలి.'' కళమ్మ వచ్చి ఆమెతలమీద రాసింది.

భోజనము అయ్యాక ఇద్దరూ సినిమాకు బయలుదేరారు.

"నువ్వు డ్రస్సు మార్చుకోవా?" తను మార్చుకువచ్చి అడి గింది బిందు,

"బాగానే ఉంది పద. యు ఆర్ లుకింగ్ మార్వలెస్....''



"షో...." అన్నది. ఆ మాట యెవరన్నా అంటే ముడుచుకు పోతుంది బిందు.

"నిజం ... కావాలంటే మమ్మీనడుగు."

"నువ్వేం హేళన చెయ్యొద్దు, నేను నలుపని తెలుసు."

"ఓ....గాడ్." అత నామె చెయ్యిపట్టుకుని బరా, బరా బయ టకు ఈడ్చుకువచ్చాడు. అక్కడ బూట్లు పెట్టే స్టాండు, ఒక నిలువు టద్దం ఉన్నాయి. చూడు అన్నట్టు వదిలాడు. కొందరికి కొన్నిరంగులు భలేగా మాచ్ అవుతాయి. ఆమెకు లైటు నెమిలిపింఛము రంగు బాగా నప్పింది. యెంతో అందంగా కనిపించింది తనకు తానే.

"వ్హా డూ యూ సే?"

"పద టైం అవుతోంది," వారు బయటకు వచ్చేసరికి రాజా రామ్ యెదురు వచ్చాడు,

"ఒక పావుగంట ఆగండ్రా, లిఫ్ట్ఇస్తాను." అతను బేసిన్ దగ్గరకు వెళ్లాడు.

హర్షకున్న భ్రమ తొలగిపోయింది, ఒకచ్ఛాయ తక్కువ ఉన్నవారు, ఒకరకం దుస్తుల్లో అందంగా కనిపిస్తారు అనుకున్నాడు. లేత నెమిలిపింఛము రంగుచీరలో, చిన్న నల్ల నిబొట్టుతో కలకలలాడి పోతూంది బిందు.

ఇద్దరువచ్చి డైనింగ్‌టేబుల్ దగ్గర నిల్చున్నారు,

"కూర్చోండి. అతనికి సిపాయిలు కాపలా ఉన్నట్టు ఏమిటా నిల్చోవటము" కళమ్మ విసుక్కుంది. అతనే వీళ్ళ కోసము భోజనం త్వరగా ముగించి లేచాడు.

"వదినా! స్పెషల్‌గా ఏవయినా టిఫిన్ చేయించు. డాక్టర్ పూర్ణచంద్ర వస్తున్నాడు."

"మంచిది" అన్నదామె. ముగ్గురు వెళ్ళిపోయారు.

# 5

టిఫిన్ టీ కాగానే, రాజారామ్ దంపతులు, డాక్టర్, కళమ్మ పేక తీశారు. ఓ నాల్గు ఆటలు ఆడేసరికి రాజాకి విసుగు వేసింది.

"చాల్లేరా.... బోర్. ఏమయినా కబుర్లు చెప్పు."

"ఏం కబుర్లుంటాయి. అన్నీ సైకిక్ కేసుల మాటలే. బోరుగా ఉంటాయి నా కబుర్లు" పూర్ణచంద్ర సిగరెట్టు వెలిగించాడు.

"ఈమధ్య ఏదయినా కొత్తకేసు వచ్చిందా?"

"నిన్ననే ఓ ఇంటరెస్టింగ్ కేసు వచ్చిందిరా."

"ఏమిటో...."

"మీ కేసులు విని, విని ఆయన సైకిక్ కాకుండా చూ దన్నయ్య" నవ్వుతూ లేచింది హేమలత. కళమ్మ చెల్లెలి వెనకే లేచింది. అక్కా - చెల్లెండ్లు సావకాశంగా మాట్లాడుకోనేలేదు. ఇద్దరు పైకి వెళ్ళారు.

"ఊ. ఇప్పుడు చెప్పు."

"ఒకమ్మాయి వచ్చింది. మహా అయితే పదహారేళ్ళుంటాయి. భర్తను చూస్తే భయం వేస్తుందట. యెన్నోరకాలుగా ప్రశ్నించినాక తెలిందేమిటంటే, ఈ అమ్మాయి శాంత స్వభావురాలు. పసితనము పోలేదు. లైంగిక చర్యలకు సిద్ధంగా లేదు, అతను తీవ్రస్వభావుడు. విపరీతమైన లైంగిక వాంఛను కల్గిఉన్నాడు...."

"అతని స్వభావము నీకెలా తెలుసు?"

"ఒరేయ్ రాజా! అతని బావమరిదితో వెళ్ళి కలిశాను. నేను ఒక సైకియాస్ట్రిస్టుగా కాక డాక్టర్‌గా పరిచయము చేసుకుని, మెల్లిగా చర్చ సెక్స్‌మీదికి మళ్ళించాము."

"మరి ఏమాలోచించావు?"

"అతన్ని ఆ ఆవేశమునుంచి తప్పించబోతే, మరో రోగానికి దారితీస్తుంది. అమ్మాయిని నెమ్మదిగా తనదారికి తెచ్చుకుంటూ, బయట అతని వాంఛలు తీర్చుకోవటమే...."



"ఈ సలహా ఇస్తావా?"

"అంతకంటే మార్గం లేదు. అందుకే ప్రకృతి నేర్పే పాఠాలే కాక కొంత పుస్తకాలు చదివి జీర్ణించుకుంటే మంచిదేమో."

"ఏమిటా మంచి విషయము అంకుల్!" బయటినుండి వచ్చింది బిందు. ఆ వెనకాలే హర్ష వచ్చాడు.

"మీట్ అంకుల్ పూర్ణచంద్ర....ఇతను నాకజిన్‌హర్ష...."

"హాయ్...." తల పంకించాడు హర్ష.

"హాయ్ మైబాయ్. ఏం పిక్చర్ చూశారు?"

"ప్రేమ్‌శాస్త్ర."

"యెలా ఉంది?"

"వండర్‌ఫుల్ మూవి" అన్నాడు.

"ఉహూ....ఏం బిందూ, హాలిడేస్ ప్రోగ్రామేమిటి?"

"అదే ఆలోచించేదాన్ని, ఇప్పుడు హర్ష వచ్చాడు. హైద్రాబాద్ అంతా తిప్పి చూపిస్తాను" అన్నది.

"ఇట్ ఈజ్ నైస్, ఇక వస్తాన్రా రాజా."

"భోజనము చేసి పోకూడదు?"

"మరి అన్నం తినకపోతే దెబ్బలు తింటారా అంటుంది మీ వదినగారు."

"పోరా కబుర్లు."

ఇద్దరూ లేచారు. అతను తన కారు తీసుకుని వెళ్ళిపోయాడు. అందరూ పైకి వెళ్ళారు. కళమ్మ ఏదో చెల్లెలితో వాదిస్తూంది.

# 6

ఒకరి చేతిలో ఒకరు చేయివేసుకుని దిగారు హర్ష, బిందు; మ్యూజియమ్ పై అంతస్తునుండి.

"ఇక చాలు బాబూ...." అన్నది బిందు.

"అదేదో బొమ్మ వచ్చి గంట కొడుతుందట, అది చూచి వెడదాం" అన్నాడు హర్ష.

"అది కిందనే పద," ఒక చోట వరండా ముందున్న, ఖా
స్థలంలో బెంచీలమీద చాలామంది కూర్చున్నారు.

"ఇక్కడే...." అన్నది.

"యెప్పుడు కొడుతుంది?"

బిందు వాచి చూచుకుంది, హర్ష చూచాడు.

"మరో అయిదు మినిషాల్లో కొడతారు."

ఇద్దరూ వెనక్కు వెళ్ళారు. హర్ష జేబులో చెయ్యిపెట్టి పే
సెనగప్పు తీశాడు.

"ఊఁ....తీసుకో."

ఇద్దరినీ కలిపి కొందరు వింతగా చూడటం మొదలుపెట్టా
వారిని మోచేత్తో పొడిచి చూపించింది.

"నాన్సెన్స్! అందుకే ఐ హేట్ దిస్ కంట్రీ పీపుల్."

"ఫారిన్ కంట్రీస్‌లో ఉండవా?"

"నాట్ ఎట్ ఆల్...."

గంట కొట్టాడు ఒక చిన్న మనిషాకారం బొమ్మ. అందరి
గోలగా అరుస్తూ లేచారు.

"కమాన్!" హర్ష చేయి అందించాడు. అతని చేయి అం
కుని లేచింది.

"యెక్కడికి?"

"జూ దగ్గరే!" ఆటో తీసుకుని జూకు వెళ్ళారు.

"ఈ జంతువులకి ప్రాపంచిక విషయాలతో సంబంధం ఉ
మనుషులకి చాలా పోలికలున్నాయి కదూ!" హర్ష అడిగాడు బోను
ఉన్న పులిని చూపిస్తూ.

"యెలా?"

"సాంప్రదాయాలు కట్టుబాట్లు ఈ బోనుల్లాగే కనిపించవ
అన్నాడు.

"నేను అంత డీప్‌గా ఆలోచించలేదు."



"ఈ జూ ఏముంది? 'లివింగ్ డెసర్టు' చూశావా?"

"ఉహూఁ,"

"అది చూడు. వండర్‌ఫుల్ పిక్చర్."

"ఈసారి వస్తే చూస్తాను" అన్నది కాసేపు తిరిగి ఇద్దరూ
ఒక చోట పచ్చికమీద కూర్చున్నారు.

"బెల్ బాటమ్‌లో జర్నీ కంఫర్టుబుల్‌గా లేదూ?"

"అఫ్‌కోర్స్" అన్నది. చిప్స్ పొట్లం తీసింది తన భుజానికి
తగిలించుకున్న బ్యాగులోనుండి.

"పార్కుల్లో నేచురల్ బ్యూటి కనిపిస్తుంది" అన్నాడు.

"నో....నో ఇదంతా కత్తిరించి పాడుచేశారు. తిరుమలకు
వెడుతుంటే, కొండలపై చూచేది నేచురల్ బ్యూటి."

"మేం వెళ్ళాలి ఈ సారి" అన్నాడు.

"పెద్దమ్మ ప్రతి సంవత్సరము వెడుతుందట కదా!"

"మమ్మీతో వెడితే లేనిపోని కట్టుబాట్లు. ఐ హేట్ దట్
బార్బేరియన్ సిస్టమ్" అన్నాడు.

"అమ్మ అలా యెప్పుడు కట్టుబాట్లలో పెట్టదు,"

"యు ఆర్ లక్కీ....మరి నీ ఉడ్‌బి....అదే మురళీకృష్ణ....
మైగాడ్ మోహనమురళీకృష్ణ అని పెట్టలేదు....ఆయన యెటువంటి
వారు?"

"వ్హాట్ డు యు మీన్!"

"ఇలా తిరుగుతూ హాయిగా గడపటం ఇష్టపడతారా?
లేక...."

"నాకేం తెలుసు?"

"పూర్తిగా తెలియక ముందే వివాహానికి యెలా అంగీకరిం
చావ్."

"దట్ ఈజ్ ఆల్సో ఎ పాయింట్...." ఆలోచనలో పడింది
బిందు. కాని వెంటనే తల్లి, తండ్రి కళ్ళముందు మెదిలారు. వాళ్ళది
పెద్దలు నిర్ణయించిందే....మరి అన్యోన్యంగా ఉంటారేం?

"ఒకప్పుడు అలా జరగవచ్చు. ఐ అగ్రీ. ఇప్పుడు మన
ఆ పాత పద్ధతిని ఖండించాలి."

"వధూవరులు ఇష్టపడి చేసుకునేదే పాత పద్ధతి అంటారు
తెలుగు మేడమ్."

"డామిట్! మీ తెలుగు మేడమ్‌కు ఏం తెలియదు."

"స్వయం వరము, రాక్షస వివాహము ఇవన్నీ ప్రేమ పెళ్ళి
నట కదా."

"హో! నో. ఆ ప్రేమకు మాడర్న్ ప్రేమకు కంపారి
లేదు."

"తరువాత మాట్లాడుకుందాము. చార్మినార్ చూచి ఇం
వెళదాం."

"అదేం గోలుకొండ కోట చూడవద్దూ!"

"రేపు నాన్నగారితో వెళదాము."

"నో....నో. మనమిలా స్వేచ్ఛగా మాట్లాడుకోలేము బిందూ!"

"మరెలా" ఆమె కళ్ళు విప్పింది. హర్ష ఆమెవంక చూశా
చిన్న చేప పిల్లల్లా అటు ఇటు కదాలాడే కళ్ళు పెన్సిల్‌తో చి
కారుడు గీసినట్టున్న ఆమె కనుబొమ్మలు చూస్తూ కూర్చున్నా
'నిజమైన అందం బిందుది', అనుకున్నాడు.

ఆ సాయంత్రము ఇద్దరు ఇల్లు చేరేసరికి, రాజారామ్ ర
ట్టుంది. హేమలత బయట నిలబడింది.

"దినమంతా తిరిగారా? ముఖం యెలా వాడిపోయిం
చూడండి." ఆప్యాయంగా ఇద్దరి భుజాలపై చేతులు వేసిం
హేమలత.

"నీకో మంచి వార్త బిందూ!"

"ఏమిటి? నేను ఆర్డరుచేసిన వెంకటగిరి చీరలు వచ్చాయా!
అన్నది ఉత్సాహముతో.

హేమ క్షణం విస్తుబోయింది. ఈపిల్ల ఇంకా యెదగలే
చీరల, నగల గొడవ తప్ప పరేం పట్టదు" అనుకుంది.



"మాట్లాడవేమమ్మా!"

"చీరలు కావు." అన్నది డ్రాయర్ లాగి ఉత్తరం అందిస్తూ.

"బ్యూటి క్లినిక్ వాళ్ళు రాశారా!" ఉత్సాహంగా విప్పింది.
ది మురళి ఉత్తరం.

"ఓ...." నవ్వుకుని చదువుకుంది. తల్లి, తండ్రులకు నమ
స్కారాలని చెప్పమన్న చోట, ఆపి పక్కున నవ్వింది.

"ఏమిటే!"

"ఏం లేదమ్మా. ఓల్డ్ గయ్...." తల్లికి ఉత్తరం ఇచ్చింది.

"నా కెందుకే."

"ఎవ్వరూ చదవనంత, నాకే పరిమితం అయినంత మధు
రంగా ఏం రాయలేదులే." తల్లిమీదికి విసరి పైకి వెళ్ళిపోయింది
బిందు.

"ఒట్టి పిచ్చిది." నవ్వుకుని ఉత్తరం డ్రాయరులో దాచింది.

రెండవరోజు రాజారామ్ తీసుకువెళ్ళి గోలకొండ కోట, మిరా
మ్ ట్యాంక్ తిప్పుకొచ్చాడు. కార్లో వెళ్ళినా ఇబ్బందిగా ఫీలయ్యాడు
హర్ష.

"బిందూ! రేపటినుండి మనమే వెళదాము" అన్నాడు మెల్లగా.
ఆమాట కళమ్మ విన్నది.

"ఇంకా ఇక్కడే ఉందామా! ఎల్లుండికి రిజర్వేషన్ చేయిం
కు వచ్చాడు బాబాయి."

"మరో వారం రోజులుందాము మమ్మీ."

"చదువు చట్టు బండలయినా ఫరవాలేదా?"

"ఐ హేట్ ద అయిడియా! చదువు యెక్కడికి పోదు."

"వింటున్నావా హేమ నీ కొడుకుమాటలు!"

ముందు సీట్లో కూర్చున్న హేమ నవ్వింది, వెనక్కు తిరిగి.

"ఇప్పుడు వెళ్ళండిరా; మళ్ళీ బిందు పెళ్ళికి తప్పక వద్దురు
ని...."

చేదు మింగినట్టు ముఖం పెట్టాడు. బిందు కిల, కిల నవ్వింది.

# 7

"హేమా!....ఏమిటే....ఏమంటున్నారో విన్నావా...." గా

అంది కళమ్మ.

"అక్కా! కాసేపు నువ్వు విశ్రాంతి తీసుకో. అదంతా కు
తనపు చేష్ట. వాళ్ళకేం తెలుసు. తమాషా చేసివుంటారు." న
చెప్ప చూచింది.

"అమ్మా! మరోసారి చెబుతున్నాను. నేను హర్ష ప్రేమిం
కున్నాము. పెళ్ళి చేసుకుంటాము.

"బిందూ!"

"ఏం? యెందుకా బెదిరింపు!"

"ముందు నువ్వు నోరు ముయ్యి." కోపంగా చూచిం
అక్కగుండె రాస్తూ.

రాజారామ్ డాక్టరును వెంట బెట్టుకువచ్చాడు. అతను ప
చేసి గుండెనొప్పి కాదని తేల్చాడు.

"నాకు వివరాలు అక్కరలేదు. ఏదో వినకూడని విషయ
విన్నది....అవునా...."అన్నాడు మందు సిరింజ్‌లోకి యెక్కిస్తూ.

"ఊ...." అన్నారు ఇద్దరు ఒకేసారి.

"షాక్, అరగంటలో తేరుకుంటారు." ఏం ఇవ్వాలో
రంగా చెప్పి డాక్టర్ వెళ్ళిపోయాడు. రాజారామ్ ఆలోచిస్తూ మె
ఇంట్లోకి వచ్చాడు. ప్రక్క గదిలో గల్లంతు వినిపించింది. అ
వెళ్ళాడు. హేమ కూతురి చెంపలు వాయిస్తోంది. బిందు కిక్కు
మనటం లేదు.

"హేమా!" భార్యను ఆపాడు.

"ఏమిటండీ....దాని మాటలు విన్నారా! ప్రాణం పోయి
హర్షనే చేసుకుంటుందట" అన్నది రొప్పుతూ.



"అలాగే కానియ్యి. నువ్వు ముందు అవతలకు పద."

"ఏమిటండీ! మీరు దాన్నే సమర్థిస్తున్నారా? వాగ్దత్త అయిన
పిల్ల...."

"యెవడిని అడిగి వాగ్దానము చేశారు?" రోషంగా అడిగింది
బిందు.

"నీకు తెలియదా?"

"ఆ తెలుసు మహా. అన్ని అనుకుని అతన్ని చూపించారు.
అప్పుడు హర్షతో పరిచయము లేదు కాబట్టి. అతన్ని చేసుకుందాము
అనుకున్నాను."

"నువ్వు....నువ్వు నా కళ్ళముందునుండి వెళ్ళిపో....హర్ష
నీకు అన్న అవుతాడే....అన్న."

"నాన్సెన్స్!"

"బిందూ! నువ్వు అనుకున్నట్టే జరుగుతుంది. ఈ లోపల
ఇల్లు విడిచి పోవాలని మాత్రం ప్రయత్నించకండి."

"నో....నో..... అలా యెప్పుడూ చెయ్యను నాన్నా. అంత
వరికి దాన్నయితే రిజిష్టర్ మారేజో, గుడిలోనో చేసుకుని వచ్చేదాన్ని."

"థాంక్స్. పెద్దమ్మను కన్విన్స్ చెయ్యండి."

"మంచిది...."

"ఏమిటిది మీకు మతి పోయిందా?"

"హేమా ఇప్పటి వరకు నామతి సరిగ్గానే ఉంది. నువ్వూ
చిన్నపిల్లలా వాదిస్తే మతి పోతుంది" అన్నాడు. ఆమెను బలవం
తంగా పైకి తీసుకువెళ్ళాడు. ఈ గొడవకు మూలకారణమయిన
హర్షమాత్రం చిన్నగా నవ్వుకుంటూ, సిగరెట్టు కాలుస్తున్నాడు వరం
డాలో కూర్చుని.

చెల్లెలు, మరిది పైకి వెళ్ళారని నిర్ధారణ చేసుకున్న కళమ్మ
మెల్లగా కళ్ళు విప్పింది. మెల్లగా లేచి కిటికీ దగ్గరగా వెళ్ళింది.

"బాబూ.....హర్షా...."

"మమ్మీ!" ఆశ్చర్యంగా చూచాడు. తల్లి పట్టుదల తమ యెరగనిది కాదు. తమ ముఖమే చూడదని అనుకున్నాడు.

"నేను లేస్తే పిన్ని కేకలు వేస్తుంది....కాస్త ఇంట్లోకి రా." అన్నది. ఆమె హృదయము పచ్చి పుండులా ఉంది. ఉదయము ఫ హారం చేసేటప్పుడు, చల్లని వార్త మెల్లగా ప్రకటించారు. హ బిందు. యెవరడ్డు పెట్టినా తమ వివాహము ఆగదని ఖచ్చితంగ చెప్పారు. ఆమాట వింటూనే కళమ్మ అదోలా అయిపోయిం హేమలత పట్టుకోకపోతే క్రింద పడిపోయేదే. ఒక్కరోజు ఏవా లేకుండా గడిచిపోతే యెంత బావుండేది!

"మమ్మీ!"

"రా....."వెనక్కు వచ్చి మంచంమీద కూర్చుంది. హ దూరంగా కూర్చున్నా విపరీతంగా సిగరెట్టువాసన వస్తోంది.

"హర్షా! నాదొక్క మాట వినరా. నువ్వు కులంకాని పిల్లన వీదింటి పిల్లను తెచ్చినా నాకేం అభ్యంతరములేదు! కాని చూస్తూ చూస్తూ చెల్లెలు....చెల్లెలి వరుసయిన పిల్లను చేసుకుంటే యె చూడనురా...." అంది బాధగా.

"మమ్మీ! ఒక్కమాట అడిగేదా?"

"అడుగు!" అన్నది అసహాయంగా.

"మీకు డాడీ ఏమవుతారు?"

"అదేం ప్రశ్న!"

"చెప్పు మమ్మీ! ఏం వరస?"

"మా మామయ్య కొడుకు, బావ."

"మీ మామయ్య మీ అమ్మ కేమవుతారు?"

"మతిగాని పోయిందా? అన్నవుతాడు."

"అవుతాడా! మరి మీ అమ్మ, అన్నయ్య ఒక్క తల్లిపిల్లలే వారిద్దరి పిల్లలు వివాహము చేసుకుంటే లేని తప్పు, మీ అక్క



చెల్లెల్ల పిల్లలం మేము చేసుకుంటే తప్పేమిటో అర్థం కావటం లేదమ్మా."

"నీకు అర్థం కాని విషయాలు చాలా ఉన్నాయిరా."

"ఏమిటో చెప్పకూడదా?"

"అలా చేసుకోరు. అది మన సాంప్రదాయానికే విరుద్ధం. ముస్లింమ్స్ చేసుకుంటేనే మనవారు హేళనచేసేవారు."

"యెందుకు?"

ఆ 'యెందుకు' జవాబు లేదు. ఆమె లాజిక్ చదవలేదు. ఆమె క్షణం ఆలోచించింది.

"చూడు హర్షా! శాస్త్రరీత్యాకూడా ఈ బంధుత్వంలో పెళ్ళి ఆరోగ్యకరము కాదని, డాక్టరు, రచయితలూ అయిన ఓ ప్రముఖ వ్యక్తి రాశారు. ఆ పుస్తకం చదువుతావా?"

"చదువుతానులే. మమ్మీ, నువ్వు డాడీ యెప్పుడయినా పోట్లాడుకున్నారా?" హర్ష ముఖంలో నవ్వు చూచి చికాకు పడింది.

"నీ చిన్నప్పటి సంగతి వదిలేయి. నీకు తెలివి వచ్చాక కొట్లాడామా?" తమ అన్యోన్యతను గర్వంగా చెప్పుకుంది.

"నేను చూడలేదు. మరింకో విషయం నేను పుట్టినప్పటి నుండి అనారోగ్యంగా పెరిగానా?"

"ఆమాట యెవరంటారు! నీది మంచి తత్వం. ఏదయినా జబ్బుచేసినా తెల్లవారే సరికి ఆరోగ్యవంతుడవు అయ్యేవాడివి."

"మరి ఒకే రక్తం, ఒకే మనుష్యుల థియరీ తప్పు కద మమ్మీ?"

తెల్లబోయింది కళమ్మ. తన కళ్ళముందు పుట్టిన కొడుకు తనకు నిజమిదని చెబుతున్నాడు.

"హర్షా!"

"యెందుకు మమ్మీ అరుస్తావు. మీకు అనుకూలంగా బంధుత్వాలు మీరు తిప్పుకుంటే, మాకు అనుకూలంగా మేము మార్చుకుంటాము. ఐ లైక్ దట్ దేమ్. దట్స్ ఆల్" అన్నాడు.

"నా కంఠములో ప్రాణముండగా ఈ పెళ్ళి జరగదు" యెంత శాంతంగా చెప్పబోయినా కంఠములో తీవ్రత ధ్వనించింది.

"మమ్మీ! యెందుకు జరగదో కారణాలు చెబితే, నేను మానేస్తాను."

"నా కిష్టం లేదు అంతే."

"నా కిష్ట మయింది. అంతే...." గది వదిలిపెట్టి వెళ్ళిపోయాడు. కళమ్మ అచేతనంగా, రాయిలా కూర్చుంది చాలాసేపు హర్షకు టెలిఫోన్ చేయించి పిలిపించిన తన తొందరపాటుకు తిట్టుకుంది. ఆమె ఈ బంధుత్వానికి రాజీపడటము అటుంచి, ఊహించలేక పోతోంది. అదికాక బిందు పెళ్ళి నిశ్చయమయింది. రాజారావు పేరుప్రతిష్ఠలున్న బిజినెస్ మాగ్నెట్. ఆయన కెంత అవమానము హర్ష తండ్రి చెబితే తప్పక వింటాడన్న నమ్మకం ఉంది. అందుకే పనివాడిని పంపి భర్తకు టెలిగ్రామ్ ఇప్పించింది.

కాస్త నిశ్చింత అనిపించింది. 'ఛీ ఏం పిల్లలో లేకుంటేనే హాయి.' 'ఉంటే ఓ యిద్దరు ముగ్గురు ఉండాలి. ఒక్క పిల్ల ప్రాణ సంకటం....' అనుకుంది. పైకి వెళ్ళుదామా అని మెట్ల వరకు వచ్చి వెనక్కు తిరిగి పోయింది.

* * *

భర్త పైకి తీసుకు వచ్చి, తొందర పడవద్దని చెప్పాడు అలాంటి క్లిష్ట పరిస్థితి యెదురయితే, ఆమె భర్త మాట 'తు. చ. తప్పక పాటిస్తుంది. అందుకే మాట్లాడక పడకపై దొర్లసాగింది.

"నేనొక్కసారి ఆఫీసు వైపుకు వెళ్ళి మా పార్టనర్‌కి అంత వప్పగించి తరువాత సంగతి ఆలోచించుదాము."

సరేనన్నదే కాని ఆమె మనసు పరి-పరి విధాలుగా పోతోంది హర్ష, బిందులను ఒక్క చోట ఊహించలేక పోతోంది. మ... తిరిగి వచ్చాడు రాజారామ్.

"హేమా!"



A99

"ఊ."

"మనము విచారించినంత మాత్రాన జరిగేవి ఆగవు. నువ్వు మురళి వ్రాసిన ఉత్తరం చదివి తగు రీతిన జవాబు ఇవ్వాలి."

"నేనా?"

"అవును. ఈ సమస్య తేలే వరకు వచ్చే ఉత్తరాలకు జవాబు ఇస్తూ ఉండు. ఆ తరువాత ఆలోచిద్దాం."

"ముఖ్యం అంటారా?"

"అనే అనుకుంటున్నాను. అతను అపార్థం చేసుకోగలడు."

అతను వెళ్ళిపోయాక, నెమ్మదిగా క్రిందికి వచ్చింది.

"రాఘవులూ! అమ్మాయి ఏది?"

రాఘవులు ఆ ఇంట్లో గుమస్తా. పైపనులు చూస్తుంటాడు.

"హర్షబాబు, అమ్మాయిగారు బయటికి వెళ్ళారు." అన్నాడు.

నిట్టూర్చింది. అక్క గదిలోకి తొంగి చూచింది. నిదుర పోతుందో, లేదో గాని కళ్ళకు చేతులు అడ్డం పెట్టుకుంది. ఎంత నిశబ్దంగా వచ్చిందో అంతే నిశబ్దంగా వెనక్కు తిరిగి, బీరువాలో నుండి ఉత్తరం తీసింది. ఆ బీరువా బిందుది. అస్తవిస్తంగా పడి ఉన్నాయి చీరలు, బెల్ బాట్ పాంట్స్. అన్నీ తీసి ఓ పద్ధతి ప్రకారము సర్దిపెట్టింది.

ఉత్తరం తీసుకుని బయటికి వచ్చింది. కాసేపు పూలమొక్కలు చూస్తూ నిల్చుంది. ఆమె మనసు వేసవికాలంలో మిట్ట మధ్యాహ్నపు వాతావరణములా ఉంది. యెందుకిలా జరిగింది? వయసు ప్రభావమా? తను స్వేచ్ఛగా తిరుగనిచ్చింది యెందుకు? అన్నా, చెల్లెళ్ళు అన్న భావముతో, ఈ నాటికి ఓ కొత్తసత్యం తెలిసివచ్చింది. వయసు విచక్షణను కోల్పోతుందని. ఉత్తరం జాగ్రత్తగా పట్టుకుని పైకి వచ్చింది. ఆ ఉత్తరం విప్పుతుంటే ఏదో సంకోచము కల్గింది. మురళీకృష్ణపై జాలిలాంటి భావము కలిగింది.

ప్రియమైన హిమా!

ఇక్కడకు క్షేమంగా చేరాను. ఈ సారి యెందుకో కాలంగడపటం కష్టంగా అనిపిస్తోంది. రోజుకు గంటలు పెరిగా యేమో, ఒంటరిగా కూర్చోగానే నీవు గుర్తుకు వస్తుంటావు. ఈ అపరిచిత యువతి ఇంత సన్నిహితంగా యెలా వచ్చిందా అని ఆశ్చర్యపోయాను. రాయటాని కూర్చునే ముందు యెన్నో ఊహలు, వాటిని కాగితంపై పెట్టాలని, కలం కదప బోతే ఒక్కటీ గుర్తుకు రావటంలేదు.

మీ అమ్మా, నాన్నలకు నమస్సులు అందజేయి. ఇక ఉంటాను మరి.

నీ

కృష్ణ.

హేమ ఉత్తరం మడిచిపెట్టింది. ఒక్క విషయము తెలిసిం అతన్ని కృష్ణ అని కూతురు పిలిచేదని. ఏమని రాయాలి! ఆ పు రాయలేక పోయింది. క్రింద నవ్వులు వినిపిస్తే కూతురు వచ్చింద దిగివచ్చింది. హర్ష, బిందు ఏం జరుగనట్టే ఫ్రిజ్‌లోనుండి 'కో కోలాలు' తీసి తాగుతున్నారు. గది గుమ్మంలో నిలబడి వాళ్ తీవ్రంగా చూస్తోంది కళమ్మ.

"బిందూ!"

"ఏమిటమ్మా?"

"ఒక్కసారిలా వస్తావా?"

బిందుకు వెళ్ళాలని లేదు. ఉదయము తల్లిలో మరో తల్ చూచింది బిందు, 'తన కిష్టము లేనిపని అమ్మకాదు కదా, భగవంతు కూడా చేయించలేడు.' అనుకుని, సీసాబల్లపై పెట్టి పైకి వచ్చిం బాల్కనీలోని పూలకుండ్లను చూస్తూ నిలబడింది హేమ. అ కూతుర్నీ, అప్పుడే విచ్చుకుంటున్న గులాబిని మార్చిమార్చిచూచిం

"పిలిచావు?" అసహనంగా అడిగింది.

"కూర్చో!" హేమ అక్కడేఉన్న కుర్చీలో కూర్చుంది.



ప్రక్కనున్న కుర్చీ కూతురికి చూపింది. తల్లిని చూడ కుండానే కూర్చుంది.

"మురళీకృష్ణ ఉత్తరము చూచావు కదా. ఏం జవాబు వ్రాయ మంటావు?"

"నాకేం తెలుసు?" ముఖమంతా కందగడ్డలా తయారయింది.

"నీ ప్రమేయము లేకుండా ఈ సంబంధము కుదిర్చామా?"

"అమ్మా! ఒకకొట్టుకు వెళ్ళి ఒకచీర చూస్తాం కొందామని అనుకుంటాము. మరోకొట్లో మంచిచీర కనిపిస్తోంది ఏదికొంటాము?"

"మనుషులకు చీరలకు పోలిక తెస్తావా?"

"పాతకాలపు భావాలు మానాలమ్మా. వెధవ సెంటిమెంట్లు మన స్వేచ్ఛను అరికడుతున్నాయి. వివాహము అయ్యాక విడాకులు పుచ్చుకునే కాలములో ఈ గోలంతా ఏమిటమ్మా."

"హర్షకంటే అందమైన వాడు కనిపిస్తే అతన్ని చేసు కుంటావా మళ్ళీ."

"తప్పకుండాను. ఇందులో సిగ్గుపడాల్సిం దేముంది!"

హేమలత తెల బోయింది. ఏమిటీ విపరీతము.

"మన ఇష్టమొచ్చినట్టు తిరిగే చాన్స్ ఉంటే, మనచుట్టూ పరిధి గీసుకుని బాధ ఎందుకు పడాలి!"

"అవును సుఖపడే అవకాశాలున్నాయి, దుఃఖపడమని అనటం లేదు. వావి వరస అక్కరలేదా?"

"వావి వరసలు మనమేర్పరచుకున్నాము. నన్ను విసిగించ కమ్మా. నా నిర్ణయము మారదు." అన్నది. హేమలత అసహాయంగా చూచింది. ఆమెకళ్ళల్లో నీళ్ళుతిరిగాయి.

"నా మాట విను బిందూ! పెద్దమ్మ పొద్దటినుండి వచ్చి మంచి నీళ్ళుకూడా ముట్టలేదు."

"ఐ డోంట్ కేర్ పెద్దమ్మ, చిన్నమ్మ. ఒకరికోసము త్యాగాలు, తద్దినాలు చేసే మూర్ఖురాలినికాదు. ఆ సంగతి గుర్తుంచుకో.

హర్ష నన్ను ఇష్టపడ్డంతకాలము, నేను యెవర్ని లెక్క చేయను
అన్నది. లేచి, విస, విస నడచి వెళ్ళిపోయింది. ఒక్కసారి ఛ
చెప్పిన జమునకథ కళ్ళముందు కదలాడింది హేమలతకు. కొ
విషయాలలో అనవసరంగా భయపడతాము. ఆ భయము నిజమ
తీరుతుంది. బిందు జమున పోలికలతో పుట్టిందని, అదే మన స్త్రీ
అబ్బుతుందో ఏమోననీ భయపడినంతా జరిగింది,

అరగంట తరువాత నౌకరు తెచ్చినకాఫీ తాగి, లేచి కాగిత
కలం తీసుకుంది, తప్పుచేస్తున్నానేమో అని కాసేపు బాధపడింది.

డియర్ కృష్ణా!

నీ ఉత్తరం అందింది. ఏంరాయాలో తెలియక ఆల
స్యం చేశాను! అన్యధా భావించకు. నీవు వ్రాసే ఉత్తరాలు
రాస్తూఉండు. నేను రాయటం ఆలస్యం అయినా మరేం అను
కోకు. అమ్మ, నాన్న నిన్ను అడిగామని చెప్పారు.

నీ
హేమ.

యెన్నో రాయాలని ఉంది. మోసము చేసినట్లవుతుం
క్లుప్తంగా ముగించివేసింది. ఆ ఉత్తరం నౌకరుచేతికిచ్చి అక్క
లోకి వెళ్ళింది. కళమ్మ ఆవేశం ఇంకా తగ్గలేదు.

"హేమా! నా కో ఆలోచన వచ్చిందే. ఈ అన్యాయ
చూడలేను. చిటికెడు విషమయితే చాలు. నేను తీసుకుంటాను."

"అక్కా! నువ్వు విషము తీసుకుంటే సమస్య పరిష్కారమ
అవుతుందా?"

"అవునే....వాడికే, ఆ చదువుకున్న మూర్ఖుడికి ఇష్ట
అప్పుడు సమస్యకు పరిష్కారము దొరుకుతుంది."

"నువ్వు భోజనముచేసి విశ్రాంతి తీసుకో అక్కా. బావవస్తే
ఆ తరువాత ఆలోచించుదాము." అన్నది మెల్లగా.

"ఏం బావనో. ఏమాలోచనలో....." నిటూర్చి కళ్ళు



ఉంది. ఇవేం తమకు పట్టనట్టు పేకాడుతున్నారు, కథానాయకి, కథా
నాయకుడు.

# 8

"....ఇదిరా చంద్రా పరిస్థితి. నన్నేం చేయమంటావు? వదిన
అన్నయ్య వస్తే హర్ష వింటాడని చాలా ఆశతో యెదురు
చూచింది. అతను వచ్చినా, యెవరము యెన్ని విధాలుగా చెప్పినా
వినటం లేదు."

"లీవ్ ఇట్ టు మి రాజా!" స్నేహపూర్వకంగా స్నేహితుడి
భుజం తట్టాడు పూర్ణచంద్ర.

"ఈ లోగా ఆవిడ ఏ అఘాయిత్యం చేస్తుందోనని భయంగా
ఉంది. నేను జమునలా తన నిర్ణయము తీసుకునే వయసు రాక
పూర్వమే వివాహము చేద్దాం అనుకున్నాను."

"కొంచెము స్థైమివ్వరా. ప్లాటోనిక్ లవ్, ఇన్‌ఫాచుయేటెడ్
లవ్ అయినా తేలికగా టాటిల్ చెయ్యవచ్చు....ఈ కేసు చిత్రంగా
ఉంది. వారితో ఒకసారి మాట్లాడితేగాని ఏం చేద్దామన్నది ఆలోచించ
లేనురా."

"సైకియాసిస్ట్ దగ్గరకంటే రాకపోవచ్చు."

"సాయంత్రము ఏదయినా పిక్చర్ ప్రోగ్రామ్ అరేంజ్ చేయి.
యే థియేటరో ఫోన్ చేయి."

"మంచిది. ఒకవేళ సినిమాకు వెళ్ళం అంటే?"

"తరువాత ఆలోచిద్దాం....రాజా! నువ్వేం కంగారు పడకు!
యెదగని మనసులు. ప్రతిదీ లాజిక్ ప్రయోగించే మాట్లాడుతారు.
వాటిని విదానంగా టాకిల్ చెయ్యాలి."

"ఏమిటోరా నా మతి పోతూంది. అటు వాడుఒక్కడే పిల్ల

వాడు, ఇటు బిందు మాకు ప్రాణం. గట్టిగా చెప్పనూలేము. వదినలా బయటపడదు గానీ హేమకూడా చాలా బాధపడుతోంది.

"నేను రాత్రికి వస్తాను. నువ్వు వెళ్ళిరా." రాజారామ్‌ను బయటివరకు తెచ్చివదిలాడు. అతనికోసము చాలామంది ఉన్నారు బయట. రాజారామ్‌కు మరి కాసేపు కూర్చోవాలని ఉంది. కాని స్నేహితుడు యెంత బిజీమనిషో, తెలుసు. ఇంటిదారి పట్టాడు. దారిలో దిల్షాన్ టాకీస్ కనబడింది.

"నాన్నా! 'బాబీ' రెండుసార్లు చూచావ్-వద్దు అంటుంది అమ్మ." అని ఫిర్యాదు చేసే బిందు గుర్తుకు వచ్చింది. కారు పార్క్ చేసి. ఫస్టుషోకు అడ్వాన్సు బుక్కింగు చేయించుకుని వచ్చాడు.

అతనింట్లో అడుగుపెట్టి అలాగే ఆగిపోయాడు. మురళీకృష్ణ తండ్రి చలపతిరావు హేమలతతో మాట్లాడుతున్నాడు. అతను వస్తాడని కలలోకూడా ఊహించి ఉండలేదు.

"అదుగో, రానేవచ్చేశారు." హేమలత భర్తవంక చూసింది. ఆమె చూపులలోని ఆరాటం గ్రహించాడు. అతి ప్రయత్నముమీద తన భావాలు అదిమిపట్టాడు. చిరునవ్వు ముఖానికి పులుముకుని ముందుకు వచ్చాడు

"అదేమిటి బావగారూ, ఫోన్‌చెయ్యకుండా వచ్చారు!"

"మీకు ఏమయినా పనిఉందా?"

"అబ్బెబ్బే! పనిఉందని కాదు. ఫోన్‌చేస్తే బయటికి వెళ్ళకుండ ఇంట్లో ఉండేవాడిని కదా అని."

"మరేం ఫరవాలేదు. మా కోడల్ని ఒకసారి చూద్దాం అని వచ్చాను. పెద్దమ్మాయి మద్రాసునుండి వచ్చింది. మీ రంతా ఒకసారి వస్తే. హిమబిందును అమ్మాయి చూస్తుంది. సరదాగా కలుసుకుంటాము."

"చెప్పరేం. అలాగే వస్తాము. హేమా, బావగార్కి కాఫీ ఇచ్చేది ఏమయినా ఉన్నదా, లేదా!"



"భలేవాడివోయ్ బావా. మీకు లోపం చేస్తుందేమోగాని. మా పిల్లాయే కదా. మీకు ఇవ్వదా," అన్నాడు.

తన కంగారులో గమనించలేదు. యెదురుగా టీపాయిమీద ప్లేటు, పళ్ళు కనిపించాయి. ఖాళీకప్పులుకూడా ఉన్నాయి. హేమలత భర్తకు టీ తెచ్చింది.

"బిందు లేదా హేమా?"

"లేదు. షాపింగ్‌కు వెళ్ళారు." అన్నది. ఆమెకు చెమటలు పోస్తున్నాయి.

"అమ్మా! ఈ రోజు మంచిరోజు. నాకు కావల్సినవి నిమిషాలమీద దొరికాయి." బిందు బ్యాగు ఊపుతూవచ్చింది. హేమలత ముఖం తెల్లగా పాలిపోయింది. రాజారామ్ తనభావాలు పైకి కనిపించకుండా చిరునవ్వుతో కూతురు వంక చూచాడు. మాక్సీ వేసుకుంది. ఏ కళ నుందోగాని ముందుకువచ్చి చలపతిరావుకు నమస్కరించింది. ఆ వెనకాలే హర్ష వచ్చాడు.

"హర్షా ఇలారా" రాజారామ్ పిలిచాడు. ఏ కాస్త అవకాసము లభించినా, బిందు 'నాఉడ్ బి' అంటూ పరిచయం చేస్తుంది.

"మా వదినగారి అబ్బాయి. రిటైర్డ్ ఇంజనీరు చలపతిరావుగారు." పరిచయము చేశాడు.

"హాయ్. అంకల్..."

"హల్లో! ఏం చేస్తున్నావోయ్?"

"బిందుతో కలిసి ఊరుచుడుతున్నాను."

"భలేవాడివి." ఆయన నవ్వాడు. "మా ఇంటికి రండి మీరిద్దరు."

"ష్యూర్!" అన్నాడు హర్ష.

"పైకి వెళ్ళి నువ్వు, బిందు సినిమాకు తయారవ్వండి. నాకు, ఇంటికని బుక్‌చేసి పంపాడు మా పార్టనర్. నా కింటరెస్ట్ లేదు." రాజారామ్‌కు భయంగాఉంది. ఇంకొక్కమాట, మాటాడనిచ్చినా, ఏం తవక తవకలు మాట్లాడుతాడోనని.

"వ్హాట్ ఎ పిటీ! సినిమాలు ఇష్టముండనివారు ఉంటారా? ఏ
పిక్చర్?"

"బాబీ."

"థాంక్ యూ చిన్నాన్నా థాంక్యూ." హర్ష పైకి వె
పోయాడు. చలపతిరావు చిన్నగా నవ్వాడు.

"మనిషి యెదిగినా కుర్రతనపు చేష్టలు పోలేదండీ."

"అందులో ఈ సినిమాలొకటి! 'బాబీ' 'బాబీ' అంటూ ప
చస్తున్నారే. ఏం చూపాడండీ టీనేజర్స్ లవ్. మరిఅందరికి ఆ వయ
సులో ప్రేమించి కూర్చుంటే చెల్లుతుందా! పిల్లలను వాస్తవము ఆలో
చించనీయక ఉక్కిరి, బిక్కిరి చేస్తున్నాయి."

"నేను మీతో ఏకీభవించలేను. సినిమాలలో మంచి, చెడు
రెండు చూపిస్తున్నారు కదండీ. మంచిని అనుకరించరేం?"

"అక్కడే వచ్చిందయ్యా చిక్కు! కొన్ని క్రమబద్ధమైన అల
వాట్లు ఆచరణలో పెట్టాలంటే చాలా చిక్కులు. ఒకమ్మాయిని లే
దీసుకుపోవటం థ్రిల్లింగ్‌గా కనిపిస్తుంది. ముఖ్యంగా విద్యాహీనుల
టీనేజర్స్‌పై ఈ సినిమా ప్రభావం చాలా పడుంది."

"అవుననుకోండి." అతనికి చలపతిరావు యెప్పుడు వె
పోతాడా అని ఉంది. కళమ్మ సాయిబాబా గుడికి వెళ్ళింది. అతని
విభూతి ఇస్తే, పిల్లలకు పట్టిన గ్రహం తొలగిపోతుందని ఆమె
నమ్మకము. భర్తవచ్చాక కూడా కొడుకు తన నిర్ణయము మార్చు
లేదని, ఆమె పూర్తిగా ఏడుస్తూనే గడుపుతోంది. యెవరు కనిపిం
చినా, ఈ విషయము చెప్పి వల, వల ఏడుస్తుంది.

"మీ వీలు చూచుకుని రండి." చలపతిరావు లేచాడు, అతన్ని
సాగనంపి వెనక్కు వచ్చాడు. బిందు హర్ష తయారయి వచ్చారు.

"నాన్నా. అతనికి మా విషయము చెప్పావా?"

"చూడు బిందూ, దేర్ ఈజ్ స్లిప్ బిట్వీన్ కప్ అండ్ లి
అనే సూత్రము బాగా గుర్తుపెట్టుకో. ఇప్పటికి అయినది చాలు."



"ఓ....నో నాన్నా! హర్షతో నా వివాహం ఖాయం."

"నిన్ను వివాహం చేసుకోవద్దనటం లేదు. అయ్యేవరకు
గోప్యంగా ఉంచితే మంచిది."

"అగ్రీడ్...." వాళ్ళు బయటికి వెళ్ళిపోయినాక, మెల్లగా
వచ్చి పూర్ణచంద్రకు ఫోన్ చేశాడు.

"ఐ సీ. నేను ఇప్పుడే వెడుతున్నాను. నువ్వు అనవసరంగా
మనసు పాడుచేసుకోకు." పూర్ణచంద్ర ఫోన్ పెట్టేశాడు.

రాజారామ్ వచ్చి కూర్చున్నాడు. అతని యెదురుగా దిగాలుగా
కూర్చుంది హేమలత.

"ఏమంటాడు డాక్టరు?"

"వాళ్ళతో మాట్లాడాక చెబుతానన్నాడు."

"చలపతిరావుగార్ని చూడగానే నాపై ప్రాణాలు పైనే
పోయాయి. 'నీ వంట్లో బావుండలేదా?' అన్నప్పుడు నిజంగా బాపురు
మని ఏడ్వాలనిపించింది."

"మరీ అంత సున్నితంగా ఆలోచించకు."

"ఏమండీ, వెళ్ళి ఈ విషయాలు ఆయనతో చెప్పి మురళికి
వేరే సంబంధము చూసుకోమని చెప్పండి. తరువాత దీనిరాత ఎలా
ఉంటే అలా అవుతుంది."

"రేపు పూర్ణచంద్రతో మాట్లాడి, ఆలోచిద్దాం." అన్నాడు.

అతను సిగరెట్టు వెలిగించాడు. 'మనసులో భరించరాని బాధ
ఉన్నప్పుడు సిగరెట్టు కాలుస్తాను. నిద్రకు మందు కూడా పుచ్చుకుం
టాను హేమా....' అని భర్త పెళ్ళిఅయిన కొత్తలో అన్న మాటలు
గుర్తుకు వచ్చాయి. అయితే విపరీతంగా బాధ పడుతున్నాడన్నమాట.
పరీక్షగా చూసింది. ముఖము కమిలి పోయినట్టుంది. కళ్ళు లోతుకు
పోయాయి. 'రాజా!' అంటూ అతని భుజం మీద వాలి పోయింది.
ఆమె కన్నీటితో షర్టంతా తడిసిపోయింది.

"ఊర్కో! హేమా, ఏమిటిది?"

హేమ చాలా సేపు అతని భుజాన్ని అంటి పెట్టుకునే ఉండి పోయింది. అతను వెలిగించిన సిగరెట్టు అలాగే యాష్‌ట్రేలో పడేశాడు.

"అధైర్య పడకు హేమా, జీవితంలో మనము అనుకున్నవి అనుకున్నట్టు జరగవు." ఆప్యాయంగా వెనక్కి చేయి పోనిచ్చి ఆమె భుజాల్ని నిమిరాడు.

"హేమా!....ఓ హేమా...." బయటి నుండే అరుస్తూ వచ్చింది కళమ్మ. వెనకాలే ఆమె భర్త రాఘవరావు వచ్చారు.

హేమలత లేచి, ప్రక్క సోఫాలో కూర్చుని కళ్ళు ఒత్తుకుంది.

"నిజంగానే ఆయనలో మహత్తు ఉంది." ఆవిడ చెప్పిన వివరాలు విన్నారు. అతను ఒక మామూలు వ్యక్తిట. అతని నిర్మలమైన భక్తికి మెచ్చి, సిరిడీ సాయిబాబా, ఆయనను ఆవహించి, ఆయన ద్వారా భక్తులను పలుకరిస్తారట. భక్తుల సమస్యలు తనవిగా తీసుకుంటాడట. విభూతి పెట్టమని ఇచ్చాడట.

"నిజం రాజా! ఆయనతో మాట్లాడితే కష్టాలు తీరిపోయాయి అనిపించింది." అన్నాడు ఆయన.

రాజారామ్ చిన్నగా నవ్వుకున్నాడు. మనిషి కష్టం వచ్చినప్పుడు యెంత దుర్బల మనస్కుడయిపోతాడంటే, అతనికి పూచిక పుల్ల కూడా మంత్రదండంలా కనిపిస్తుంది. "ఓర్వలేనివారెవరో చేతబడి చేశారట. ఆయన విభూతి ఇచ్చారు. ఏరి?" అన్నది కలయ చూస్తూ.

"సినిమాకు వెళ్ళారు. వస్తారులే." అన్నాడు రాజారామ్.

"మేము రేపు వెళ్ళిపోతాము రాజా." రాఘవరావు అన్నాడు.

"రెండు రోజులు ఆగండి." అన్నాడు సాలోచనగా.

హేమలత వాళ్ళిద్దరికీ టీ తీసుకువచ్చింది. కళమ్మ స్వామివారి మహత్తు చెబుతూనే ఉంది.

# 9

హేమలత అలసటవల్ల నిదురపోయింది. ఆమె చేయి తన మీద నుండి తొలగించి, లేచాడు రాజారామ్. హౌస్ కోట్ వేసుకుని బాల్కనీలోకి వచ్చాడు. టైమ్ చూస్తే పది దాటింది. పిల్లలను పూర్ణచంద్ర తీసుకుపోయినట్టున్నాడు. లేకపోతే ఈపాటికి వచ్చేవారు అనుకున్నాడు. అరగంట నిల్చుని మరో రెండు సిగరెట్లు కాల్చాడు.

ఫోను మ్రోగింది. ఆదుర్దాగా యెత్తాడు రాజా. అవతల కంఠము వినగానే అతని ముఖం వికసించింది.

"రాజా! ఏం యెరగనట్టే ఇద్దరిని ఇక్కడకు తీసుకువచ్చాను. ఇద్దరూ చెప్పారు తాము వివాహము ఆడబోతున్నట్టు. క్యాజువల్‌గా నా సందేహాలు వెలిబుచ్చాను. మీకిచ్చిన జవాబులే ఇస్తున్నారు."

"నీ అభిప్రాయం ఏమిటి?"

"అమ్మాయి అతని రూపానికి ఆకర్షితురాలయింది. నో డౌట్....కాని అబ్బాయి అంత ఫ్రాంక్ కాదేమోననిపించింది. అతని ప్రేమ, ఆరాధన కార్యసాధనకు ఉపయోగిస్తున్నాడేమోనని అనుమానంగా ఉంది. ఒక విషయము రాబట్టు మీవాళ్ళ దగ్గర...."

"ఏమిటో త్వరగా చెప్పు."

"వాళ్ళ ఆర్థిక పరిస్థితి యెలా ఉందని!"

"అంత అవసరమా?"

"అవును. అది తేట తెల్లమయితే నేను ఆలోచించే ఏంగిల్ సరియైనదా కాదా, అన్న ప్రశ్నకు జవాబు దొరుకుతుంది."

"మంచిది." ఫోను పెట్టేశాడు.

రాజారామ్ ఇరుకులో పడ్డాడు. ఒకరి ఆర్థిక పరిస్థితిని అంచనా వేయటం తప్పు కాకపోయినా అడగటం యెంత పొరపాటో తనకు తెలుసు. రాఘవరావుకు చెడు అలవాట్లు లేవు. రాబడి బాగానే ఉంది.

మరి వ్యాపారము జూదము లాంటిదే. అతనో నిర్ణయానికి వచ్చాడు క్రింద కారు హార్న్ వినిపించింది. చటుక్కున లైటు ఆర్పేసి గది లోకి వెళ్ళిపోయాడు. హర్ష, బిందు వచ్చినట్టున్నారు. తను వారి కోసం యెదురు చూస్తున్నట్టు గాని, తన అర్ధింపుపైనే పూర్ణచంద్ర వారిని తీసుకువెళ్ళాడని ఏమాత్రం పసికట్టినా అంతా తారుమారు అవు తుంది. పూర్ణచంద్రకు మేడ గదిలో మరో ఫోన్ ఉంది. దాన్ని రహస్య సమాలోచనకు ఉపయోగిస్తాడు.

మర్నాడు టిఫిన్ తీసుకునేటప్పుడు రాజారామ్ చాలా ఉత్సా హంగా కనిపించాడు.

"వదినా! చలపతిరావుగారింటికి భోజనానికి వెళ్ళాలి సాయం త్రము. అతనితో బంధుత్వం సంగతి యెలా ఉన్నా నాకు చాలా సహాయము చేశాడు" అన్నాడు ఆమ్లెట్ ఫోర్క్‌తో త్రుంచుతూ.

"నాకేం అభ్యంతరం!" అన్నది.

"హర్షా, బిందూ, మీరు యెక్కడికీ ప్రోగ్రామ్ పెట్టుకోవద్దు" అన్నాడు. హర్ష, బిందు వంక చూచాడు.

"మేమెందుకు నాన్నా!"

"బిందూ! అక్కడ నిన్నెవరు బలవంతంగా పట్టి తీసుకు పోవడం లేదు. మనము వాళ్ళకు యెన్నో విధాలుగా రుణపడి ఉన్నాము." కాస్త కరుకుగా జవాబు చెప్పాడు.

"నేను ఏమన్నానని.... అక్కడ మాకు బోరు కొడుతుందని అన్నాను." నొచ్చుకుంది.

"అన్నయ్యా, మీతో ఓ విషయము మాట్లాడాలి. ఎలాగు ఈ పెళ్ళి విచ్ఛిన్నం అయితే అతను పరువుకోసమయినా తనిచ్చిన డబ్బు రాబట్టుకుంటాడు...." అని కూతురివైపు చూచాడు.

"బిందూ! మీరెందుకు ఇక్కడ-వెళ్ళి అవతల కూర్చోండి."

"అలాగే.... పోదాం పద హర్షా. అమ్మా, బోర్నవిటా అక్కడికే పంపించు." బిందు, హర్ష వెళ్ళిపోయారు. చిన్నగా



నవ్వుకుని ఒక్కసారి తన ముందు దూరంగా, బేసిన్ దగ్గర అద్దంలో కనిపించిన హర్ష ప్రతిబింబం చూచి చిన్నగా నవ్వుకున్నాడు.

"ఏమిటి రాజా, నీవు అప్పులు చేస్తున్నావా?"

"నీవూ, అని అడుగుతున్నావు. నీవు చేస్తున్నావా?"

రాఘవరావు జవాబు చెప్పక నిట్టూర్చాడు. రాజాయే మళ్ళీ చెప్పాడు.

"మరి నేను హేమను ఉద్యోగము యెందుకు చేయిస్తున్నానని అనుకుంటున్నావు. ఈ మేడ తాకట్టులో ఉంది. మీరో లక్ష రూపా యలు సర్దుబాటు చేస్తే. మేడ విడిపించి. అమ్మాయి విషయము సెటిల్ చేసి, ఈ మేడ అద్దెకిచ్చి, చిన్న ఇంట్లో ఉందామని ఆలో చిస్తున్నాను." రాజారామ్ చెప్పే మాటలు వింటుంటే హేమలతకు చిరుచెమట పట్టింది.

"ఏమిటిది?" అసహనంగా అడిగింది.

"హేమా! కాసేపు మమ్మల్ని మాట్లాడుకోనియ్యి. వారికంటే ఆప్తులు దగ్గరి వారెవరున్నారు మనకు?"

"రాజా! ఈ విషయములో నన్ను క్షమించు. గత అయిదారు సంవత్సరాలుగా వ్యాపారం అంతా నష్టంలోనే సాగుతూంది. అందుకే హర్షపై యెన్నో ఆశలు పెట్టుకుని బ్రతుకుతున్నాను." అతని గొంతు బొంగురు పోయింది.

"హర్షకీ విషయము తెలియ నీయకండి. వాడసలే సున్నిత హృదయుడు."

"అంత గుంభనంగా బ్రతకటం మీ అన్నయ్యకు చేతనవు తుందా? వాడికి అంతా చెప్పాడు." కళమ్మ విసుక్కుంది భర్త మీద.

"భలే చిక్కు వచ్చి పడిందే...." రాజారామ్ కాసేపు ఆలో చించి లేచాడు. అతనికి డైనింగ్ హాలు అవతల హర్ష యెదు రయ్యాడు.

"ఏమిట్రా?"

"నా పేరు వివిపిస్తే...."

"ఐసీ...." రాజారామ్ పైకి వెళ్ళాడు. హేమలత కళ్ళనిండా నీరు నింపుకుని అతని యెదురుగా నిల్చొంది.

"ఏమిటిది?"

"హేమా! అదంతా ఓ నాటకం. దయచేసి నాల్గు రోజులు ఓపిక పట్టు." అన్నాడు మృదువుగా ఆమె చెయ్యి నొక్కుతూ.

"ఈ ఒక్క పిల్లలేక పోయినా బావుండేది."

"ఛ....అవేం మాటలు. సమస్యలు ప్రతి ఇంటా ఉంటాయి. మనము అదృష్టవంతులము. రెండో పూట యెలా అన్న బాధ లేదు. నువ్వు కంగారు పడకు....ఆ తలుపు వెయ్యి. పూర్ణచంద్రకు ఫోన్ చెయ్యాలి. అలాగే పండ్లూ, పూలు తెప్పించు వాళ్ళింటికి పట్టుకు పోవాలి." అన్నాడు.

నెమ్మదిగా, వెళ్ళి తలుపు వేసి వచ్చింది. భర్త డాక్టరుకు చెబుతున్న విషయాలు శ్రద్ధగా వినసాగింది.

# 10

డాక్టర్ పూర్ణచంద్ర గడియారము వంక చూచాడు. నాల్గు గంటలు అయింది. తన కన్సల్టింగ్ రూమ్‌నుండి బయటికి వచ్చి, నర్స్‌కు, పనివాడికి చెప్పాల్సినవి చెప్పి ఇంట్లోకి వచ్చాడు- డ్రస్సు మార్చుకుని పైజమా, లాల్చి వేసుకున్నాడు.

"మైథిలీ! ఫలహారాలు తయారుగా ఉన్నాయా?"

"ఆ....మీదే ఆలస్యం." మైథిలి జవాబు ఇచ్చింది. అతను రోజు హర్షను, బిందును ఫలహారానికి పిలిచాడు. రెండు మూడు రోజులలో హర్ష వెళ్ళిపోతారట. అమ్మాయి కొన్ని విషయాలలో కచ్చితంగా రాజాయే. మరెందుకు ఆలస్యం అయిందో!" అనుకున్నాడు. మరో పది నిమిషాలకు హర్ష, బిందు చేతులు పట్టుకుని లోపలికి వచ్చాడు.



"హాయ్ అంకల్."

"హాయ్ డియర్, ఆలస్యం చేశారు."

"చూడు అంకల్ నిన్నటినుండి హర్ష డల్‌గా, అదోలా ఉన్నాడు." ఫిర్యాదు చేసింది బిందు.

"ఈజ్ ఇట్! ఏమిటి మైడియర్ యంగ్‌మాన్?"

"అబ్బే....ఏం లేదు. మదర్ చాలా అప్‌సెట్ అయింది."

"మళ్ళీ క్రొత్త ప్రాబ్లమ్ ఏమొచ్చింది?"

"నథింగ్...." హర్ష ఉత్సాహంగా లేదు.

"అవన్నీ సర్దుకుంటాయిలే....మైథిలీ! బిందు వచ్చింది."

"వస్తున్నా...." మైథిలి వచ్చింది. అందరూ ఫలహారము చేశారు. టీ త్రాగుతూనే, వాంతి చేసుకున్నాడు హర్ష.

"అరెరే...." మైథిలి కంగారుగా లేచింది.

"అందుకే అంకల్, అంత డల్‌గా ఉంది. ఎవరితో చెప్పడు." బిందు లేచి అతని కణతలు పట్టుకుంది.

"ఐ యామ్ ఆల్ రైట్. టీ చేదుగా ఉంది అంకల్."

"జ్వరం ఉందేమో బాబూ. అందరికి ఒకటే టీ చేశాను." అన్నది మైథిలి.

"కన్సల్టింగ్ రూమ్‌లోకి పదవోయ్. జ్వరం సంగతేమిటో తేల్చుకుందాము."

ఇద్దరూ గదిలోకి వెళ్ళారు. హర్ష బల్లమీద పడుకున్నాడు. పెంటల్ సోడియమ్ ఇంజక్షన్ చేశాడు డాక్టర్. కొన్ని నిముషాలు మౌనంగా గడిచాయి.

"హర్షా! నిజంగా నువ్వు బిందును ప్రేమిస్తున్నావా?"

"అబ్బా....యెంత హాయి....యెక్కడికో యెగిరిపోయినట్టు

ఉంది డాక్టర్‌గారూ...." హర్షలేవాలని ప్రయత్నంచేశాడు. కా
అతని కళ్ళు మూసుకు పోతున్నాయి.

హర్షా! బిందును ప్రేమిస్తున్నావా? పెళ్ళి చేసుకుంటున్నావా?

"అ....ఏమిటి?" ఒకటి రెండు సార్లు అడిగి తనలో తా
మాట్లాడ సాగేడు హర్ష.

"బిందును....ప్రేమించావా? అంతకంటే అందమైన అమ్మా
యిలు చాలా ఉన్నారు....చాలా....ఆమె పెద్ద ఆస్తికి వారసురాలు
వెనకా, ముందు యెవరూలేరు. అంతా నాదే....అమ్మ పిచ్చిది అం
కంటే మంచి అమ్మాయిని తెస్తుందట....మహా అయితే లక్షకట్నం
ఇస్తారు....చిన్నాన్న చెప్పింది అబద్దం అంతా అబద్ధం. గుమస్తాలన
అడిగాను...."

పూర్ణచంద్ర ముఖం వికసించింది. బయట, బిందు మైథి
ఒకటే కంగారు పడుతున్నారు.

"ఏమిటి?" చిరాకుగా బయటికి వచ్చాడు.

"చాలా డేంజరా అంకల్!"

"ఏం లేదమ్మా. కాసేపట్లో వస్తాడు. పదండి." నర్స్‌కేదో
సంజ్ఞచేసి బయటికి వచ్చాడు.

"బిందూ! నీతో కొన్ని విషయాలు ఏకాంతంగా మాట్లాడాలి
రేపు రాగలవా?"

"రేపటివరకు యెందుకు అంకుల్? ఇప్పుడు మాట్లాడవచ్చు
నాకేం పనిలేదు."

"నీకు లేకపోయినా నాకున్నది. ఈ 'ఇన్‌సెస్ట్'ను చాలామం
ఆమోదించరు. అందుకే కొన్ని విషయాలు అడగాలి."

"ఇన్‌సెస్ట్ అంటే?"



"అదే రక్త సంబంధం ఉన్నవాళ్ళు వివాహాలు చేసుకోవటం.
నువ్వెళ్ళి పో. హర్షను నేను తెచ్చి డ్రాప్ చేస్తాను."

"అతనికేం ప్రమాదం లేదు కదా?" బిందు కళ్ళల్లో నీళ్ళు
తిరుగుతున్నాయి.

"అదేం లేదమ్మా. కొన్ని విషయాలు అతన్ని అడగాలి."

"అంత ముఖ్యమా?" రోషంగా అడిగింది. ఆమె చాలా
అభిమానంగా ఉంది. అనుకోకుండా తమ ప్రేమ వ్యవహారము
సైకిక్‌గా మారింది అనుకుంది.

"నో థింగ్ టు వర్రీ డియర్. మీ శ్రేయోభిలాషులం, ఆ
మాత్రము బాధ్యత వహించటము నేరం కాదనుకుంటాను."

"మీ ఇష్టము."

"మైథిలీ! బిందుకు తోడువెళ్ళు" అన్నాడు.ఆవేశంగల వారిని.
కొన్ని సమయాలలో ఒంటరిగా వదలటము చాలా ప్రమాదకరం.

వాళ్ళు వెళ్ళిపోయాక ఒక నిముషం నిలబడి మెల్లగ తన
గదిలోకి వెళ్ళి, బల్లమీది బెల్లు నొక్కాడు. నర్స్ ఆమె వెనుకాల
హర్ష వచ్చారు.

"బిపీ బెడ్! యెలా ఉందిప్పుడు?"

"ఆల్ రైట్." అన్నాడు హర్ష. అతనికంతా గందరగోళంగా
ఉంది.

"చూడు హర్షా! మన చుట్టుపట్ల వాతావరణాన్నిబట్టి, మనము
కొన్ని నియమాలు ఏర్పరుచుకున్నాము. ఆ నియమాలనే కోటలో
బంధింపబడ్డాము. సాంఘికంగా, సెంటిమెంటల్‌గా వాటిని ఒదులు
కోవటం అంత తేలిక కాదు. పోనీ అవన్నీ వదులుకున్నా మన మ్యాచ్
విషయముకూడా ఆలోచించాలి."

"బిందు నాకు తగదంటారా?"

పూర్ణచంద్ర పక్కన నవ్వాడు అతనిలోని దర్పముచూసి
'బిందుకు నేను తగనంటారా!' అనేవారు మరొకరయితే.

"అమ్మాయే నీకు తగునో లేదో అని నా అనుమానము. ఆ
స్వభావములో నిదానము కనిపిస్తుంది. బిందులో లైంగిక వాంఛ ఒక
పాలు యెక్కువని నా అనుమానము."

"డాక్టరుగారూ!" హర్ష ముఖము ఎఱ్ఱగా, మాగిన టమేటో
పండులా కనిపించింది.

"బి పేషెంట్ మై డియర్!"

"ఇదంతా చెప్పమని మా చిన్నాన్న చెప్పారా?"

"మీ చిన్నాన్న మీవివాహానికి సముఖులుగానే ఉన్నారు. ర
సంబంధీకుల మధ్య సంసారము సుఖప్రదంగా ఉండదని ఒక పూ
దుంది కదా. అదీకాక ఈ రెండు రోజులనుండి మిమ్మల్ని గమనిస్తు
న్నాను కదా?"

"బిందుకు ఒక పాలు లైంగిక వాంఛ యెక్కువని మీకెలా
తెలుసు?"

"డాక్టర్లము. కొన్ని విషయాలు చెప్పకుండానే తెలుసుకునే
శక్తి మాకున్నది. అదికాక ఒక వివాహానికి అంగీకరించిన అమ్మాయి
నీ అందము చూస్తూనే మనసు మార్చుకుంది. నీకంటే అందమైన
వారు వస్తే అటు మొగ్గు చూపుతుంది."

"హుం! నో అంకల్! ఆమె అలా చెయ్యదు." అతని ముఖం
క్రోధ రేఖలతో అలముకున్నది.

"ఆవేశం వద్దని చెప్పాను కదా. ఇది అసాధారణమైన వివా
హము గనుక కొన్ని విషయాలలో జాగ్రత్తగా ఉంటే తప్పు లేదు."

"ఇప్పుడు నన్నేం చెయ్యమంటారు?" చివరికి అడిగాడు
ఓపికగా. ఫ్రాయిడ్, అట్కిన్‌సన్, డార్విన్.....ఇంకా చాలా మంది
ప్రసిద్ధ శాస్త్రవేత్తల అభిప్రాయాలు చెప్పాడు.



"ఇవన్నీ యెందుకు చెబుతున్నట్టు?"

"బిందును అర్థం చేసుకొమ్మని. రేపు నీకంటే అందమయిన
వాడు వస్తే ఆరాధిస్తుంది. అది నువ్వు సహించగలవా?"

"అలా యెన్నటికి జరగదు. ఆమె నన్నే మనస్ఫూర్తిగా
ప్రేమిస్తుంది."

"అంత నమ్మకముండటము మంచిదే. మనసులోని కోరిక
తప్పు. ఏదో ఒక సందర్భములో బయట పడుతుంటాయి హర్షా!
ఒక చిన్న కథ చెబుతాను వింటావా?"

తలాడించేడు హర్ష. పూర్ణచంద్ర ఉత్సాహంగా ఓ సిగరెట్టు
కాల్చి. రెండు దమ్ములు లాగాడు.

"ఒక చిన్న పిల్ల అతి చిన్న వయసులో వీధి భాగవతము
చూచింది. అందులో కృష్ణుడి వేషం వేసిన అబ్బాయిని మరిచిపోలేక
పోయింది. అతని చిలిపి చేష్టలు, నాట్యము, అల్లరి ఆ అమ్మాయి
చిన్నారి మనసులో శాశ్వతంగా నిలచిపోయాయి. పెద్దదయింది. వివా
హము అయింది. ఆమె భర్త వాంఛలనే తీర్చిందిగాని తను ఎప్పుడూ
ఉత్సాహంగా లైంగిక జీవితం గడపలేదు. దాంపత్య జీవితం అంటే
ఏమిటి? దంపతులిద్దరిలో రసావేశం పొంగి పొర్లాలి. రసావేశపు
ధారలలో మునిగి తేలి తదాత్మ్యం చెందాలి. అప్పుడే అది ఉత్తమ
దాంపత్య జీవితం అనిపించుకుంటుంది."

క్షణం ఆగి హర్ష వంక చూచాడు. అతని ముఖం మరింత
ఎఱ్ఱగా మారి పోయింది.

"అలాంటి జీవితం యెన్నడూ గడపలేదు. పాస్సివ్‌గా ఉండి
పోయేది. ఒకరోజు అనుకోకుండా ఆమె భర్త డ్రామాలో నటించ
వల్సి వచ్చింది. 'శ్రీకృష్ణ జరాసంధ'. ఆ రోజు కృష్ణుని వేషం
వేశాడు. ఆ నాటకం భార్య చూచింది. అతను ఇంటికి వచ్చిన తరు
వాత అలసటగా ఉండి నిదుర పోవాలనుకున్నాడు. భార్యలో ఎన్నడూ

యెరగనంత మోహము, ఆవేశము, కాంతి చూచాడు. ఆమె పస తనములో పురుషుడికి ఇచ్చుకున్న నిర్వచనము, ఈనాడు ప్రత్య క్షంగా కనిపించిందన్నమాట. అందుకే భర్తను ఆరాధిస్తూ, అతన్ని హృదయ పూర్వకంగా వాంఛించింది." అన్నాడు.

హర్ష కర్చీఫ్‌తో ముఖం అద్దుకున్నాడు.

"ఇలాంటి కేసులు ఓపికగా వింటానంటే బోలెడున్నాయి" అన్నాడు.

"మరి నన్నేం చేయమంటారు?"

"వివాహానికి పూర్వమే, ఒక విషయము తేల్చుకో. ఎంత అందమైన వారొచ్చినా నిన్ను ఆరాధిస్తుందా, ఆమె ఆరాధనలో నిజా యితీ ఉంటే నీకిష్టం లేనిపనులను ప్రోత్సహించదు."

"అంటే!"

"వివాహత్పూర్వం లైంగిక వాంఛలు తీర్చుకోవటం నీకిష్టం లేదనుకో...."

"అనుకో ఏమిటంకల్ ఐ హేట్ ఇట్."

"అదే ఆమె లైక్ చెయ్యవచ్చుగా. అందుకే కొన్నాళ్ళు క్లోజ్‌గా స్టడీ చెయ్యి."

అరగంట మౌనంగా గడిచింది. హర్ష ముఖం మీద మారే రంగులు గమనిస్తున్నాడు పూర్ణచంద్ర.

"అంకల్ ...." అకస్మాత్తుగా లేచాడు హర్ష.

"ఏమిటి?"

"ఊహుఁ....మీకు చెప్పను. తరువాత నా అనుభవాలే చెబు తాను"

"గుడ్....విష్ యు ఆల్ ద బెస్ట్." చిన్నగా నవ్వుకున్నాడు



"కారులో డ్రాప్ చేస్తాను హర్షా!"

"నో థాంక్స్." హర్ష గేటు దాటగానే రాజారామ్‌కు ఫోన్ చేశాడు. రాజారామ్ అదుర్దా, ఆవేదన అతనికి తెలుసు. ఒక స్నేహి తుడిగా తను అతనికి యెంత సాయం చెయ్యాలో అంతా చెయ్యాలనే నిశ్చయించుకున్నాడు.

"హల్లో! రాజారామ్ హియర్!" అతని మాట వింటూనే డాక్టర్ ముఖం వికసించింది.

# 11

...శమ్మ, రాఘవరావు వెళ్ళిపోయారు. వారికి కొడుకును వదిలిపెట్టి పోవటం బొత్తిగా ఇష్టం లేదు. కాని రాజారామ్ మాటలపై విశ్వా సము, గౌరవమున్నాయి కాబట్టి వదిలి వెళ్ళారు.

కారులో తిరిగి వస్తుంటే, టాంక్ బండ్‌పై కాసేపు తిరిగి వస్తామంటూ పిల్లలు దిగిపోయారు. శరీరము భర్త ప్రక్కన కారులో ఉన్నా, మనసు యెక్కడో ఉంది హేమలతకు

"హేమా!"

"ఊ...."

"ఏమిటి ఆలోచిస్తున్నావు?"

"అహఁ....ఏం లేదు." అన్నది.

"నువ్వు మనసులో ఏదో ఉంచుకుని పైకి మరేదో మాట్లాడి నప్పటి వణుకు నాకు కొత్తా?"

"ఏం చెప్పాలి?" ఆమె క్రింది పెదవిని పళ్ళతో నొక్కి పట్టింది.

"ఆలోచిస్తున్న విషయమే చెప్పు."

"ఈరోజు మురళి ఉత్తరం వచ్చింది."

"ఓ....ఐ సీ. ఎప్పటిలా జవాబు రాయా."

"ఈ నాటకంలో అతన్ని యెందుకు ఇరికించాలి?"

"అంతా అతనికి చెబుతాను. ఇలాంటి విషయాలు ఒంటరిగా ఉన్నప్పుడు వింటే మనసు వికలమయిపోతుంది. అదీకాక చదువును అశ్రద్ధ చేస్తాడు."

"హర్షను ఉండమని యెందుకన్నారు?"

"డాక్టర్ చంద్ర ఆదేశముపై అలా చేయవలసి వచ్చింది."

"ఊ...." దీర్ఘంగా నిస్వసించింది.

"నువ్వు ఉత్సాహంగా ఉంటే ఇంతకంటే పెద్ద సమస్యలను అవలీలగా యెదురుకుంటాను హేమా!"

అమె మాట్లాడలేదు.

"నీ చిరునవ్వు ఉత్ప్రేరకములా పనిచేస్తుంది."

ఆమె నవ్వింది. కాని జీవము లేని నవ్వు.

"మనము రోజూ తినే ఆహారమే చూడు తీయగా ఉంటే తినగలమా? అలాగే జీవితంలో కూడా సంతోషం, విచారం, సమస్యలూ ఉంటాయి. ఒక చేత్తో స్టీరింగ్ కంట్రోల్ చేస్తూ రెండవ చేత్తో అమె భుజాలు నిమిరాడు. తాజ్‌లో కాఫీ త్రాగి ఇల్లు చేరుకున్నారు.

రెండు రోజులు అందరూ కలిసి, యాదగిరి గుట్ట, నాగార్జున్ సాగర్ తిరిగి వచ్చారు. మూడో రోజు సాయంత్రము పేక ఆడుతుండగా ఇంటి ముందు టాక్సీ వచ్చి ఆగింది. రాజారామ్ కిటికీ కర్టెన్ తొలగించి చూచాడు. అందమైన ఆరడుగుల యువకుడు నేమ్ ప్లేట్ జాగ్రత్తగా చదివి, టాక్సీ వాడికి డబ్బులు ఇస్తున్నాడు.

"ఎవరు చినాన్నా?"

"ఎవరో క్రొత్తవారు. నేను యెప్పుడూ చూడలేదు."

అతని మీదుగా వంగి తను చూచాడు హర్ష. అగంతకుడిని చూడగానే అతని కళ్ళు మిల మిల లాడాయి.



"రంధీర్ ...." ఒక్కంగలో బయటికి వెళ్ళాడు హర్ష. అతని చేతులు పట్టుకున్నాడు. హిందీలో మాట్లాడటం మొదలు పెట్టారు.

"ఇల్లు తేలికగా దొరికిందట్రా?"

"థాంక్యూ! అడ్రసు పూర్తిగా ప్లానులా వేశావు. ఏమిటి అంత అర్జెంటు...."

"ఉష్! తరువాత....రా, మా చిన్నమ్మను, అమె భర్తను చూద్దాం." అతన్ని లివింగ్ రూమ్‌లోకి తెచ్చాడు.

"నమస్తే!"

"నమస్తే...." దాదాపు ముగ్గురు ఒకేసారి నమస్కరించారు.

"అంటీ, అంకల్, వాళ్ళమ్మాయి బిందు." పరిచయము చేశాడు.

"గ్లాడ్ టు మీట్ యు." మరోసారి నమస్కరించాడు.

"నా క్లాస్ మేట్ ప్లస్ రూమ్ మేట్ చిన్నాన్నా. పంజాబ్ నుండి వచ్చాడు. మంచి ఇంటలిజెంట్. వాళ్ళక్క అమెరికాలో ఉంది. అన్న యు. కె. లో ఉన్నాడు. వీడు చదువు అయిపోగానే జర్మనీ వెడతానంటున్నాడు."

"ఎలెక్టివ్స్ ఏమిటి?"

"మెకానిక్స్."

ఆ తరువాత అందరూ టీ త్రాగ సాగారు. అప్పుడు హర్ష బిందును గమనించసాగాడు.

అమె రంధీర్‌నే గమనిస్తూంది. ఆరాధనతో మాత్రం కాదు. రంగు, పర్సనాలిటి మనిషి పెరిగిన వాతావరణము మీద ఆధారపడి ఉంటుందంటే నమ్మలేక పోయేది. రంధీర్ ముందు హర్ష వెల వెల బోతున్నాడు. అతని శరీరమంతా అత్యంత శ్రద్ధతో మలచినట్టుంది. మరోసారి హర్షను, అతన్ని పోల్చి చూచింది.

"భగవంతుడికి యెందుకింత పక్షపాతమో! తన సృష్టిలోని జీవరాసులను ఒకే తీరున యెందుకు మలచడు!" నిస్పృహగా ఒక నిట్టూర్పు వదిలింది. హర్ష చటుక్కున లేచాడు.

"చిన్నాన్నా! మేం అలా తిరిగి వస్తాం."

"హర్షా! నేనూ వస్తాను." బిందు లేచింది.

"నాకు వేరే పనులున్నాయి బిందూ! సాయంత్రం అందరము కలిసి పోదాము." అన్నాడు కంగారుగా.

"ఆమెను రానియ్యరా." హిందీలో అన్నాడు రంధీర్.

"ఉహూ....సాయంత్రము అన్నానుగా." ఆమె జవాబుతో నిమిత్తం లేనట్టు వెళ్ళిపోయాడు.

"పొగరుమోతు...." పళ్ళు కొరికింది బిందు.

"ఛగన్‌లాల్ దగ్గర కొత్త రకం నగలు వచ్చాయట బిందూ." ఆమె దృష్టి మరోవైపు తిప్పాలని చెప్పాడు తండ్రి.

"నాన్నా! చీరలు, రవికెలే కాదు. జీవితములో చాలా ఉన్నాయి. నగలంటే పడి చావటం లేదు." విసురుగా మేడ పైకి వెళ్ళింది బిందు.

"ఏమిటండీ ఇదంతా?"

"నీకు తెలియనిది నాకు మాత్రం ఏం తెలుసు హేమా?"

అతను సాలోచనగా ఫోన్ దగ్గరకు వెళ్ళాడు. ఫోన్ చేసి పూర్ణచంద్రకు రంధీర్ ఆగమన వార్త అందజేశాడు.

"గుడ్! డ్రామా మొదలవుతుంది. వాళ్ళు యెక్కడికి వెడతామన్నా అడ్డు చెప్పకు."

"హద్దు మీరితే...."

"ఇద్దరిని స్టడీ చేశాను. ఆ రకమయిన తెగింపు లేదు, నువ్వు అనవసరంగా బాధ పడకు." పూర్ణచంద్ర ఫోన్ పెట్టేశాడు.

రాజారామ్ క్లుప్తంగా జరిగిన విషయాలు భార్యకు చెప్పాడు.



"హర్ష ఆస్తి కోసం ఆడే

"అతనే అంగీకరించాడట

"ఏమిటోనండీ, నాకంతా

కళ్ళు మూసుకుని వ్యాపారమెలా

"లాభ నష్టాలు మన చే

"మొన్న బిందు డాక్ట

చెప్పారా?"

"ఆదేం చెబుతుంది! ఆయనే దాంతో కొన్ని విషయాలు చర్చించారట."

"ఊఁ...." అన్నది. అసహాయ పరిస్థితులలో నిట్టూర్చటం నేర్చుకుంది హేమలత.

సాయంత్రము నాల్గింటికి వచ్చారు స్నేహితులిద్దరూ. హేమ బిందు భోజనము చేయకుండా అలక సాగించింది.

"ఏమిట్రా ఇంతాలస్యం?"

"మేము బయట భోజనము చేశాము పిన్నీ."

"మరి బిందు మీకోసం కూర్చుంది."

"హూ! నో, ఆంటీ. అయామ్ సారీ." హర్ష చక చక పైకి వెళ్ళాడు.

రంధీర్‌కు యెందుకో అక్కడి నుండి పారిపోవాలని ఉంది. అన్నా చెల్లెండ్లు వివాహము చేసుకోవటం ఏమిటి?

హేమ తెచ్చిన టీ తీసుకుని 'థాంక్యూ.' అన్నాడు. పైనుండి బిందు అరుపులు వినిపించాయి.

# 12

రంధీర్ ప్రతి పనికి ఒక ప్రత్యేకత కలిగిస్తాడు. మనకంటే కొన్ని విషయాలలో వారు ముందంజ వేశారని చెప్పక తప్పదు. బింద వాటిని విప్పారిత నేత్రాలతో చూస్తుంది.

ఆరోజు ముగ్గురు సినిమాకు వెళ్ళాలని తయారయ్యారు. హర్ష తన గదిలో కూర్చుని ముస్తాబవుతున్నాడు. హిమబిందు చక్కగా ముస్తాబయి వచ్చింది. ఈమధ్య హర్ష ప్రతిదానికి ఫెంటాస్టిక్, ఎక్సలెంట్ అనటం లేదు. అన్యమనస్కంగా ఉంటున్నాడు.

"హర్షా!"

"ఇదిగో ఈ చీర యెలా ఉంది?"

"ఫైన్...."

"ఫైన్ అంటావేమిట్రా సూపర్ ఫైన్ అను. మీరు ఎంతో అందంగా ఉన్నారు. మావాడు భయాంసి కాకపోతే...."

వెనుకనుండి రంధీర్ కంఠము వినిపించింది.

"కాకపోతే?" మిల మిల లాడే కళ్ళతో రెట్టించింది బిందు.

"చెబితే వాడు ఉడుక్కుంటాడు."

"ఉహూ....హర్ష స్పోర్టివ్‌గా తీసుకుంటాడు."

"దూరంగా, ఎవరికి కనిపించనంత దూరంగా యెత్తుకుపోయే వాడిని."

"నిజం!" బిందు ఆహ్లాదకరంగా నవ్వింది.

"ఊఁ చాల్లే! ఈ పంజాబివాళ్ళను నమ్మకూడదు." తెలుగులో కసిరాడు.

"ఏమంటాడు?"

"జలసీ...." మరోసారి నవ్వింది బిందు.

"నేను చెప్పలేదూ?"

"నాకేం జలసీ లేదు. సినిమా థియేటరు మన మామగారిది కాదు. బయలుదేరుదాము." అన్నాడు.

ముగ్గురు బయటికి వచ్చారు. త్వరగా తనెక్కేశాడు హర్ష. తరువాత బిందు యెక్కింది.



"ఒరేయ్ ఫ్రంట్ సీట్లో...." సైగ జేశాడు హర్ష.

"రండి రంధీర్...." బిందు ఆహ్వానించి, తన ప్రక్క సీటు చూపింది. రంధీర్ తటపటాయించాడు.

"రండి. నా పాతివ్రత్యం ఏం యెగిరి పోదు." అన్నది. రంధీర్ కూర్చున్నాడు. కారు కదిలింది.

'బిందు రంధీర్‌గాడి ఆకర్షణలో పడిపోతుంది.' అనుకున్నాడు హర్ష.

బిందుకు ఇప్పుడే అర్థం అవుతోంది, పురుషుడంటే ఏమిటో: అందమైన పురుషులు కూడా వికృతమైన భావాలు మనసులో ఉత్పన్నమయినప్పుడు అసహ్యంగా కూడా కనిపిస్తారు. అంత అందంగా కనిపించే హర్ష, యెలాగో కనిపిస్తున్నాడు.

"ఏమిటి అంత మౌనము!" రంధీర్ అడిగాడు.

"లేకపోతే, వడ వడ నీలాగే వాగాలా?" అనవసరంగా కోపగించాడు హర్ష. థియేటర్ వచ్చింది. హర్ష టికెట్లు తెచ్చేసరికి బిందు నవ్వుతోంది.

'వెధవ పోజు వాడు ఏదో జోకేసి ఉంటాడు' అనుకున్నాడు కసిగా.

"హర్షా! యువర్ ఫ్రెండ్ ఈజ్ ఏ ఫన్నీ మ్యాన్...."

"ఎందుకు?" అతని కనుబొమలు ముడి పడ్డాయి.

"ఒరేయ్ మనము హాస్టల్లో మధ్యాహ్నం ఆకలయితే ఏం చేస్తాంరా?"

"అందరి కబర్డ్సు వెతుకుతాము, తినటానికి ఏమయినా దొరుకుతాయేమోనని...." హర్షకూడా ఈసారి నవ్వేడు. అతనికి తమ అనుభవాలు గుర్తుకు వచ్చాయి. కొందరు అరవవారి దగ్గర వెతికితే వక్కపొడి దొరికేది. అది కూడా తీసుకుని నమిలి పారేసేవారు. సెకెండ్

షో చూచి వస్తే చచ్చే ఆకలి వేసేది. అవకాయ ముక్కలు అప్యా యంగా ఆరగించి నీళ్ళు త్రాగేవారు. అదంతా చెప్పాడు.

"ఈ విషయములో నేను అదృష్టవంతురాలిని. హాస్టల్ బా లేదు." తేలికగా ఊపిరి పీల్చి గుండెలమీద చేతులు పెట్టుకున్న బిందు. ముగ్గురు హాల్లోకి వెళ్ళారు. ఇద్దరి మధ్యలో కూర్చుం ఆమె. మళ్ళీ యిబ్బందిగా చూచాడు హర్ష. ముగ్గురూ సినిమా చూ టంలో మునిగిపోయారు.

విశ్రాంతి సమయంలో ముగ్గురు బయటికి వచ్చారు. చిప్ కొని యిద్దరికిచ్చి తను తీసుకుంది బిందు.

"థాంక్యూ వెరీమచ్...." అప్యాయంగా ఆమె చెయ్యి నొక్కాడు రంధీర్.

ఆమె హర్షవంక చూచింది. అతను యెందుకో బలవంతంగా గరళంలా కోపాన్ని దిగమింగుతున్నాడని గ్రహించింది. ఆమె డాక్టర్ పూర్ణచంద్ర చెప్పింది నిజమేనేమో ననిపించింది. అతని నిజంగా తనంటే అభిమానము లేదా? తన డబ్బుకోసము ప్రేమి స్తున్నాడా?

"ఏమిటి అంత మౌనంగా నిల్చున్నారు ఇద్దరూ?" ఎలాంటి సంకోచము లేక ఇద్దరి భుజాలపై చేయి వేశాడు రంధీర్.

"మా ఆంధ్ర అమ్మాయిలు మీ వాళ్ళంత ముందంజ వేయ లేదు. కాస్త ఒళ్ళు దగ్గర పెట్టుకుని మసలుకో. లేకపోతే చెంప దెబ్బలు తినగలవు."

"అమ్మాయి సంగతేమోగాని మొదట నువ్వు పగలగొట్టేలా ఉన్నావు." రంధీర్ మరోసారి నవ్వాడు.

"అదేం లేదు రంధీర్, మా మొగవారే భార్య పరాయివాడి చూస్తే పతనమయి పోతుందనుకుంటారు." తన భుజము మీదు



పడిన అతని చేతిని అప్యాయంగా నిమిరింది. హర్ష ముఖం మాడ్చుకున్నాడు.

ఇంటికి వచ్చాక బిందుకు, హర్షను తలుచుకుంటే జాలి వేసింది. తన కోసము తల్లి, తండ్రులను యెదిరించాడు పాపం! అనుకుంది. లేచి, నైట్‌గౌనుతోనే మెల్లగా అతని గదిలోకి వెళ్ళింది. నిదరపోలేదు. చేతులు కట్టుకుని పచార్లు చేస్తున్నాడు.

"హర్షా!"

"ఊ....నువ్వా, ఇంత రాత్రప్పుడు క్రిందికి యెందుకు వచ్చావు?" తీక్షణంగా అడిగాడు అతను.

"ఏం?" ఎదురు ప్రశ్న వేసింది బిందు. అతను పరీక్షగా ఆమె వంకకు చూచాడు. సన్నగా, తెల్లని నైట్ గౌనులోనుండి బిందు శరీరపు ఒంపులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అతనికి ఒక రకమైన వికారము కల్గింది. దగ్గరగా వచ్చి ఆమె భుజాలపై చేతులు వేశాడు. ఆమె అభ్యంతరం చెప్పలేదు. ఆమె శ్వాస అతనికి వేడిగా తగిలింది. ఆమె వాడిన సబ్బు తాలూకు సువాసనలు మత్తెక్కిస్తున్నాయి.

"బిందూ!" తనను తాను మైమరచిపోయి, ఆమెను దగ్గరకు లాక్కోబోయాడు.

"హర్షా!" అతని స్పర్శానుభూతిలో తనకు కావల్సిన మధురానుభూతిని వెతుక్కో సాగింది. తను అనవసరంగా పొరపాటు పడింది. తనను ఆరాధిస్తాడు. తన డబ్బు అతనికి యెందుకు? అలోచిస్తూ అతని భుజంమీద ఒరిగిపోయింది.

"బిందులో ఒక పాలు లైంగిక వాంఛ హెచ్చు...." పూర్ణచంద్ర మాటలు అతని చెవుల్లో గింగురుమన్నాయి. ఆమెను వెంటనే వదిలేశాడు.

"వెళ్ళి నిదరపో బిందూ!" ఆమెను బయటికి నెట్టి తలుపులు

వేసుకున్నాడు. అతనికి ఏం కావాలో తెలియటం లేదు. ఒకసారి పారిపోవాలనిపిస్తుంది. బిందు అందమైన కళ్ళు, అంతకంటే అందమైన ఆస్తి ఊరిస్తున్నాయి. ముఖాన పట్టిన చమట ఒత్తుకున్నాడు. అతను గుండెనిండా గాలి పీల్చుకుని పడక దగ్గరకు వెళ్ళాడు. తోటలో నుండి కిల, కిల నవ్వులు వినిపించాయి. అప్రతిభుడయినట్టు చూసి వెంటనే తోటలోకి వెళ్ళిపోయాడు. సిమెంటు చప్టామీద రంధీర్, బిందు కూర్చుని ఉన్నారు.

"మీరేం చేస్తారు?"

"భోజనం చేస్తాను. సినిమాలు చూస్తాను."

ఈసారి రంధీర్ నవ్వాడు. బిందు శృతి కలిపింది.

"అది కాదండి. ఇంటర్ రిజల్ట్ వస్తాయి కదా. అప్పుడు చదువుతారా, లేక...."

"పెళ్ళి చేసుకుని హాయిగా కాపరం చెయ్యమంటారు మా వాళ్ళు."

"మీ విషయము అడుగుతున్నాను."

"వాళ్ళు యెలా చెబితే అలా చేస్తాను."

"మీరు నిజాయితీగా చెప్పటం లేదు. పెద్దవారు చెప్పినట్టు వింటే హర్షను పెళ్ళి చేసుకోరు...."

"ఓ....అదా...." నవ్వింది. "నాకు పెళ్ళి చేసుకోవాలనే ఉంది."

హర్ష గుండెలు అదిరాయి. అప్రయత్నంగా 'ఆఁ' అన్నాడు.

"రా హర్షా! అలా నిలబడి పోయావేం?" రంధీర్ పిలిచాడు. హర్ష ముందుకు వచ్చాడు. తనకే సిగ్గుగా ఉంది బిందు డ్రెస్ అవతల వాడికెలా ఉంటుంది!

"బిందూ!"

"ఊ...."

"నువ్వు పైకి వెళ్ళు."



మళ్ళీ మొగబుద్ధిగల హర్ష కనిపించాడు. అతని వంక ఒకసారి చూసి వెళ్ళిపోయింది. అతను తేలికగా నిట్టూర్పు వదిలాడు.

"ఏమిట్రా ఈ సస్పెన్స్!" రంధీర్ అసహనంగా అడిగాడు.

"ఒరేయ్! యెన్నోసార్లు నీకు చాలా విషయాలలో తోడు పడ్డాను. ఓ రెండు రోజులుండు."

"వచ్చిన దగ్గరినుండి అదే మాట అంటావు. అసలు సంగతి చెప్పవు."

"అదంత ముఖ్య విషయము కాదు. నీ సిన్సియర్ ఒపినీయన్ ఏమిటి బిందు విషయంలో?"

"ప్రేమించి, పెళ్ళికి సిద్ధంగా కూర్చుని నా అభిప్రాయం అడగడానికి సిగ్గులేదుట్రా!"

"అబ్బ! అసలు విషయము చెప్పరా."

"చెప్పడాని కేముంది! మనిషి యెదిగింది, మనసు యెదగలేదు. ఆవేశం యెక్కువ ఆలోచన తక్కువ." అన్నాడు. హర్ష మాట్లాడక వెళ్ళిపోయాడు. రంధీర్ నవ్వుకున్నాడు. "బోత్ ఆర్ సైకిక్" అనుకున్నాడు.

మర్నాడు అందరూ పేకాడుతుంటే, తన కేదో పని ఉందని హర్ష బయటికి వెళ్ళాడు. అక్కడున్న నల్గురు తెల్లబోయారు. అంత రహస్యమయిన పని ఏమిటా అని. బజారంతా గాలించి రెండు, మూడు రకాల సెక్స్ పుస్తకాలు తెచ్చాడు. తలనొప్పి సాకుతో గదిలో పడుకుని తలుపు వేసుకున్నాడు.

"హర్షా! డాక్టర్‌ని పిలుస్తాను."

"నో థాంక్స్."

"అనారోగ్యంగా పడుకోవటం ఏమిటిరా?"

"ఓ రెండు గంటలు నన్ను డిస్టర్బ్ చెయ్యకండి చిన్నాన్నా." తలుపు తియ్యకనే జవాబు ఇచ్చాడు.

"సరే...." అతను వెనక్కి తిరిగి వచ్చాడు.

"అంకల్ ఇక్కడ స్విమ్మింగ్ పూల్స్ లేవా?"

"ఎందుకు లేవు? వెడదామంటావా?"

"యహూ.... కెన్ యు స్విమ్ బిందూ?"

"ఓ—నాకు భయం."

"ఊర్కే కూర్చుందురు పదండి." రాజారామ్ అందరిని పిలిచాడు.

"వాడు ఒంట్లో బాగలేక పడుకుంటే మీ గోల ఏమిటి?"

"ఆంటీ! వాడు ఏవో పుస్తకాలు తెచ్చుకున్నాడు. అలాంటి పుస్తకాలు చూడగానే వాడికి తలనొప్పి వస్తుంది."

"అలాంటి పుస్తకాలంటే?" హేమ జిజ్ఞాసగా చూచింది.

"అదంతా చెప్పకూడదు. పదండి." అన్నాడు.

"నాకు బోరు కొడుతుంది బాబూ. నిన్న సగం చదివాను. ఇంటరెస్టింగా ఉంది." పైకివెళ్ళి కళా పూర్ణోదయం తీసుకువచ్చింది.

"ఏమిటే?"

"వండర్‌ఫుల్ బుక్ మమ్మీ అఫ్‌కోర్స్ కొన్ని చోట్ల రీసనింగ్ లేదు. జన్మ జన్మల బంధాలు కాస్త గందరగోళంగా ఉన్నాయి."

"చాలు." అందరూ కార్లో వెళ్ళి కూర్చున్నారు. తాము యెక్కడికి వెడుతున్నారో హర్షకు చెప్పి వచ్చాడు రాజారామ్.

మొగవారిద్దరు స్విమ్మింగ్ డ్రస్ వేసుకుని వెళ్ళారు పూల్‌కి. దూరంగా కూర్చున్నారు తల్లి, కూతురు. అరగంట వరకు ఉత్సాహంగా ఈదారు.

"అమ్మా!"



"ఊ...."

"కళాపూర్ణోదయంలో వర్ణించిన నలకూబరుడు అచ్చం రంధీర్‌లాగే ఉన్నాడేమో...." అన్నది. అచ్ఛాదితం లేని అతని వక్షం వెంట్రుకలతో గమ్మత్తుగా ఉంది.

"నీకు తమాషాగా వస్తాయే అయిడియాస్." హేమలత నవ్వింది. బిందు నవ్వలేదు. గంభీరంగా ఆలోచిస్తుంది.

"ఏమిటి బిందూ?"

"అందం కొలవలేనిది, వెలకట్టలేనిది కదమ్మా."

"ఎందుకు?"

"అదుగో ఆ గులాబిని చూచి యేమనుకుంటాము, అంత అందమయినది, పెద్దది లేదని, అదుగో దూరాన చప్టామీది గులాబి చూడు ఇంకా అందంగా ఉండదూ?"

"అదే సృష్టిలోని చిత్రం. అందం ఆరాధించటం నేర్చుకోవాలి. అందుకోవాలనుకుంటే ప్రమాదం."

"ఫో అమ్మా...." మరో పది నిముషాలు మౌనంగా గడిచాయి. రంధీర్ బాత్‌రూమ్ వైపు వెళ్ళాడు.

"అమ్మా!"

"ఏమిటి?"

"దేవతలు, యక్షులు, అంతా ఉట్టిది అనుకుంటాము. కాని నాకు ఆ అచారాలు, రూపులు మార్చుకునే శక్తి చాలా నచ్చుతాయమ్మా. అవి ఈ కాలంలో ఉంటే యెంత బావుంటుంది."

"బిందూ!"

ఆమెకు కూతురి ఆంతర్యం అర్థం అయింది. తలెత్తేసరికి చేతులు జేబులలో పెట్టుకుని హర్ష నిలబడి ఉన్నాడు.

"నువ్వెప్పుడు వచ్చావ్?" హేమ ప్రశ్నకు జవాబు ఇవ్వలేదు. బిందు ప్రక్కన కూర్చున్నాడు.

"కామరూపులయితే యిష్టమొచ్చిన రీతి సంచరించాలనే కదూ! డామిట్."

"ఓ....నువ్వు వచ్చావా?" అతని మాట విననట్టే అడిగింది.

"ఊ. నేను అడిగిందానికి జవాబు ఇవ్వలేదేం?"

"అది మన కిష్టమయిన ఆకారం ధరించ వచ్చునవి...."

"హల్లో హర్షా! హౌ ఆర్ యు స్టుపిడ్ గయ్!" రంధీర్ వచ్చాడు. అతను పూర్తిగా దుస్తులు ధరించి ఉన్నాడు.

"ఫైన్" అన్నాడు ముక్తసరిగా. అందరు ఇంటికి తిరిగి వచ్చారు. హర్ష ముఖం మాడ్చుకున్నాడు.

"హర్షా! నన్ను వెళ్ళి పోనివ్వరా. నువ్వు తీరికగా రా." అభ్యర్థించాడు రంధీర్.

"అలాగే. థాంక్యూ వెరిమచ్. నా అభ్యర్థన మన్నించి వచ్చి నందుకు."

"ఇప్పుడయినా చెబుతావా?"

"ఏమిటి?"

"ఎందుకు పిలిపించావో?"

చెప్పాడు. రంధీర్ తెల్లముఖం వేశాడు. ఇలాంటివి కూడా జరుగుతాయా, అని ఆశ్చర్యపోయాడు.

"మాట్లాడవేంరా?"

"ఇట్ సౌండ్స్ ఫూలిష్. అంతకంటే అందమయిన అమ్మాయిలు లేరా?"

"ఉన్నారు. నాకు కావల్సింది అది కాదు."

"పూర్ ఫెల్లో! ఆ అమ్మాయి ఒక్కతే ఇన్నోసెంట్ అనుకున్నాను. నువ్వేం తక్కువ కాదు."

"డామిట్."



"చాన్సెస్ తీసుకోకు."

ఆ తరువాత ఇద్దరూ తలుపేసుకుని చాలాసేపు మాట్లాడుకున్నారు.

# 13

హర్ష రెండు రోజులలో వెళ్ళి పోవాలని నిశ్చయమయింది. ఆ విషయము తలుచుకుంటే బిందు హృదయము బరువెక్కుతుంది.

"ఈ రోజు యెక్కడికయినా యెవరులేని చోటుకు వెడదాము హర్షా."

"ఏకాంతం కావాలా?"

"అవును."

"బిందులో ఒక పాలు లైంగిక వాంఛ యెక్కువగా ఉంది" ఆ మాట. అజ్ఞాతంగా యెవరో హెచ్చరించినట్టు అయింది హర్షకు. అతనికి వెళ్ళేలోపల రాజారామ్ ఆస్తి వివరాలు కనుక్కోవాలి. అది బిందు ద్వారానే కావాలని ఉంది. బిందుకు అతను తనను నిజంగా ప్రేమిస్తున్నాడా లేదా తెల్సుకోవాలని ఉంది.

ఇద్దరూ కిద్వాయ్ గార్డెన్స్‌కి వెళ్ళారు. హర్ష పచ్చికలో పడుకుని తను చదివిన సెక్స్ పుస్తకాలలోని విషయాలు గుర్తుకు తెచ్చుకున్నాడు. కామవాంఛ గల స్త్రీలను యెలా వర్ణించారో గాని, అది చక్కగా బిందుకు వర్తిస్తుంది అనుకున్నాడు.

"హర్షా! ఏమిటి చాలా డల్‌గా ఉన్నావు?" అతని ఛాతీ పై గీతలు గీస్తూ అడుగుతూంది.

"రంధీర్ వెళ్ళపోవటం వెలితిగా లేదూ!"

"చిన్నగా అడుగుతున్నావా? రియలీ మార్వలెస్ గయ్" చటుక్కున లేచి కూర్చున్నాడు హర్ష.

"అతను నాకంటే అందమయినవాడు కదూ?"

"అందుకు సందేహమా?" నవ్వింది. 'అందుకేనా ముఖం మాడ్చుకున్నావు?'

"అది కాదు బిందూ. మనిద్దరము ఒకరిని ఒకరము అర్థం చేసుకోవాలి."

"అందాన్ని ఆరాధిస్తాను....!"

"చాలు." అతను ఆమె నోటికి చేయి అడ్డం పెట్టాడు. ఆమె చటుక్కున అతని హృదయంపై తలవాల్చింది.

"హర్షా! నేను ఇక ఒక్క నిముషం కూడా వంటరిగా ఉండలేను. నన్ను నీతో తీసుకుపోవా? మా నాన్న ఆస్తి విషయాలు తేలే వరకు వివాహ విషయము యెత్తేలాలేరు." అన్నది. అతను ఆమెను దూరంగా నెట్టాడు. బిందు అతన్ని చూచి ప్రవరాఖ్యుడిని గుర్తుకు తెచ్చుకుంది.

"అతను ప్రేమించేది నిన్ను కాదు నీ వెనుకాల ఉన్న ఆస్తిని డియర్." పూర్ణచంద్ర అజ్ఞాతంగా హెచ్చరించినట్టు వినిపించింది.

"మనము తొందర పడకూడదు" హర్ష చమట తుడుచుకున్నాడు.

"అంటే?"

"మీ నాన్న ఆస్తి విషయాలు తేలని."

"ఇంకా తేలేది ఏముంది. అంతా అప్పులు తీర్చటానికే సరిపోతుందని నాన్న, అమ్మ అనుకున్నారు."

"ఆహా....నిజంగానా?"

"అవును హర్షా. వారి ఆస్తితో మనకేమిటి సంబంధం? నువ్వు చదువుకుంటున్నావు. సంపాదిస్తావు. హాయిగా ఉండవచ్చు" అన్నది అతని భుజమ్మీద తల ఆన్చి.



"మీ నాన్న నాటకం ఆడుతున్నాడు."

"ఎందుకు?"

"నిన్ను నా కిచ్చే ఇష్టంలేక."

"నాటకంలో అంతర్ నాటకం మనము ఆడుదాం. ఎన్నాళ్ళకయినా ఆస్తి మనదేగా."

"అవుననుకో."

"ఇంకా ఏమిటి సందేహము?"

"అదికాదు బిందూ, నీకు అందంపట్ల ఆరాధన యెక్కువ. నాకంటే అందమైనవాడు కనిపిస్తే?"

"పారిపోనులే. ఒక్కొక్క రోజు గడిచిన కొద్దీ, యెదుగుతాము హర్షా. నిన్ను చూచిన రోజు యెంతగా చలించానంటే నువ్వు లేనిదే బ్రతుకలేను అనుకున్నాను."

"మరి రంధీర్‌ను చూచి ఏమనుకున్నావు?"

"అందగాడు, అంత అందం స్వంతం చేసుకున్నందుకు అతనిపై అసూయ కలిగిన మాట వాస్తవమే."

"అతనితో....జీవితం గడపాలని కోరలేదూ?"

"ఛీ....ఛీ....ఏం మాటలు!" అతన్ని వదిలి దూరం జరిగింది.

"నిజం అంగీకరించలేక పోతున్నావు బిందూ. లేకపోతే కామరూపులు కావాలని కోరవు."

"హర్షా!"

"అరుపులు వద్దు. నీ మనసు చెప్పాను."

"నా మనసు పరీక్షించటానికేనా రంధీర్‌ను పిలిపించావు?" దెబ్బతిన్న లేడివలె చూచింది. ఆమె కళ్ళు రోషాన్ని కక్కుతున్నాయి.

"తప్పా?"

"ఛీ....తలుచుకుంటే అవమానము వేస్తుంది" చర చర బయటికి వచ్చింది.

"బిందూ!" హర్ష కంగారుగా లేచాడు.

సాయంత్రము వరకు రారని భావించిన బిందు, ఆ తరువాత హర్ష రావటం హేమకు ఆశ్చర్యం కలిగించింది. అదీకాక రోజులా చట్టా పట్టాలు వేసుకుని రాలేదు. బిందు ముందు వచ్చింది. ఆమె చూపులు దెబ్బతిన్న లేడి చూపుల్లా ఉన్నాయి. తరువాత హర్ష వచ్చాడు. ఏదో జరిగింది. అడిగితే చెబుతారా అనుకుంది.

"వడ్డించమనేదా బిందూ?"

"మొదట మీరు కానియ్యండి. నేను ఆకలి అయినప్పుడు భోంచేస్తాను." తలుపు బిగించుకుంది. హేమలత మాట్లాడక వచ్చి డైనింగ్ టేబుల్ దగ్గర నిల్చుంది. రాజారామ్ రాగానే అందరూ భోజనాలకు కూర్చున్నారు.

"బిందు లేదా?"

"అలక."

"ఐ సీ. ఏమన్నా అనుకున్నారా?"

"అబ్బే....ఏదో మామూలు" హర్ష కంగారుగా చెప్పాడు.

రాజారామ్ నవ్వాడు. హర్షకూడా సరిగా భోజనం చెయ్యలేకపోయాడు. అతను చెయ్యికడుక్కుని వచ్చి కూర్చున్నాడు. రాజారామ్ చెంపలదగ్గర ఒకటి రెండు తెల్ల వెంట్రుకలు కనిపించాయి.

"పాపం! అంకల్ చాలా పీలవుతున్నాడులా ఉంది" అనుకున్నాడు. నౌకరు పోస్టు తెచ్చాడు.

"ఏమిటో చదువురా హర్షా."

"భోజనం అయ్యేవరకు ఆగలేరా?" హేమ అడిగింది.

"వాడేం పరాయివాడా?"



హర్ష ఉత్తరాలు విప్పాడు. ఒకటి రాఘవరావు రాశాడు. హర్షను త్వరగా పంపమని. రెండవది చలపతిరావుగారు రాశారు.

"చదువేదా?"

"క్యారీ ఆన్."

"రాజారామ్ గార్కి,

మీ క్షమార్పణలు అక్కరలేదు మన స్నేహపు విలువల్ని మీరు కలుషితం చేసినప్పుడు, నేను మాత్రం మీ మర్యాద యెందుకుకాపాడాలి? ఇల్లు స్వాధీనం చేస్తామన్నారు. అదేదో త్వరగా చెయ్యండి!"

ఆ తరువాత చదువలేక పోయాడు. హేమ కళ్ళొత్తుకుంది' రాజారామ్ జాలిగా చూచాడు.

"ఆస్తిఅంతా పోయింది. ఇల్లయినా ఉంటుందనుకున్నాను."

"ఈ సమయంలో మీ నాన్న ఉన్నా బావుండేది హేమా."

"అమ్మా, నాన్నా డబ్బుంచుకుని లేదంటున్నారని అపోహ పడుతున్నారా?" హర్ష రోషంగా అడిగాడు. అతను ఇప్పుడిప్పుడే తెలుగువాడిలా మాట్లాడుతున్నాడు.

"వాళ్ల అంటున్నారని కాదు. మామయ్య పెద్దవారు, పలుకుబడి కలవారు అప్పయినా ఇప్పించేవారని." రాజారామ్ అన్నాడు.

"మరి టెలిగ్రామిచ్చి పిలిపించండి."

"వద్దండీ. ఆయన అమ్మపోయాక జీవితమంతా ఆవేదనాపూర్వకంగా గడిపారు. ఇప్పుడిప్పుడే మనసు మరోవైపు మళ్ళించుకున్నారు. ఈ సంసార జంజాటంలోకి లాగకండి!" హేమలత ప్రార్థనాపూర్వకంగా చూచింది.

"అదే ఆలోచిస్తున్నాను. కనీసము వీళ్ళ వివాహానికి అయినా రప్పించాలికదా" రాజారామ్ హర్షవంకచూచాడు, అతను తలవంచాడు.

"దయచేసి ఆ పనిమాత్రం చేయకండి" అన్నదామె.

"బిందు జువలరీ అంతా కలిపి యెంత ఉంటుంది?"

"పదివేలు చేస్తుందేమో. మీరు అనవసరంగా బాధ పడకండి. అక్కయ్యే కదా, డబ్బుకు, నగలకు పేచిపెట్టదు. ఈ వ్యాపారం వైండ్ అప్ చెయ్యండి. నా కొచ్చేది మన ఇద్దరికి చాలు."

"పెళ్ళికయినా ఖర్చులు కావద్దా?"

"సాంఘిక ఆచారాలకు విరుద్ధంగా జరిగే పెళ్ళికి ఆర్భాటం యెందుకు?"

హర్ష మెల్లగా లేచి తన గదిలోకి వెళ్ళిపోయాడు

అతనికి రాజారామ్ దంపతుల ఆర్థికసమస్యలు వినటము ఏమాత్రం ఇష్టంలేదు. తలుపులు గట్టిగా వేసుకున్నాడు. అతను తన ప్రవర్తన, నిర్ణయాలు పునశ్చరణ చేసుకున్నాడు. యెందుకో కళ్ళు చెమర్చాయి.

# 14

"హర్షా! నన్ను అపార్థం చేసుకోలేదు కదూ?"

"నాట్ ఎట్ ఆల్ బిందూ" అందరూ స్టేషన్లో నిల్చున్నారు.

అతనికి హాయిగా, తేలికగా ఉంది. రాజారామ్ పండ్లు, మాగజీన్స్ తెచ్చిఇచ్చాడు.

"వెళ్ళగానే వైయరివ్వు" హేమ హెచ్చరించింది.

యెవరో తెలిసినవారు కనిపించటంతో భార్యాభర్తలు అటు తిరిగారు.

"హర్షా! ఒకప్పుడు నా మనసు చంచలంగా ఉండేమాట వాస్తవమే కాని...."



"వద్దు బిందూ. ఇంకేం చెప్పకు. ఆఁ....అన్నట్టు మరిచేపోయాను. నీకు యెన్నో విషయాలు చెప్పాలని ఉంది, కాని నిన్ను చూస్తూ చెప్పలేను. ఈ లెటర్ తీసుకో. ఇంటికివెళ్ళి చదువుకో."

"ఏమిటది?"

"తరువాత చూడు." జేబులోనుండి తీసిఇచ్చాడు. ఆమె అది అందుకుని పర్సులో వేసుకుంది. ఆమెకళ్ళు మిల మిల లాడేయి. అప్పుడామె రూపు ముగ్ధమనోహరంగా కనిపించింది.

"ఓ. కే....గార్డు జెండా ఊపాడు." ఆమెచేయి అందుకుని పెదవులకు తాకించుకున్నాడు.

"థాంక్స్." అన్నది.

గార్డు విజిల్ వేశాడు, అందరూ ఇటు తిరిగారు. ఒకేసారి కోలాహలం మొదలయింది. పుస్తకాలు, మాగజీన్స్ బండి అటు, ఇటు తిరుగుతూంది. 'బత్తాయిలు' 'అత్తాయిలమ్మ బత్తాయి.' 'దువ్వెన్‌లు....ఆ....దువ్వెన్‌లు పిన్నీసులు', 'అయిస్క్రీమ్...' 'ఛాయ్', 'కాఫీ'. 'జాగ్రత్త' 'త్వరలో జాబురాయి' సామాన్‌లు వదిలం' లాంటి శబ్దాలతో స్టేషన్ మారుమ్రోగింది. గార్డు పచ్చజండా చూపాడు. బండి కదిలింది, హర్షకళ్ళలో నీళ్ళు మెదిలాయి. హేమ కూడా కన్నీరు ఆపుకోలేక పోయింది. కనిపించినంతవరకు చెయ్యూపారు.

బండి కనుమరుగు అవగానే అందరితోపాటు బిందు బయటికి వచ్చింది. ఆమెకు ఏదో వెల్తి కనిపించింది. తల్లి, తండ్రి మధ్య కార్లో కూర్చుంది, అలా కూర్చుని చాలారోజులయింది.

"అమ్మా!"

"ఊ...." చెప్పమన్నట్టు చూచింది.

"హర్ష వచ్చినప్పటిలా చలాకిగా వెళ్ళలేదు."

"యెందుకు?"

"ఏమో...." మీరు ఏమయినా అన్నారేమో అన్న అను మానము కళ్ళల్లో కదిలింది.

"మీరు యెదిగి, యెదగనివారమ్మా. మీ బలహీనతలను అర్థం చేసుకోక అవమానించే మూర్ఖులం కాము."

"మాకు అన్నీ తెలుసు నాన్నా." జవాబు పదునుగా ఉంది.

ఇంకా ఇల్లు యెప్పుడు వస్తుందో? హర్ష ఉత్తరం చదవాలని ఆదుర్దాగా ఉంది.

"ఇంటికి వెళ్ళి ఏం చేస్తాం హేమా. పిక్చరుకు వెడదామా?"

"మీ ఇష్టం."

"కాదమ్మా ఇంటికే వెడదాము." బిందు గారాలుపోయింది.

"నీకు సమయము యెలా గడుస్తుంది బిందూ, పద సినిమాకు వెడదాం." తండ్రి మాట కాదనలేకపోయింది. వెళ్ళి సినిమాహాల్లో కూర్చున్నారు. ఆమె మనస్సంతా ఉత్తరంమీదనే ఉంది.

"అబ్బ. సిగరెట్టు వాసన ఉక్కిరి, బిక్కిరి చేస్తుందమ్మా."

"సినిమా హాలుకి కొత్తగా వచ్చావా?" నవ్వింది హేమ. ఆమె కిష్టములేని పని ఏదయినా సరే ఆమోదించదు. యెదురు చెప్ప లేక ఆమోదించినా, సణుగుకుంటుంది.

"ఒక్క నిముషం వరండాలో నిల్చుంటానమ్మా." అన్నది లేచి-

"న్యూస్ రీల్ అయిపోవచ్చింది."

"మరేం పరవాలేదు."

లేచి బయటికి వచ్చింది బిందు. ఆమెకు ఆతృతగా ఉంది. జనము అంతా హాల్లోకి వెళ్ళారు, ఒకటి అర తిరుగుతున్నారు. వెళ్ళి హాల్లోవేసిన సోఫాలో కూర్చుంది. కొత్త థియేటర్లు వచ్చాక గుడ్డిలో



మెల్ల అన్నట్టు క్యూలో ఒకరు నిల్చున్నా మిగిలినవారు కూర్చో వచ్చు.

ఉత్తరం విప్పుతుంటే చేతులు వణకసాగేయి. హర్ష మాటల కంటే తీయగా ఉంటాయి కాబోలు ఉత్తరాలు.

డియర్ బిందూ!

నన్ను క్షమిస్తావని ఆశిస్తూనే ఈ ఉత్తరం రాస్తున్నాను. అలాగే అమ్మా-నాన్ననూకూడా క్షమించమని చెప్పు. మనిషికి కొన్ని బలహీనతలుంటాయి. నాకూ ఉన్నాయి.

ఏమిటి సోది అనుకుంది, మళ్ళీ చదవడం మొదలుపెట్టింది.

"జీవితంలో జల్సాగా గడపడమే నా లక్ష్యం. దానికి డబ్బు కావాలి. పోయినసారి సెలవులకు వచ్చినప్పుడే తెలిసి పోయింది మూవాళ్ళ ఫైనాన్షియల్ పొజిషన్ బాగాలేదని. ఒకరు ఖర్చుపెట్టి కూడబెడితే అర్థంఉంది. కాని ఇంట్లో అందరం ఒకే తీరు మనుషులం, అందుకే అంత దిగజారిపోయాము. నాన్న నాకువచ్చే కట్నం లక్షలమీద ఆశించుకున్నాడు, నాకు ఆ ఆశ కూడా లేదు. ఒకలక్ష, రెండు లక్షలు యెన్నాళ్ళు వస్తాయి. నాకు పనిచేసి సంపాదించాలంటే పెద్దగోలగా భావిస్తాను. ఇక బంగారు బాతును పట్టాలని అనుకున్నాను."

ఈ సెలవులకు రాగానే అమ్మ నీ వివాహ విషయము చెప్పింది. వచ్చే వరుడిఅదృష్టాన్ని పొగడింది. కాసేపు తొందరగా వివాహం తలపెట్టినందుకు విసుక్కుంది.

"మీ బిందును చేసుకున్నవాడేనా అదృష్టవంతుడు?"

"కాదా మరి?"

"యెందుకో!"

"లక్షల ఆస్తికి వారసుడవుతాడు."

"అంత ఆస్తి ఉందా అమ్మా. చిన్నాయనకి?"

"మెల్లగా అడుగుతావేంరా! దేనికయినా అదృష్టం ఉండాలి. రాజాచేతిలో బంగారుపండించే రేఖ ఉంది. వాళ్ళుండే మేడకాక మరో రెండుమూడుచోట్ల ఇళ్ళున్నాయి. ద్రాక్ష తోట లున్నాయి," ఊరించి, ఊరించి మీ ఆస్తి వివరాలు చెప్పింది. నా అన్వేషణ నీలాంటి బంగారు పిచ్చుకకోసమే. అయితే నువ్వు అందుబాటులో లేవు. ఒకటి మనము వరసయ్యేవారము కాము. రెండు నీ వివాహము నిశ్చయమైంది. అదే కోపంతో పార్టీకి రమ్మని వ్రాసినా రాలేదు. తరువాత అమ్మ ఫోన్ చేసింది. రాక తప్పలేదు. వచ్చిన తరువాత మీ ఐశ్వర్యాన్ని చూచాను. నీ బలహీనత కనిపెట్టాను. నీవు నాపట్ల ఆకర్షితురాలవు అయ్యావు. ఆ అవకాశం వినియోగించుకున్నాను...."

అప్రయత్నంగా..ఆ....అన్నది. నుదుట పట్టినచెమట తుడుచుకుంది. సినిమా మొదలయిందేమో ఏదో డ్యూయెటు వినిపిస్తుంది. గభాల్న లేచి దూరంలోఉన్న స్టాల్‌దగ్గరకు వెళ్ళి సోడా కొట్టించుకు త్రాగింది. ఆమెకు తెలుసు ఉత్తరం ఆశించిన విధంగా లేదని, అది తట్టుకోటానికి కొంతబలం కావాలని.

"అప్పుడే ప్రేమ్‌శాస్త్ర చూశాము. అఫ్‌కోర్స్ క్లైమాక్స్‌లో మళ్ళీమన భారతీయ చిత్రాలస్థాయే ఉంది. అది వేరే విషయము, నీ భావాలు స్థిరంగా లేవని, వాటిని తేలికగా నా కనుగుణంగా మలచపచ్చని, ఓ వల వన్నాను, ఆ వలలో పడ్డావు."

"ఈడియెట్ ....రోగ్...."ఆమె ఆ క్షణంలో అతను యెదురుగా ఉంటే చంపాలన్నంత కోపంలో ఉన్నది.

"రక్తసంబంధం అంటే అంతా ఉట్టిదేనని నీకు నకారణంగా చెప్పాను. నమ్మావు. నాకు అనుభూతులులేని జీవితం యెదురుపడిననాడు ఒదిలించుకోవటము నాకు తెలుసు. నాకు కావల్సింది నీ వెనుకాలఉన్న ఆస్తి, డాక్టర్‌గారు నీ స్వభావం



వివరించారు. అందుకే రంధీర్‌ను పిలిపించాను. నువ్వు తేలికగా అందానికి ఆకర్షితురాలవు అవుతావు. అందాన్ని యెర చూపి, భవిష్యత్తులో నిన్ను వదిలించుకోవటం ఏ మంత పెద్ద పని కాదనిపించింది., కాని....కాని నీకు ఆస్తి లేదని తెలిసిన నాడు మీ నాన్న మన వివాహము ఆపే ప్రయత్నంలో అబద్ధం ఆడుతున్నా డనుకున్నాను. కాదని తెలిసిపోయింది. నీవు ఇప్పుడు నాలాంటిదానవే. అందుకే, నా కపటప్రేమను త్రెంచుకుంటున్నాను. నేను దేన్ని ఆశించి ఈ వివాహం చేసుకుందామనుకున్నానో అవి లేనినాడు వివాహము అనవసరం కదా!"

యెంత నాటకం! ఆమెముఖం కందిపోయింది. కొన్ని సినిమాలలో క్లైమాక్స్‌లో 'భీషణ' 'భీషణ' ఉంటే, ఇదేదో కొత్త ప్రక్రియలా ఉంది. మొదటే. భీషణలు వినిపిస్తున్నాయి. చెవులు చిల్లులు పడేలా.

"నన్ను క్షమించు బిందూ, మరొకరిని అయితే అడిగే వాడినే కాదు, నీ అమాయకత్వం, నీ ఆరాధన నన్ను పిచ్చివాడిని చేస్తున్నాయి. నన్ను నేను సంస్కరించుకున్న నాడు నీదగ్గరకు తప్పకవస్తాను. ప్రేమికుడిగాకాదు. అన్నయ్యగా."

అలాగే కూర్చుండిపోయింది. ఆమె ఒక్కసారి అఘాతంలోకి విసిరివేయబడ్డట్టు అనుభూతి చెందింది.

అరగంట గడిచినా కూతురు రాకపోయేసరికి అదుర్దాగా భర్త భుజము తట్టింది హేమలత.

"ఏమిటి?"

"బిందు...."

"నేను చూచివస్తాను,"

"నాకు భయంగా ఉంది. నేను వస్తాను."

ఇద్దరూ లేచారు. అది మాంచి లౌసీన్. కొందరు విసుక్కు

న్నారు. ఇద్దరూ బయటికివచ్చి. సోఫాలో ప్రాణంలేనట్టు కూర్చున్న కూతుర్ని చూచి హడలిపోయారు.

"బిందూ...." రాజారామ్ తట్టాడు.

"నా....న్నా...." ఆమె యెటో చూస్తుంది.

"ఏమిటి?" చేయూతనిచ్చి లేపాడు. అతన్ని కరచుకుపోయి, బావురుమని ఏడ్చింది.

"ఏమిటమ్మా!" ఆ ప్రశ్నలో అనురాగంఅంతా ఇమిడిఉంది.

"బిందూ! ఏమిట్రా తల్లీ!" హేమలత ఆదుర్దాగా అడిగింది.

"మొదట ఇంటికి వెడదాం పద హేమా...." చెరోవైపు ఉండి కూతుర్ని కారువరకుతెచ్చారు. కునుకుతున్న డ్రైవరు లేచాడు. తలుపులు తీశాడు. ముగ్గురు యెక్కారు. హేమ ఏదో మాట్లాడబోయింది. కళ్ళతోనే వద్దని వారించాడు రాజారామ్.

ఇల్లు చేరేవరకు ముగ్గురూ మౌనము వహించారు. తను దిగి కూతురికోసం చేయి చాపాడు.

"నేను దిగుతాను నాన్నా."

ముగ్గురు సరాసరి మేడమీదికి వెళ్ళారు.

"ఇప్పుడు చెప్పు బిందూ. ఇందాక మీ అమ్మ ఆదుర్దాపడినా మాట్లాడ నివ్వలేదమ్మా. పనివారు ఒకటికి నాల్గు జోడించి ప్రచారం చేస్తారు." అన్నాడు.

"నాన్నా!" ఉత్తరం అతని చేతికిచ్చి దిండులో ముఖం దాచుకుని వెక్కి, వెక్కి ఏడ్చింది.

"బిందూ...." తల్లి ప్రక్కన కూర్చుని లేపడానికి ప్రయత్నం చేసింది.

"ఊర్కో! దాని మనసులోని బాధ దుఃఖంవల్ల తగ్గుతుందని పిస్తే తగ్గిపోనీ." అన్నాడు. అతను ఉత్తరం చదవటంలో నిమగ్నమయిపోయాడు. కూతురి వెన్ను నిమురుతూ కూర్చుంది హేమలత.

అతను ఉత్తరం సాంతం చదివి, ఒక విధమైన నిశ్చింతను



పొందాడు. కాని ఈ షాక్‌ను కూతురు తట్టుకుంటుందా! అన్నదే సందేహము.

"హేమా! వేడి టీ కావాలి..," అన్నాడు. ఆమె దిగి వెళ్ళింది.

"బిందూ...."

"ఊ...." అన్నది ముఖం యెత్తక.

"నావైపు చూడమ్మా"

"వద్దు నాన్నా! నేనెవరికి ముఖం చూపలేను."

"చూడమ్మా. నీటిలోని కమలం అందుకోబోయి బురదలో కూరుకుపోయే మనిషిది తప్పుగాని, కమలం తప్పుకాదు. నాకు ముఖం చూపడానికేం?" బలవంతంగా లేపాడు.

"నాన్నా! నన్ను క్షమించు నాన్నా...."

"పిచ్చితల్లీ! మనలో మనకేమి క్షమార్పణలు!"

ఆప్యాయంగా తల నిమిరాడు.

"ఉత్తరము చదివావా నాన్నా?" మెల్లగా అడిగింది.

"చదివానమ్మా?" అన్నాడు.

హేమ టీ తీసుకుని వచ్చింది. ముగ్గురు టీ త్రాగారు.

"నువ్వేం బాధ పడకమ్మా. ఇప్పటికయినా అతని అసలు స్వరూపం తెలిసింది."

"ఏమిటండీ?"

"చూడు." ఉత్తరం భార్యకిచ్చి. కూతురు వీపు నిమురుతూ కూర్చున్నాడు.

"హర్ష....మన హర్ష రాసిందా?"

"ఊఁ...."

"వాడు....యెంత అమాయకంగా ఉండేవాడు, వెధవ! అవసరములేని ఆడదాన్ని వదిలించు కుంటాడట." ఆమెకు కోపం వచ్చింది.

"ఏమయితేనేం మన అమ్మాయిని రక్షించుకో గలిగాము." తేలికగా ఊపిరి పీల్చాడు. ఆ రాత్రి తల్లి కూతురి గదిలోనే పడుకుంది.

రాజారామ్ చాలా రోజుల తరువాత హాయిగా నిదుర పోయాడు. కాని తల్లీ కూతుర్లు నిదురకు దూరం అయ్యారు. హేమకు తన కూతురుకు అన్యాయం చేశాడన్న చింతలేదు. అక్క వీడిని యెలా భరిస్తుందన్న చింతనే.

మర్నాడు ఉదయం కాస్త జ్వరం తగిలింది హిమబిందుకు. తల్లి, తండ్రి పనులుమాని మంచంవద్ద కూర్చోవటం చూస్తే 'వీరి మనసు నేనా అంతగా గాయపరచింది!' అని ఆశ్చర్యపోయింది. 'వారికోసం ఏమయినా చేయాలి' అనుకుంది. డాక్టర్ పూర్ణచంద్ర వచ్చి ధైర్యంచెప్పి వెళ్ళాడు. రాజారామ్‌ను పిలిచి ఓ అరగంట మాట్లాడి వెళ్ళిపోయాడు.

"అమ్మా!"

"ఏం? ఏంకావాలి బిందూ!"

"మీరెంత మంచి వారమ్మా."

"యెందుకో!" పండ్లరసంతీస్తూ అడిగింది.

"నన్నెంతగా ప్రేమిస్తారు! 'మా అందం రాలేదని' ఎప్పుడూ విరసనగా చూడరేం?"

"అలాంటి మాటలు వద్దమ్మా." హేమ బ్రతిమాలినట్టు చూసింది. తల్లి ఇచ్చిన పండ్లరసము త్రాగి కళ్ళు మూసుకుంది. ఆమెకు యెన్నో సందేహాలు మనసును తొలుస్తున్నాయి. వాటిని బయట పెట్టాలా వద్దా. వాటివల్ల తల్లి, తండ్రులు బాధపడతారేమోనని ఆలోచిస్తూంది.

వారం రోజులకు జ్వరం పూర్తిగా తగ్గింది. ఒళ్లు చెమటతో తడిసిపోయింది. ఆ చెమట అణువణువులో ఉన్న మకిలిని బైటికి లాగినట్టు అనిపించింది. రాత్రింబవళ్ళు తల్లి తండ్రి, ఒక్కక్షణం తన మంచము వదిలి పెట్టలేదు. ఒకరు అవసరాలు తీర్చుకోవటానికి వెడితే మరొకరు దగ్గరుండేవారు. నీరసము తప్ప ఇక ఏ కంప్లైంట్ లేదు.

"అమ్మా! నువ్వు కాలేజికి వెళ్ళవూ?"



"సెలవు పెట్టాను."

"నా రిజల్ట్స్ వచ్చాయా?"

"వచ్చాయి."

"నేను ఫేలయ్యాను కదూ!"

"మరేం పరవాలేదు. మళ్ళీ పరీక్షకు కడుదువుగానిలే."

"అలాగే." కూతురి జవాబు విని హేమలత తేలికగా నిట్టూ ంది. ఇప్పటికే ఒక దెబ్బలో మంచము పట్టింది. పరీక్ష పోయిందని స్తే మరీ బెంగపడి పోతుందనుకున్నది. కూతురు మారిందన్న నికి నిదర్శనము ఆమె ప్రవర్తన. ఆమె క్లాసుమేట్స్‌వస్తే కూడా దును చూడనియ్యలేదు. 'మరోసారి రండమ్మా. దాని ఆరోగ్యం ర్తిగా బావుండలేదు." అని చెప్పి పంపి వేసింది.

"అమ్మా!"

"ఏమ్మా!" రాజారామ్ వచ్చి, కూతురి చేతిని తన చేతిలోకి సుకున్నాడు. మెల్లగా కళ్ళు విప్పింది.

"ఓటమి గెలుపు జీవితములో ఉంటేనే అందం. ఆనందం దూ. నువ్వేం దిగులు పడకు."

"ఒక విషయము అడగనా నాన్నా."

"అడగమ్మా."

"మనమీ ఇల్లు యెప్పుడు వదిలివేయాలి?"

"యెందుకు?"

"ఆ చలపతిరావు స్వాధీనం చేసుకోడూ?"

అతను కూతుర్ని పరీక్షగా చూచాడు. నిజం చెప్పటం ంతయినా మంచిదని భావించాడు.

"హర్షకు మందిచ్చి, అతని హృదయములో ఉన్నమాట ంచాడు పూర్ణచంద్ర. అతను కేవలం డబ్బుకోసం నీవెంట డాడు. ఆ సంగతి వాడే స్పష్టం చేశాడుకదా. అందుకే ఓ చిన్న టకం ఆడాము...."

"నాన్నా!"

"అవును బిందూ. నువ్వు ఆవేశంలో ఉన్నావు. ఉచితానుచితాలు మరిచిపోయావు. అంతకంటే మరో మార్గం లేకపోయిందమ్మా."

"నాన్నా!" అతని భుజంపై తల వాల్చింది. ఆమె కన్నీటితో అతని షర్ట్ తడిసి పోయింది.

"బిందూ! మళ్ళీ మొదటికే వచ్చిందా?" హేమ కోపంగా ఇవతలికి లాగింది.

"మీ కూతుర్ని అనుకోవటానికి మనసు అంగీకరించటం లేదు."

"ఊఁ చాల్లే చలపతి మామయ్య, భార్య వస్తున్నారు. జ్వరంలో ఉండగా నాల్గయిదుసార్లు వచ్చి వెళ్ళారు."

బిందు తల దువ్వటానికి కూర్చుంది హేమ.

వాళ్ళపేరు వింటూనే బిందు ముఖం గంభీరంగా మా పోయింది. ఆ విషయము మళ్ళీ యెత్తలేదువారు. ఆమెకు సందేహము వచ్చింది. ఈ నాటకంలో చలపతి పాత్ర కూడా ఉందా అడగలేక పోయింది.

# 15

చేతిలో టెలిగ్రామ్ పట్టుకుని పైకి వచ్చాడు రాజారామ్. బాల్కనీలో పూలకుండీల దగ్గర కూర్చుని బయటకు చూచింది బిందు.

"మురళికి వాళ్ళ నాన్న ఉత్తరము రాసినట్టున్నారు. రెండు రోజులు సెలవుపెట్టి నీకోసము వస్తున్నాడమ్మా. ఇదిగో టెలిగ్రామ్." టెలిగ్రామ్ ముందుకు చాపాడు. అది అందుకోలేదు. చిరుగా నవ్వలేదు సిగ్గు పడలేదు. గంభీరంగా ఉండి పోయింది.

"బిందూ!"



"నాన్నా! అతనితో....అతనితో ఇంకా సంబంధం కలుపుకోవాలని చూస్తున్నారా?"

"నీకిష్టం లేకపోతే మానేస్తాను."

"ఇంత జరిగాక అతనికే ఇష్టం ఉంటుందో లేదో!"

"........."

"నాన్నగారూ...."

"చెప్పమ్మా."

"హర్ష ఒక్కడే కాదు. నూటికి తొంబయిమంది డబ్బు మనుషులు. అతని దగ్గర కూడా ఓ చిన్న నాటకం ఆడితే!"

"బిందూ."

"అవును నాన్నా. ఆ తరువాత నా జీవితాన్ని గురించి ఆలోచిస్తాను."

"మంచిది." అన్నాడు నిట్టూరుస్తూ.

"మీరు అతనికిది నాటకం అని చెప్పకూడదు. ఏది ఒట్టెయి." యి చాపింది. క్షణం ఆలోచించి, ఆ చేతిలో చేయి వేసాడు. తనికి చాలా దిగులుగా ఉంది. మెల్లగా క్రిందికి దిగాడు. హేమలత ఎదురు వచ్చింది.

"ఏమిటండీ?"

"ఏముంది హేమా! మనము హర్షను పరీక్ష చేశాం. బిందు రళని చేస్తా నంటోంది."

ఆమె ఆలోచించింది. తల తృప్తిగా పంకించింది. భర్త జంపై చేయి వేసింది.

"దానిరాత యెలా ఉంటే అలా జరుగుతుంది. ఇది ఒకందుకు ంచిదే. కానియ్యి." అన్నది.

అతనికి ఆ మాటలు తృప్తిని ఇవ్వలేదు. మెల్లగా బయటికి ్చాడు. పూర్ణచంద్రకు విషయాలు చెప్పాడు.

"గుడ్! ఈ సంఘటన మన మంచికే జరిగింది. అమ్మాయి అంత లోతుగా ఆలోచిస్తే మంచిదే. తన మంచి చెడ్డలు తన నిర్ణయించు కుంటుంది."

"నీకు నమ్మకముందా?"

"సెంట్ పర్సెంట్." అతను హామీ ఇచ్చాక నిశ్చింతంగా ఇంటికి వచ్చాడు. అతనికేదో అశాంతి, అతనికి తెలియకుండానే అంతరాలలోనుండి వచ్చింది. మురళీకృష్ణ వ్యక్తిత్వం బాగా నచ్చింది. చిన్న వయసులోనే పెద్ద ఆలోచనలున్నాయి. తెలివైన విద్యార్థి. అలాంటివాడి అండన కూతురు సుఖపడుతుందని భావించేవాడు. అ ఏమవుతుందో! పిల్లలున్న వారంతా ఇలాగే బాధ పడుతున్నారా? ఒక్కర్తే కావటంవల్ల తను కాస్త యెక్కువగా ఆలోచిస్తున్నాడేమో అంతే. సిగరెట్టు వెలిగించుకుని చాలాసేపు కూర్చుండి పోయాడు.

మురళి ప్లేన్ దిగుతూనే, వచ్చి రాజారామ్‌తో చేయ కలిపాడు. అతని బ్రీఫ్‌కేసు అందుకున్నాడు.

"పరవా లేదండీ."

"డ్రైవరు కిస్తాను. మీ అమ్మా, వాళ్ళంతా ఇంటిదగ్గర ఉన్నారు పద" అన్నాడు.

"హిమకు ఇప్పుడెలా ఉంది?"

"బాగానే ఉంది. వెళ్ళి చూస్తారు కాదా." ఇద్దరూ కారు దగ్గరకు వచ్చారు. డ్రైవరు నమస్కరించి తలుపుతీసి పట్టుకున్నాడు. తల పంకించి యెక్కారు. ఆ తరువాత లోకాభి రామాయణంలో పడిపోయారు.

రాజారామ్ ధోరణి, బిందు ఏర్‌పోర్ట్‌కు రాకపోవటం చూసి ఏదో అసాధారణమైన విషయము జరిగిందని భావించాడు మురళీకృష్ణ.

హాల్లో అందరూ ఉన్నారు. చిరునవ్వుతో హిమబిందును గ్రీట్ చేసాడు. ఆమె చిన్నగా నవ్వింది. ఆ నవ్వులో ఏదో వెలితి



కనిపించింది. అలంకరణకూడా శ్రద్ధగా చేసుకున్నట్టులేదు. అస్తవిస్తంగా ఉంది. అందరిలో ఏమని మాట్లాడాలో తెలియలేదు. తల్లిని హేమలతను వరుసగా పలుకరించాడు. ఆప్యాయంగా చెల్లెలి భుజం తట్టాడు.

"నాన్నగారు లేరా అమ్మా?"

"నువ్వు వస్తావని ఆయనకేం తెలుసు. ద్రాక్షతోటల దగ్గరికి వెళ్ళారు." అన్నది.

అందరూ నవ్వుతూ ఉత్సాహంగా కేరింతలు కొడుతున్నా. హిమబిందు గంభీరంగా ఉంది. ఒక్కసారికూడా మురళివంక తలెత్తి చూడలేదు.

'పరీక్ష పోయిందని విచారమా!' ఆలోచించాడు. భోజనానంతరము అందరూ కునుకు తీశారు. మురళి మెల్లగా బిందు గదిలోకి వెళ్ళాడు. అతన్ని చూస్తూనే లేచింది.

"కూర్చో ఇంకా నీరసంగా కనిపిస్తున్నావు." వెళ్ళి మంచము చివరలో కూర్చున్నాడు.

బిందు మరో చివర కూర్చుంది.

"పరీక్ష పోయినందుకా, ఈ దిగులంతా?"

"ఉహుఁ...." తల అడ్డంగా ఊపింది.

"ఇలా దరగ్గరగా రాకూడదూ."

"కృష్ణా!" ఆమె తల యెత్తింది. కళ్ళనిండుగా నీళ్ళున్నాయి.

"హిమా!" ఆదుర్దాగా లేచాడు. "ఏమిటి? ఏం జరిగింది?"

దగ్గరగావెళ్ళి ఆమె చుబుకం పట్టి పైకెత్తాడు. మృదువుగా అతని చేతులు దూరంగా నెట్టింది.

'చాలా జరిగింది కృష్ణా! నీతో మాట్లాడిన తరువాత, మన మధ్య ఇంకా అనుబంధం నిలువ గలదా. ఆలోచిస్తాను.'' అన్నది. అతను కలవర పడ్డాడు.

"అదేమిటో త్వరగా చెప్పు హిమా! నేనొచ్చింది ఇంత విస్పారంగా గడపటానికి కాదు....''

"సారీ.... అంతా చెబుతాను. కాని ఇక్కడకాదు. ఒంటరిగా ఎక్కడికైనా వెడదాము.''

"అలాగే. నేనీ సస్పెన్స్ భరించలేను....'' అతను చర చర క్రిందకి వచ్చాడు. రాజారామ్ సోఫాలో పడుకుని పేపర్ ముఖానికి అడ్డు పెట్టుకున్నాడు.

"అంకల్....''

"ఆ....ఏం మురళీ.''

"నేను హిమ కాసేపు బయట తిరిగి వస్తాము అభ్యంతరము ఉండదు కదూ....''

"నో....నో.... ఇదిగో కీస్,''

"థాంక్యూ.'' వచ్చినంత వేగంగా పైకి వెళ్ళాడు.

"హిమా! అలాగే వస్తావా. ముస్తాబు కావాలా?''

"ఊహూ బాగానే ఉంది పదండి,''

ఇద్దరు క్రిందికి దిగుతుంటే హేమలత సంతృప్తిగా నిట్టూర్చింది. రాజారామ్ మనసులోని ఆందోళన అణచుకోవటానికి వృధా ప్రయత్నం చేశాడు.

# 16

"...జరిగిన సంగతి ఒక్కమాట దాచిపెట్టకుండా చెప్పాను కృష్ణా. నన్ను క్షమించి స్వీకరించమని ప్రాధేయ పడటం లేదు. ఈ విషయంలో అమ్మా, నాన్నా ప్రమేయంలేదు. వాళ్ళను అపార్ధం చేసుకోవద్దని ప్రార్ధన.'' అన్నది మెల్లని స్వరాన.

అతను పబ్లిక్ గార్డెన్‌లో పచ్చికపై పడుకుని ఆమె చెప్పింది శ్రద్ధగా విన్నాడు. ఆమెనే చూస్తున్నాడు. అతనికి కొద్ది దూరంలో కూర్చుని, బుద్ధిమంతురాలయిన అమ్మాయి పాఠం అప్పగించినట్టు అప్పగించింది. ఆమె అతన్ని సూటిగా చూడలేక పోయింది. అంతా చెప్పి, గడ్డిపీకుతూ కూర్చుంది. అతను ఆశించని పరిణామము. తెల్లబోయాడు, తను వింటున్నది నిజమేనా! అమాయకంగా, ముగ్ధ మనోహరంగా ఉండే హిమబిందు ఇంతటికథ నడిపిందంటే నమ్మలేకుండా ఉన్నాడు. ఆ అమ్మాయి నిక్కచ్చితనానికి, సరళ స్వభావానికి ముగ్ధుడయినా, అతనిలోని పురుష అహంకారము, అతనిలోని మనిషితో ఏకీభవించలేక పోతోంది. మరెవరినోటనో విన్నా సరిపెట్టుకునేవాడేమో, అమ్మాయి స్వయంగా చెబుతోంది. మనసంతా అల్లకల్లోల మయింది.

"పసిమిఛాయ గలవారంతా అందమయినవారని నా భ్రమ. భ్రమ తొలిగిపోయింది. ఈ స్వల్ప వ్యవధిలోనే యెన్నో విషయాలు అర్ధం అయ్యాయి. మీ నిర్ణయమేదయినా నేను బాధపడను. మరో విషయము మీకు చెప్పాలి.''

"చెప్పు.'' అన్నాడు.

"మీకు....మీకు రాసిన ఉత్తరాలు అమ్మ రాసింది.''

"నువ్వీ విషయాలు చెబుతుండగానే ఊహించాను.''

"అందుకే నాన్నగారు యెప్పుడూ మిమ్మల్ని పొగడుతారు.''

అన్నది. ఆమెకిప్పుడు భారము దింపుకున్నట్టు చాలా తేలికగా కూడా ఉంది. ఆనందంగా కూడా ఉంది.

"మరి....మీ నాన్నగారికి యెందుకు చెప్పలేదు, మంచి రంగు గల అబ్బాయిని చూడమని...."

"చెప్పాను కద. తెలిసీ తెలియని తనం."

"ఇప్పుడు నన్ను వివాహము చేసుకోవటానికేం అభ్యంతరం లేదన్నమాట."

"నా వైపు నుండి యెలాంటి అభ్యంతరము లేదు. మీకున్న అసమంజసమని అనుకోను."

"ఊఁ." లేచాడు మురళి. "క్షమించు హిమబిందూ, నేను ఆలోచించుకోవాలి."

"మంచిది." తను లేచింది. కార్లో కూడా ఇద్దరు మాట్లాడు కోలేదు.

కారు ఇల్లు చేరింది. తలుపుతీసుకుని బిందు దిగింది. అతను అలాగే కూర్చున్నాడు.

"మీ డ్రైవర్ని తీసుకువెళ్ళ కారు పంపిస్తాను."

"యెక్కడకి?"

"మా ఇంటికి." అన్నాడు చూపులు తప్పిస్తూ.

"మీరు అనవసరంగా హైరానా పడకండి. ఆ తరువాత విచారించి లాభంలేదు. నిదానంగా ఆలోచించండి."

"మంచిది."

బిందు డ్రైవర్ని కేకవేసి అతనితో పంపింది. వెడుతూ ఒక్కసారి ఆమె వంక చూశాడు. మునపటి చంచలత్వములేదు.



ప్రశాంతంగా ఉంది ముఖం. చిన్నగా నవ్వి చెయ్యి వూపింది కారు కదిలింది.

"యెక్కడికి వెడుతున్నాడే?" హేమలత అడిగింది.

"వాళ్ళింటికి."

"రేపు రమ్మనిచెప్పి వాళ్ళమ్మ వాళ్ళు వెళ్ళిపోయారు."

"అమ్మా! మురళికి అంతా చెప్పాను."

"బిందూ!"

"అవునమ్మా! ఒక అబద్దం ఆడి జీవితాంతం తలవంచుకు తిరిగేకంటే ఒక నిజం చెప్పి, దర్జాగా, తలెత్తుకు తిరుగవచ్చు." అన్నది.

"బిందూ!" కూతుర్ని దగ్గరగా తీసుకుంది. "నీ మనసే నిన్ను కాపాడాలమ్మా."

"నా కొచ్చిన కష్టమేమటమ్మా!" నవ్వింది. "వివాహము అవసరమే కాని కాళ్ళా, వేళ్ళాపడి బలవంతంగా చెయ్యటం అనవసరము." అన్నది, తన కూతురేనా, తన బిందు ఇలా మాట్లాడుతుందా!

భారంగా ఆ రాత్రి గడిపింది. యెందుకో బిందు మనసంతా మురళి చుట్టు తిరుగుతోంది. హర్ష చేతిని పెనవేసుకు తిరిగిన నాడు కలుగని మధురభావన ఏదో మురళిని తలుచుకుంటే కలుగుతూంది.

మర్నాడు ఆలస్యంగా లేచింది. రాజారామ్ ముఖం కల కల లాడుతోంది.

"రా బిందూ...." కూతురికి టీ కలిపి ఇచ్చాడు.

"ఏమిటి నాన్నా, చాలా సంతోషంగా ఉన్నావు?"

"ఏం లేదమ్మా, నీ చుట్టే మా సుఖ సంతోషా లున్నాయి. ఇందాక మురళీ ఫోన్ చేశాడు. ఇక నిన్ను వంటరిగా వదలిపోలేడుట. త్వరలో ముహూర్తం పెట్టమన్నాడు."

"నాన్నా!" బిందు ఆలోచనలో పడింది.

"ఏమ్మా!"

"మురళికి ఫోన్ చెయ్యండి ఒక్కసారి నేను మాట్లాడాలి."

"నిన్న మాట్లాడావుగా?"

"మరొక్కసారి...."

"అలాగే." రాజారామ్ ఫోన్ వైపుకు వెళ్ళాడు.

"నాన్నా!"

"ఏమిటమ్మా!" ఈసారి కాస్త విసుక్కున్నాడు.

"అతనితో మన ఆర్థిక స్థితిని గూర్చి చెప్పావా?"

"అంటే?"

"మనకున్న అప్పులు అబద్ధం అని, ఈ ఆస్తి అంతా తనదే నని...."

"సందర్భం రానిదే యెలా చెప్పను?"

"అబ్బ చెప్పమని కాదు. ఒక వేళ చెప్పినా మనము అప్పుల్లో ఉన్నామనే చెప్పాలి."

"బిందూ!" కోపంగా చూచాడు.

"నన్ను అర్థం చేసుకోండి నాన్నా! పాలతో మూతి కాల్చు కున్న పిల్లి మజ్జిగను ఊది ఊది త్రాగిందన్న సామెత ఉందిగా."

"ఊఁ....నీ ఇష్టం," వెళ్ళి మురళీకృష్ణకు ఫోన్ చేశాడు. అతను అరగంటలో వస్తానని చెప్పాడు.



త్వరగా తయారయింది. అతనితో మాట్లాడవలసిన మాటలు, రిహార్సల్స్ చేసుకో సాగింది.

"నమస్తే ఆంటీ...." క్రింద మురళీ చప్పుడు విని, ఆమె గుండె వేగంగా కొట్టుకుంది.

"సుప్రభాతం హిమా...."

చిన్నగా నవ్వింది. అతను ఆమెనే పరీక్షగా చూచాడు.

"నువ్వు ఇలా సింపిల్‌గా ఉంటేనే అందంగా ఉంటావు."

"రాత్రంతా నిదరపోలేదు గదూ?"

"నీ కెలా తెలుసు?"

"మీ కళ్ళు...." అన్నది. యెదురుగా కనిపించే అద్దంలో చూచాడు. నిజంగా కళ్ళు ఎఱ్ఱగా ఉన్నాయి.

"మరేం చెయ్యమంటావు? ఒక వైపు అమాయకంగా కని పించే నీ ముగ్ధమనోహర రూపము, రెండో వైపు నాలోని స్వార్థం అహంకారము నిలదీశాయి...." దగ్గరగా వచ్చి చుబుకం మును వేళ్ళతో యెత్తి, కళ్ళల్లోకి చూచాడు.

"చివరకు నువ్వే గెలిచావు."

అతని చేతులలో నుండి మృదువుగా తప్పించుకున్నది బిందు. అతన్ని సూటిగా చూడలేక, కిటికీలో నుండి మొక్కలకేసి చూచింది.

హర్ష మాకు అప్పులున్నాయని చెప్పి జారుకున్నాడు. అది నిజమేనని అంటున్నారు నాన్నగారు."

"దాని గురించి నువ్వెందుకు బాధ పడతావు? మీ నాన్నగారు చిన్నవారే. అయిదారు సంవత్సరాలలో సర్దుకుంటారు. ఆ పైన మనమున్నాము."

తల తిప్పి అతని వంక చూచింది. కళ్ళు నీటిలో నిండు కున్నాయి. అతను మరొక విధంగా అర్థం చేసుకున్నాడు. దగ్గరగా వెళ్ళి అప్యాయంగా ఆమె తలపై చేయి వేశాడు.

"హిమా!"

"కృష్ణా!" నిలబడలేనట్టు అతని యెదపై వ్రాలిపోయింది.

"చూడు బిందూ! మీ నాన్నగారి బాధలు నావి కావా! వ్యాపారము అన్నాక లాభాలు, నష్టాలు ఉంటాయి. నువ్వేమి దిగులుపడకు. ఈ పెండ్లి పేరుతో బోల్డు ఖర్చౌంటుంది. హాయిగా రిజిష్టర్ మేరేజ్ చేసుకుందాము." యెన్నో విధాలుగా అతను చెప్పాక తన దుఃఖం ఆపుకోగల్గింది. అవి ఆనంద బాష్పాలని అతనికి తెలియదు.

"చూడు....నా షర్టంతా కాటుక, కుంకం మరకలతో నిండిపోయింది."

"ఉండండి...." అర్జెంటుగా తండ్రి గదిలోకి వెళ్ళింది. రాజారామ్ యెడమచేత్తో గడ్డం రాసుకుంటూ కూర్చున్నాడు. కూతురు హఠాత్తుగా రావటంతో ఉలిక్కిపడి లేచాడు.

"నాన్నా...."

"ఏం కావాలి బిందు?"

"మీ షర్టు....కృష్ణకు సరిపోతుంది కదూ...." అతని జవాబుకు ఎదురుచూడకుండానే, తల్లి డ్రస్సింగ్ టేబుల్ మీది తాళాలు అందుకుని, బీరువా తీసింది. విలువయింది, అందమయినదో 'యారో' మార్కు షర్టు తీసుకుంది. అప్పుడే తల్లి లోపలికి వచ్చింది.

"షర్టెందుకే?"

"పో అమ్మా నీకేం తెలియదు. కృష్ణ షర్టంతా కాటుక,



ంకము మరకలతో పాడయిపోయింది...." ఆమె ఏమో అనబోయే ంతలో అలమర తాళం వెయ్యకనే పరుగెత్తుకు పోయింది.

రాజారామ్ బయటికి చూచాడు. మబ్బులు తేలిపోయిన ఆకాశం ్వచ్ఛంగా, నీలిరంగుతో విశాలంగా కనిపించింది.

"రాజా!"

"హేమా! మనము అదృష్టవంతులం." అన్నాడు. ఇద్దరూ ాటలు రానట్టు జరిగిన విషయాలను తలుచుకుంటూ నిలబడ్డారు.

షర్టు పట్టుకుని సుడిగాలిలా వచ్చిన బిందును చూచి పక్కున వ్వాడు.

"ఎందుకు?"

"ఆడపిల్లవనిపించావ్. ఆడపిల్లలు యెప్పుడూ అమ్మగారిల్లు ోచుకు పోతారట. క్రింది గదిలో నా బట్టలుండాలి."

"ఇప్పుడు క్రిందికి యెవరు వెడతారు!"

అతను షర్టు మార్చుకున్నాడు. అతని దగ్గరగావెళ్ళి నిల్చింది. అతను తనకంటే చాలా పొడవు కాని ఆ క్షణంలో యెంతో పొడవయినట్టు కనిపించాడు.

"ఒక్క మాట...."

"బాబోయ్! ఒక్క మాట అంటూ యెన్ని మాటలు చెప్పావు! అన్ని ఒకేసారి చెప్పెయ్ డియర్...." ప్రాధేయపడినట్టు నటించాడు.

"నేను ఇందాక చెప్పిందంతా అబద్ధం...."

"ఏమిటి అబద్ధం!"

"అదే మాకు ఆస్తిలేదన్న విషయము."

అతను గల గల నవ్వేశాడు. ఆమె అర్థంకానట్టు చూచింది.

"నీది నిజంగా మొద్దు బుర్ర. నీ మనసు పరిస్థితులను మ
షల్ని అర్థం చేసుకునే స్థాయికి యెదగలేదు." ఆమె చెవి మెలివేస్
"అంకల్, అంటిని ఇలాగే ఏడిపిస్తావు కదూ, గంటకో మా
చెబుతూ...."

"అబ్బ వదులు...." అంటూనే అతని హృదయాన్ని అ
యించింది. అతను చెవి వదిలి ఆమె చుట్టూ చేతులు వేశాడు. క్రింద
యెవరిదో గట్టిగా నవ్వు వినిపించింది.

"అదుగో! పూర్ణచంద్ర అంకల్...." దూరం జరుగ
బోయింది.

"ఊహూ...."

"వదలండీ."

"మరి ఇదేమిటండీ..."

మళ్ళీ షర్టుకు కుంకుమ అద్దుకుంది. దాన్ని చూచి యిద్దరూ
నవ్వుకున్నారు. ఏం హాస్యం ఆడుకున్నారో గాని, పూర్ణచంద్ర
రాజారామ్‌ల నవ్వుతో ఇల్లు ప్రతిధ్వనించింది.

Y.M.R.C.
SULLURPET